30-11Pg1exHMNWJQEBPRCKO/P:Layout 1 1/1/02 7:05 AM Page 1

'అవుకు రెండో టన్నెల్'
ప్రారంభోత్సవం..
గాలేరు-నగరి సుజల స్రవంతిలో భాగంగా
రూ. 567.94 కోట్ల వ్యయంతో పూర్తి చేసిన అవుకు
ప్రాజెక్ట్ మొదటి, రెండో టన్నెల్లు... నేడు రెండో టన్నెల్‌ను
జాతికి అంకితం చేసి గోరకల్లు రిజర్వాయర్ నుంచి
అవుకు రిజర్వాయర్ కు 20,000 క్యూసెక్కుల
నీటిని నంద్యాల జిల్లా మెట్టుపల్లి వద్ద
విడుదల చేయనున్న గౌరవ ముఖ్యమంత్రి
శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం fb.com/vaartha

PUBLISHED FROM SRIKAKULAM ,VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM

30-11-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 300, పేజీలు : 12 వెల : 6.50

వేగంగా అవుకు-3 టన్నెల్ పనులు
కృష్ణా నదిలో వరద నీరు లభ్యమయ్యే సమయం
రోజురోజుకి తగ్గిపోతున్న నేపథ్యంలో,
నేడు ప్రారంభిస్తున్న 20 వేల క్యూసెక్కులకు అదనంగా
మరో 10 వేల క్యూసెక్కుల నీటిని త్వరితగతిన
తరలించేలా రూ.1,297.78 కోట్ల వ్యయంతో
చురుగ్గా అవుకు టన్నెల్-3, డిస్ట్రిబ్యూటరీ మరియు
ఇతర అనుబంధ పనులు..
రూ.934 కోట్ల విలువైన పనులు ఇప్పటికే పూర్తి..

వరద జలాలను ఒడిసిపట్టి రాయలసీమ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసే సంకల్పంతో.. ప్రజల సాగు, తాగు నీటి అవసరాలను తీరుస్తూ
లక్షలాది రైతన్నలకు మేలు చేస్తూ జగనన్న ప్రభుత్వం తలపెట్టిన జలయజ్ఞంలో మరో మైలురాయి..



# 'అవుకు రెండో టన్నెల్'
## ప్రారంభోత్సవం..

శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

రాయలసీమ ప్రజల చిరకాల వాంఛను నెరవేరుస్తూ గాలేరు-నగరి సుజల స్రవంతిలో భాగంగా
రూ. 567.94 కోట్ల వ్యయంతో పూర్తి చేసిన అవుకు ప్రాజెక్ట్ మొదటి, రెండో టన్నెల్లు...
మూడవ టన్నెల్, ఇతర అనుబంధ పనుల్లో భాగంగా కూడా ఇప్పటికే రూ.934 కోట్ల విలువైన పనులు పూర్తి..
దీనితో ఇప్పటికే మొత్తం రూ.1,501.94 కోట్ల విలువైన పనులు పూర్తి.. నేడు రెండో టన్నెల్‌ను జాతికి అంకితం చేసి గోరకల్లు
రిజర్వాయర్ నుంచి అవుకు రిజర్వాయర్ కు 20,000 క్యూసెక్కుల నీటిని నంద్యాల జిల్లా మెట్టుపల్లి వద్ద విడుదల చేయనున్న
గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

## ప్రయోజనాలు..

శ్రీశైలం కుడి గట్టు కాలువ క్రింద 1.5 లక్షల ఎకరాలకు సాగు నీటి సరఫరా.. గాలేరు నగరి సుజల స్రవంతి పథకం క్రింద గండికోట, వామికొండ, సర్వారాయసాగర్, మైలవరం, పైడిపాలెం తదితర రిజర్వాయర్లకు రోజుకు 1 టీఎంసీ చొ॥న అదనపు నీటి సరఫరాకు వెసులుబాటు..
ఉమ్మడి కడప, చిత్తూరు, నెల్లూరు జిల్లాల్లో 2.60 లక్షల ఎకరాలకు సాగునీరు..
1.31లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ.. 640 గ్రామాల్లోని 20 లక్షల మందికి త్రాగునీరు..


## వేగంగా అవుకు టన్నెల్-3 పనులు..

కృష్ణా నదిలో వరద నీరు లభ్యమయ్యే సమయం రోజురోజుకి తగ్గిపోతున్న నేపథ్యంలో, నేడు ప్రారంభిస్తున్న 20 వేల క్యూసెక్కులకు అదనంగా మరో10 వేల క్యూసెక్కుల నీటిని త్వరితగతిన తరలించేలా రూ.1,297.78 కోట్ల వ్యయంతో చురుగ్గా అవుకు టన్నెల్-3, డిస్ట్రిబ్యూటరీ మరియు ఇతర అనుబంధ పనులు.. రూ.934 కోట్ల విలువైన పనులు ఇప్పటికే పూర్తి.. మొత్తం 5.801 కి.మీ పొడవులో ఇప్పటికే 4.526 కి.మీ పనుల పూర్తి..
దీనితో మొత్తం 30 వేల క్యూసెక్కుల నీటిని తరలించే వెసులుబాటు..

## అవుకు ప్రాజెక్ట్‌కు ఇప్పటి వరకు చేసిన వ్యయం

| 2004-05 నుండి 2013-14 వరకు | 2014-15 నుండి 2018-19 వరకు | 2019-20 నుండి 2023-24 వరకు | | ఇప్పటి వరకు చేసిన మొత్తం వ్యయం (రూ.కోట్లలో) |
|---|---|---|---|---|
| | | టన్నెల్ - 2 | టన్నెల్ -3 | |
| 340.53 | 81.55 | 145.86 | 934 | 1,501.94 |

Not to Scale
## అవుకు టన్నెల్ - II & III నమూనా చిత్రం




## అవుకు 1 & 2 టన్నెల్స్ ముఖ్యాంశాలు..

- గోరకల్లు నుంచి 20 వేల క్యూసెక్కుల సామర్థ్యంతో 60 కి.మీ పొడవున వరద కాలువ, కొనసాగింపుగా సొరంగం తవ్వకం పనుల పూర్తి..
- అన్ని అవాంతరాలను అధిగమించి, ఫాల్ట్ జోన్‌లో 180 మీటర్ల సొరంగం నిర్మాణంతో పాటు లైనింగ్ పనులు పూర్తి.. కుడి, ఎడమ టన్నెల్స్‌లో సిమెంట్ కాంక్రీట్ లైనింగ్ పనులు..
- తద్వారా రాయలసీమకు మరో 10,000 క్యూసెక్కుల నీరు అదనంగా తరలించే వెసులుబాటు..
- గాలేరు-నగరి వరద కాలువ ద్వారా 15 రోజుల్లోనే గండికోట రిజర్వాయర్ నింపేందుకు అవకాశం..
- శ్రీశైలం జలాశయానికి వరద వచ్చే సమయంలో 20 వేల క్యూసెక్కుల చొప్పున రాయలసీమకు రోజుకు 2 టీఎంసీల నీటి సరఫరా..

## రాయలసీమను సస్యశ్యామలం చేసే దిశగా జగనన్న ప్రభుత్వం తీసుకున్న విప్లవాత్మక చర్యలు..

1. దుర్భిక్ష ప్రాంతమైన రాయలసీమ తాగు, సాగునీటి కష్టాలను, పారిశ్రామిక అవసరాలను తీర్చే లక్ష్యంతో..
ఒక వైపు గ్లోబల్ వార్మింగ్ కారణంగా వర్షాలు, వరద వచ్చే రోజులు తగ్గిపోతుంటే, మరోవైపు పక్క రాష్ట్రం వివిధ లిఫ్ట్‌ల ద్వారా 800 అడుగుల లోపు నుంచే నీటిని డ్రా చేయడంతో పాటు విద్యుత్తును ఉత్పత్తి చేస్తున్న పరిస్థితి.. ఈ నేపథ్యంలో శ్రీశైలంలో 875 అడుగులు మించితే గానీ మనకు కేటాయించిన పూర్తి నీటిని డ్రా చేయలేని స్థితిని చక్కదిద్దుతూ.. ఒకవైపు కాలువల సామర్థ్యం పెంచుతూనే, మరో వైపు 797 అడుగుల నుంచే నీరు తీసుకోగలిగి త్వరితగతిన ప్రాజెక్టులు నింపేలా, రోజుకు 3 టిఎంసీల జలాలను కరవు ప్రాంతాలకు న్యాయం చేస్తూ తరలించడానికి చురుగ్గా రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులు..
2. రాయలసీమ దుర్భిక్ష నివారణ పథకం క్రింద..
ఎ. పోతిరెడ్డిపాడు సామర్థ్యాన్ని 44 వేల క్యూసెక్కుల నుంచి 80 వేల క్యూసెక్కులకు పెంచడంతో పాటు కాలువల వెడల్పు, లైనింగ్ పనులు, అదనపు టన్నెల్స్ నిర్మించి గోరకల్లు, అవుకు రిజర్వాయర్ల ద్వారా తక్కువ సమయంలో అన్ని పథకాలకు సరిపడా నీరు అందించడానికి చర్యలు..
బి. రూ.600 కోట్ల వ్యయంతో తెలుగు గంగ లింక్ కెనాల్ ప్రవాహ సామర్థ్యం 15వేల క్యూసెక్కులకు విస్తరణ.. SRBC, GNSSల సామర్థ్యం రెండూ కలిపి 30వేల క్యూసెక్కులకు పెంచేందుకు చురుగ్గా పనులు.. కుందూ నది, నిప్పుల వాగు సామర్థ్యాన్ని 35 వేల క్యూసెక్కులకు పెంచి సోమశిల వరకు నీటి సరఫరా..
సి. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన బ్రహ్మంసాగర్ రిజర్వాయర్ లీకేజి సమస్యను ప్లాస్టిక్ డయాఫ్రమ్ వాల్ సాంకేతికతతో అరికట్టడంతోపాటు తక్కువ సమయంలో అన్ని ప్రాజెక్టులకు సరిపడా నీళ్లందించేలా రూ.600 కోట్లతో తెలుగు గంగ కాలువ సామర్థ్యాన్ని లైనింగ్ ద్వారా పెంచి పూర్తి సామర్థ్యం మేరకు 17 టీఎంసీల నీరు నింపిన జగనన్న ప్రభుత్వం..
డి. HNSS ప్రధాన కాలువ ప్రవాహ సామర్థ్యాన్ని 6,000 క్యూసెక్కులకు పెంచేందుకు వీలుగా రివర్స్ టెండరింగ్ విధానంలో పారదర్శకంగా పనులు..
ఇ. HNSS కాలువ ద్వారా ధర్మవరం నియోజకవర్గంలోని 23,000 ఎకరాలకు సాగునీటి వసతి కల్పించేందుకు 2.18 TMCల సామర్థ్యంతో జిల్లేడు బండ బ్యాలెన్సింగ్ రిజర్వాయరు నిర్మాణ పనులు ఇప్పటికే మొదలు..
ఎఫ్. పుట్టపర్తి నియోజకవర్గంలోని 195 సాగు నీటి చెరువులను, 3 టీఎంసీల హంద్రీనీవా నీటితో నింపి 10,034 ఎకరాలకు నీటి ఎద్దడి నివారణ, 2,43,609 మంది జనాభాకు తాగునీరు సరఫరా చేయడానికి రూ.864 కోట్లతో పనులు ఇప్పటికే మొదలు..
జి. రూ. 240 కోట్ల వ్యయంతో మడకశిర బైపాస్ కాలువ ద్వారా సత్వరమే ఆయకట్టుకు నీరు అందించే దిశగా అడుగులు..
3. గండికోట ప్రాజెక్టు నిర్వాసితులకు రూ. 925 కోట్లు చెల్లించి, 27 టీఎంసీల పూర్తి సామర్థ్యంతో నీరు నింపిన జగనన్న ప్రభుత్వం..
4. చిత్రావతి ప్రాజెక్టు లో రూ. 280 కోట్లతో భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ ప్రక్రియ పూర్తి చేసి, పూర్తి స్థాయి సామర్థ్యం మేరకు 10 టీఎంసీల నీరు నింపిన జగనన్న ప్రభుత్వం..
5. రూ. 253 కోట్లతో లక్కసాగరం వద్ద HNSS పంప్‌హౌస్ ప్రాజెక్ట్ చేపట్టి ఇప్పటికే పూర్తి చేసి, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో 77 చెరువులకు సాగునీరు అందించి, 10 వేల ఎకరాలకు పైగా సస్యశ్యామలం చేసిన జగనన్న ప్రభుత్వం..
6. ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల్లోని దుర్భిక్ష ప్రాంతాలకు కీలకమైన వెలుగొండ ప్రాజెక్టులో భాగంగా మొదటి టన్నెల్ పూర్తి చేసిన జగనన్న ప్రభుత్వం.. రెండో టన్నెల్ కూడా దాదాపుగా పూర్తి.. డిసెంబర్, జనవరిల్లో జాతికి అంకితం.. తద్వారా ఖరీఫ్ వర్షాలతో 2024 సెప్టెంబర్ నాటికి నల్లమల సాగర్ నింపి ఆయకట్టుకు నీరు అందించేందుకు చర్యలు..
7. కుప్పం నియోజకవర్గానికి నీరందించేందుకు కుప్పం బ్రాంచి కెనాల్ పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి.. డిసెంబర్, జనవరిలో కుప్పం బ్రాంచ్ కెనాల్ పనులు పూర్తి చేసి గౌరవ ముఖ్యమంత్రి గారిచే ప్రారంభం..
8. సర్వారాయసాగర్ (3 టీఎంసీలు), పైడి పాలెం (6 టీఎంసీలు) ఆర్ అండ్ ఆర్ పరిష్కరించి పూర్తిస్థాయిలో నీటి నిల్వ..

శ్రీ. అంబటి రాంబాబు, జలవనరుల శాఖామాత్యులు

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ.వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి నంద్యాల జిల్లా మెట్టుపల్లి వద్ద 'అవుకు రెండో టన్నెల్' ను 30 నవంబర్, 2023న ఉదయం 10 గంటలకు ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్లలో లైవ్‌లో వీక్షించవచ్చు..

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



బుధవారం హైదరాబాద్‌లో ఎన్నికల సామాగ్రితో పోలింగ్ కేంద్రాలకు వెళ్తున్న సిబ్బంది

# పార్లమెంటుతోనే రాష్ట్రానికీ ఎన్నికలు

≫ సంతో ఎన్నుకున్న ప్రభుత్వం అన్నారు.వారి నమ్మకం,వారి సంక్షేమానికి సీఎం జగన్ ఇచ్చిన వాగ్దానాలన్ని అమలు చేసారన్నారు.ప్రజలకు సీఎం జగన్ అంటే అపార అభిమానం,నమ్మకం ఉంద న్నారు. వారి మద్దతుతో ఎన్నికల్లో ఆయన ఘన విజయం సాధిస్తారన్నారు.అట్టడుగువర్గా రాజకీయ సాధికారత సాధించడమే సీఎం జగన్ లక్ష్యం అన్నారు.ఆర్థిక వెనుకబాటు తనం పోగొట్టడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రపంచం మారుతున్న ప్పుడు అందరం మారాలన్నారు. అవకా శాలు పెరుగుతున్నప్పుడు, సాంకేతికత వచ్చినప్పుడు కులవృత్తులు కుడా మారతాయన్నారు.కత్తెర్లు,ఇస్త్రీ పెట్టెలు ఇస్తామంటున్న చంద్రబాబుకు మద్దతు ఇవ్వాలా? అని ప్రశ్నించారు. ఉన్నత చదువు మారుతున్న భవిష్యత్తు వైపు అడుగులు వేసే వారికి మద్దతు ఇవ్వాలా? అన్నది ఆలోచించాలన్నారు. ఎన్నికల సమయంలోనే చంద్రబాబు ఒకటి కాదు మూడు చేస్తామని చెప్పారు.జగన్ రూపాయి చేస్తే బాబు పది చేస్తామంటారు.ప్రభుత్వం వల్ల మేలు జరిగిందని నమ్మితేనే ఓట్లు వెయ్యండి అని జగన్ మాదిరిగా ఏ నాయకుడైనా చెప్పగలరా?బీసీల అభ్యున్నతికి తమ ప్రభుత్వం ఏమీ చేసిందో ప్రత్యేకంగా చెప్పనవసరంలేదన్నారు.వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలోను సజ్జల మాట్లాడారు. రాష్ట్రంలో ఓటర్లు లిస్టుల్లో అవకతవకలు జరిగాయంటూ టిడిపి శ్రీరంగనీతులు చెబుతుందన్నారు, ఆపార్టీనే గత ఎన్నికల సందర్భంలో భారీగా ఓట్లు జాబితాలో అక్రమాలు చేసిందన్నారు. వారిలో తెలంగాణాలోను ఇక్కడఓటర్లుగా ఉన్నవారన్నారు. ఈంశంపై తెలంగాణా ఎన్నికల అధికారికి, ఆంధ్రా ఎన్నికలఅధికారికి ఫిర్యాదు చేస్తామన్నారు.

**రాష్ట ఎన్నికల అధికారిని కలిసిన వైకాంగ్రెస్ పార్టీ నేతలు**

తెలుగుదేశం పార్టీ ఎన్నికల్లో దొంగ ఓటర్లను చేర్చి అవినీతి,అవకతవకలకు పాల్పడేందుకు పలు ప్రయత్నాలు చేస్తుందని వైకాంగ్రెస్ పార్టీ నేతలు రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధాన అధికారి మీనా కు ఫిర్యాదు చేసారు.గతంలోనే ఎన్నికల్లో దొంగ ఓటర్లు చేర్చిన టిడిపి,ఇప్పుడు రూటుమార్చి మరో కుట్ర చేస్తోందన్నారు.ఓటమి భయంతో పలు ట్రిక్కులు చేస్తోందన్నారు. తెలంగాణా ఓటర్లును ఇక్కడ ఎన్నికల జాబితాలో చేర్చిందన్నారు.వారి ద్వారా లాభం పొందాలని ప్రయత్నిస్తోందని వివరించారు. ఆటువంటి ఓట్లును తొలగించాలని కోరారు. టిడిపి ఎన్ని ఎత్తుగడలు వేసినా మళ్లీ అఖండ విజయంతో సిఎం జగనన్నారు. తమ పార్టీ అమలుచేయని వాగ్దానాలు చేయదన్నారు.ఇచ్చిన హామీలను అమలు చేసి,ఆ దైర్యంతో ప్రజల మధ్యకు వెళ్తున్నా మన్నారు ఎన్నికల అధికారిని కలిసిప వారిలో మంత్రులు జోగి రమేష్,మెరుగు నాగార్జున, ఎంఎల్ఏ మల్లాది విష్ణు,ఎంఎల్సీ లేళ్ళ అప్పిరెడ్డి తదితరులు ఉన్నారు.

# పారిశ్రామిక వృద్ధికి ప్రాధాన్యం

≫ భించారు. కాకి నాడ ప్రింటింగ్ క్లస్టర్, కర్నూలులోని ఓర్వకల్ మెగా ఇండస్ట్రియల్ హబ్‌లో సిగాచి ఇండస్ట్రీస్ గ్రీన్‌ఫీల్డ్ ఫార్మాస్యూటికల్స్, ధాన్యం ఆధారిత బయో-ఇథనాల్ తయారీ యూనిట్లను ఆయన ప్రారంభించారు.ఈ సంద ర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నామని తెలిపారు.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో పారిశ్రామిక వేత్తలకు చేయూతను ఇస్తున్నామ న్నారు. నెలకు కనీసంగా రెండు సమీక్షలు, సమావేశాలు వీటిపై జరుగుతున్నాయన్నారు. వేగంగా కార్యరూపం దాలుస్తున్నాయన్నారు.ప్రతి అడుగులోను కలెక్టర్లు చేయిపట్టి నడిపించా లన్నారు.ఈ నాలుగున్నర సంవత్సరాల్లో 130 భారీ,అతి భారీ ప్రాజెక్టుల ఏర్పాట్లు చేస్తామన్నారు. రూ.69వేల కోట్లు పెట్టుబడులు వచ్చాయనా న్నరు.86వేల మందికి ఉద్యోగాలు ఇవ్వగలిగామ న్నారు. ఎంఎస్ఎంఈ సెక్టారులో ఎన్నడు లేని,ఎప్పుడు జరుగని రీతిలో అడుగులు వేసా మన్నారు.కోవిడ్ సమయంలో కుడా కూప్పకూలిపో కుండా వారికి చేయూతను ఇచ్చామన్నారు. 1.88లక్షల ఎంఎస్ఎంఈలు కొత్తగా వచ్చాయ న్నారు. 12.62లక్షల ఉద్యోగాలు వీటి ద్వారా వచ్చాయన్నారు.మనం అందరం కలిసికట్టుగా ఈ బాధ్యతను తీసుకున్నాం కాబట్టే ఇది సాకారం అయిందన్నారు. పరిశ్రమల ఏర్పాటు చేసేవారికి కేవలం మనం ఫోన్‌కాల్‌కు దూరంగా ఉన్నామ న్నారు. వారి పట్ల సానుకూలతతో ఇదే పద్దతిలో ఉండాలన్నారు.దేవుడి దయతో మనం ఇవాళ మంచి కార్యక్రమాన్ని చేసామన్నారు. 9 ప్రాజెక్టుల్లో 3 ప్రారంభిస్తున్నామన్నారు.మిగతా ఆరు పనులు ప్రారంభిస్తున్నా మన్నారు. దాదాపు రూ.1100 కోట్లు పెట్టుబడి, 21 వేల మందికి ఉద్యోగాలు వచ్చే పరిస్థితి ఉందన్నారు. పత్తికొండకు తాము వెళ్లినప్పుడు అక్కడ పరిశ్రమ ఏర్పాటు చేస్తామని చెప్పామన్నారు. ఇక్కడ టమోటా ప్రాసె సింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు ఇవాళ రూ.12కోట్లుతో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌కు శంకుస్థాపన చేస్తున్నామన్నారు.దీనికి అధికారులు మంచి కృషి చేసామన్నారు.అంతే వేగంగా అడుగులు ముందుకేయాలన్నారు. పరిశ్ర మలు ఏర్పాటుచేస్తున్న వారందరికి కుడా ఆల్‌దిబెస్ట్ అన్నారు .ఎంఎస్ఎంఈలకు ఫిజికల్ ప్రభుత్వం తరుపున ఇన్సెంటివ్‌లు అందిస్తామన్నారు.ఒక స్నేహపూర్వక పారిశ్రామికాభివృద్ధిని రాష్ట్రంలో సిఎం జగన్ నేతృత్వంలో సాధిస్తున్నామని రాష్ట్ర పరిశ్రమలు,ఐటి శాఖా మంత్రి గుడివాడ అమర్నాధ్ వ్యాఖ్యానించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్, ఫుడ్ ప్రాసెసింగ్ ముఖ్యకార్యదర్శి చిరంజీవి చౌదరి,ఎపిఐఐసి వీసి అండ్ ఎండి ప్రవీణ్‌కుమార్,హేండ్ లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్ కమీషనర్ ఎం.ఎమ్.నాయక్,పరిశ్రమల శాఖ కమీషనర్ సిహెచ్ రాజేశ్వర్‌రెడ్డి, ఉన్నతాధి కారులు,పలు పరిశ్రమల ప్రతినిధులు కార్యక్ర మంలో పాల్గొన్నారు.



బుధవారం కోల్‌కతాలో ఇస్రో చైర్మన్ సోమనాథ్‌కు 'గవర్నర్స్ ఎక్స్‌లెన్స్ అవార్డు' ప్రదానం చేస్తున్న బెంగాల్ గవర్నర్ సివి ఆనందబోస్

# ప్రత్యేక కార్యాచరణ

≫ ప్రాంతాల్లో స్వచ్ఛమైన పరిసరాలు వాతావరణం ఉండే విధంగా చర్యలను చేపట్టామన్నారు.అందులో భాగంగానే జగనన్న స్వచ్ఛ సంకల్పం,క్లాప్‌ను అమలు చేస్తున్నామన్నారు.ఈ మహోత్తర కార్యక్ర మాన్ని విజయవంతంగా అమలు చేసేందుకు అధికారు యంత్రాంగం అన్నివిధాలుగా సహకరించా లన్నారు. ఇప్పుడున్న కోవిడ్ సంక్షోభకాలంలో సైతం మనం రాష్ట్ర ప్రగతికి ఉదేశించిన ప్రతి కార్య క్రమం అమలు చేయాలన్నారు.స్వచ్ఛ సంకల్ప, క్లాప్ ఇతర సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి తీసుకున్న చర్యలు మంచి ఫలితాలను ఇస్తున్నాయ న్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టేసరికి కార్యక్ర మంలో భాగంగా వినియోగించే ఆటోమేటిక్ ట్రక్కుల్లో ప్రతిదానికి జీపీఎస్, ప్రాసెసింగ్ చేసేలా ఏర్పాట్లు ఉంటాయన్నారు. ప్రతి వీధి చివరల్లో తడి,పొడి చెత్తను ప్రాసెసింగ్ చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో పారి శుధ్యం, పరిశుభ్రతపై దృష్టి పెట్టాలన్నారు. రాష్ట్రాన్ని పూర్తిస్థాయిలో చెత్త రహితంగా తీర్చిదిద్దే దిశలో చర్యలను చేపట్టినట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి(జగన్) స్పష్టం చేసారు. ఇందులో భాగంగా రాష్ట్రాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు వీలుగా క్లీన్ ఆంధ్రప్రదేశ్ (క్లాప్) కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ దిశలో అధికా రులు ప్రణాళికాయుతంగా కార్యచరణను చేపట్టాల న్నారు. ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరించే కార్యక్ర మాన్ని విజయవంతంగా అమలు చేయాలన్నారు. అందుకు అనుగుణంగా రాష్ట్ర వ్యాప్తంగా వార్డుకు రెండుచొప్పున, రాష్ట్ర వ్యాప్తంగా ఆటోమేటిక్ ట్రక్కులను అందుబాటులోకి తీసుకుని వచ్చామ న్నారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమశాఖా మంత్రి మెరుగు నాగార్జున,వైకాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నేత వి.విజయసాయిరెడ్డి, బాపట్ల ఎంపీ నందిగం సురేష్, పురపాలక,పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, సాంఘిక సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి జి.జయలక్ష్మి,ఇతర ప్రజాప్రతి నిధులు, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఓట్ల తొలగింపుపై ఇసికి టిడిపి ఫిర్యాదు

≫ కమిషనర్‌కు ఆధారాలతోసహా ఫిర్యాదు చేశామనానరు. వారిపనితీరుపై జరుగుతున్న పరిణామాలపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు ఆధారాలతోసహా ఫిర్యాదుచేశామని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. క్రిందిస్థాయి అధికారులు కొందరు కలెక్టర్లు, ఎలక్షన్ కమిషనర్ ఆదేశాలను బుట్టదాఖలు చేస్తున్నారని ఎన్నికల ప్రధానాధికారికి తెలియజేశామన్నారు. ఫామ్6,7,8 సహా నకిలీ ఓట్ల తొలగింపు ఇతరటిడిపి దరఖాస్తులపై ఎలాంటి చర్యలు లేవన్నారు.. అవన్నీ కలిసి దాదాపు రాష్ట్రంలో 11 లక్షల వరకు ఉన్నాయన్నారు. వాటన్నింటిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషనర్‌ను కోరారు. పరిధి దాటి అధికార పార్టీ కోసం పనిచేస్తున్న అధికారులు, నియోజకవర్గాల వారీగా జరుగుతున్న ఓటర్ల జాబితా అక్రమాలను ఆధారాలతో సహా ఎన్నికల కమిషనర్‌కు తెలియజేశామన్నారు. నిబంధనలకు విరుద్ధంగా పనిచేసే ప్రతి అధికారి, బిఎల్ఓ, కలెక్టర్లకు మెమోలు ఇస్తామన్నారు. టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వ రావు మాట్లాడుతూ, వైఎస్సార్సీపీ ఏజెంట్లుగా పని చేస్తున్న 8మంది కలెక్టర్లపై కేంద్ర ఎన్నికల బృందానికి ఫిర్యాదుచేస్తామని అన్నారు. పిఎసి చైర్మన్, టిడిపి ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ, అనంతపురం జిల్లాలో జరుగుతున్న ఓటర్ల జాబితా అక్రమాలపూ ఎన్నికల కమిషన్ నిర్వీర్యపోయిందన్నారు. వైఎస్సార్సీపీ నేతలు తమకు పంపిన ఫామ్ 6 దరఖాస్తులను, తహశీల్దార్లను నేరుగా ఈఆర్ఓలకు పంపిస్తున్నారన్నారు. తప్పుచేసే కలెక్టర్లు, ఇతర అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎన్నికల కమిషనర్ స్పష్టమైన హామీ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల కమిషనర్‌ను కలిసినవారిలో పార్టీనేతలు వర్ల రామయ్య, పయ్యావుల కేశవ్, బొండా ఉమా మహేశ్వరరావు, నక్కా ఆనంద్‌బాబు, గద్దె రామ్మోహన్‌రావు, పరుచూరి అశోక్‌బాబు, పులివర్తి నాని, సుధాకరెడ్డి, కోవెలమూడి రవీంద్ర, రామాంజనేయులు, గుంటూరు 'తూర్పు' ఇన్‌చార్జి, నసీర్ అహ్మద్, మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, పిల్లి మాణిక్యరావు తదితరులు ఉన్నారు.

# రేపటికి వాయిదా

≫ తదుపరి విచారణనుబుదిసెంబరు 27కి వాయిదా వేసింది.

**ఎయిడ్ నిధుల దుర్వినియోగంపై దాఖలైన పిటిషన్ విచారణ 8 వారాలకు వాయిదా**

ఎయిడ్ నిధులదుర్వినియోగంపై హైకోర్టులో దాఖ లైన పిటిషన్‌విచారణ 8వారాలకు వాయిదా పడింది.ఆంధ్రా యూనివర్సిటీ మాజీ వైస్‌ఛాన్సలర్ తన పదవి కాలంలో పలుఅక్రమాలు చేసారని,నిధులు దుర్వి నియోగం చేసారనే ఆరోపణలతో ఒక పిటిషన్ దాఖ లైంది.ఈ పిటిషన్ విచారణ సందర్భంలో గవర్నర్, వర్సిటీ ఛాన్సలర్ తీసుకునే నిర్ణయాన్ని బట్టి తదుపరి విచారణను చేపడతామని హైకోర్టు స్పష్టం చేసింది.

# అంబాసిడర్‌గా పివి సింధు

≫ వేదికగా చేసుకోవాలన్నారు..ఇప్పుడే ఆడుదాం ఆంధ్రా వెబ్‌లో పేరు నమోదు చేసుకోవాలన్నారు. డిసెంబరు 13తో రిజిస్ట్రేషన్ గడువుముగుస్తున్నందున తొందరపడాలన్నారు.."ఆడుదాం ఆంధ్ర" పేరుతో రాష్ట్ర ప్రభుత్వం క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ,ఖో-ఖో అనే అయిదు క్రీడాంశాలకు ప్రాధాన్యతను ఇస్తూ పోటీలు నిర్వహిస్తుంది. గ్రామ, మండల,నియోజకవర్గం.జిల్లా,రాష్ట్రస్ధాయిల్లో ఇవి ఉంటాయి, యోగా, టెన్నికాయిట్, మారథాన్ వంటి వాటిని కుడా స్ఫూర్తిదాయకంగా నిర్వహిస్తుంది.డిసెంబర్ 15 నుంచి ఫిబ్రవరి 3వ తేది వరకు మొత్తం 51రోజులపాటు 15,004 గ్రామ సచివాలయాల్లో 1,5లక్షల మ్యాచ్‌లు, 680 మండలాల్లో 1,42 లక్షల మ్యాచ్‌లు,175నియోజకవర్గాల్లో 5,250, జిల్లా స్ధాయిలో 26 చోట్ల 312, చివరిగా రాష్ట్ర స్ధాయిలో 250,మొత్తంగా అన్ని స్ధాయిల్లో 2.99లక్షల మ్యాచ్‌లు నిర్వహించనుంది. ఈ రోజు సోమవారం నుంచి ఆటలకు రిజిస్ట్రేషన్లు ప్రక్రియ ప్రారంభమవుతుంది. ఈ పోటీల ముగింపు విశాఖ పట్ట ణంలో జరుగుతుంది.15 ఏళ్ళకుపైబడిన వారు సచివాలయాలతో పాటు, నిర్దేశిత నెంబరు, 1902 నంబరు ద్వారా పేరు నమోదు చేసుకోవచ్చు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి తాజా ప్రభుత్వం రూ.12కోట్లు కేటాయించింది. టోర్నమెంట్‌లో విజేతలకు భారీ నగదు బహుమతులుంటాయి.ఈ టోర్నమెంటులో పాల్గొనే ఆటగాళ్ళకు ఉచిత బేసిక్ స్పోర్ట్స్ కిట్‌లను అందిస్తున్నారు.

# అమలు చేశాం

≫ స్వామ్యాన్ని కల్పించారన్నారు. మంత్రివర్గంలో 72 శాతానికిపైగా అట్టడుగు వర్గాల ప్రజాప్రతినిధులున్నారన్నారు.రాష్ట్రంలో 32 లక్షలమంది పేదలకు ఇళ్ళ స్థలాలను ఇచ్చిన ఘనత సిఎం జగన్‌దన్నారు. రూ.12,800కోట్లు ఖర్చు చేసి పేదలకు ఇంటి స్థలాలు అందించారన్నానరు.ఊళ్ళకు ఊళ్ళు నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు.చంద్రబాబు తాను అధికారంలో ఉండగా పేదల కోసం ఒక్క సెంటు స్థలమైనా కొన్నాడా? అని ప్రశ్నించారు.పథకాలను ఓట్లుతో ముడిపెట్టడం చంద్రబాబుకి అలవాటన్నారు.ఈ రాష్ట్రంలో ప్రైవేటు విద్యను తీసుకుని వచ్చిందెవ్వరు చంద్రబాబు కాదా అన్నారు.పేదవారికి నాణ్యమైన విద్య అందకుండా అడ్డంకులు సృష్టించేదవ్వరని ప్రశ్నించారు.నాడు,నేడు ద్వారా పాఠశాలలు ఎంతో అభివృద్ధి చెందాయన్నారు. ప్రజలకు ఏం చేసాడని చంద్రబాబు ఓటు వేయాలన్నారు.ప్రజలు న్యాయం చేసే నాయకుడు జగన్ అన్నారు.ఏ రాష్ట్ర చరిత్రలో లేని విదంగా రూ.2.30లక్షల కోట్లు పేదలకు నేరుగా అందించారన్నారు. ఎక్కడా అవినీతి లేకుండా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసారన్నారు.3600కుపైగా ప్రోసీజర్లుతో ఆరోగ్యశ్రీని అమలు చేస్తూ, రూ.వేల కోట్లును వ్యయం చేస్తూ పేదలకు ఆరోగ్యశ్రీ సేవలు అందిస్తున్నారు. ఇప్పుడు ఎంత ప్రమాదకరమైన జబ్బు వచ్చినా జగనన్న నయం చేయిస్తాడన్న నమ్మకం ప్రజల్లో వచ్చిందన్నారు.మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ సామాజిక సాధికార యాత్ర ఎందుకో రాష్ట్రమంతటా పర్యటించి తెలియజేస్తున్నామన్నారు.బిసిలను గుండెల్లో పెట్టుకుని చూస్తానని సిఎం జగన్ చెప్పారు.చెప్పిన మాట ప్రకారం ప్రతి పదవుల్లో 50శాతం బిసిలకు అవకాశం కల్పించారన్నాచరు.40 ఏళ్లుగా టిడిపి నేతల గుండెల్లో బిసిలమైన మేము సున్నాలమే అన్నట్లు ఉండేదన్నారు.అయితే వారి దృష్టిలో సున్నాలమైన మమ్మల్ని సీఎం జగన్ నాయకులను,మం త్రులను చేసారన్నారు.మన తరాలు తలరాతలు మారాలని, ఆలోచన చేసిన వ్యక్తి సిఎం జగన్ అన్నారు.చంద్రబాబు గతంలో ఎంతమందికి కత్తెరులు,ఇస్త్రీ పెట్టెలు ఇచ్చాడు.ఓఓ పది వేల మందికి కత్తెరులు, ఇస్త్రీ పెట్టెలతో మసిపూసి మారెడు కాయచేసాడన్నారు.నేనే మీకు మంచి చేస్తేనే ఓటేయండని చెప్పే ధైర్యం జగనన్నకు తప్ప ఎవ్వరికైనా ఉందా? అన్నారు.ప్రజలను ముంచేందుకు మళ్లీ తండ్రీ కొడుకులు రెడీ అవుతున్నారు.చంద్రబాబు మత్స్యకారుడిని తోలు తీస్తానన్నాడు, సిఎం జగన్ అదే మత్స్యకారుడిని మంత్రిని చేసాడు.రాజ్యసభకు పంపించారన్నారు. రాష్ట్రంలో 9 పిషింగ్ హార్బర్లు ఏర్పాటు చేస్తున్నారన్నారు విశాఖలో బోట్లు తగలబెడితే కేవలం నాలుగు రోజుల్లో వారికి సాయం అందించిన వ్యక్తి సిఎం జగన్ అన్నారు.2024 ఎన్నికల్లోను తిరిగి జగన్‌ను సిఎంగా గెలిపించుకుందా మన్నారు. కులం పేరుతో ఒకాయన పార్టీ పెట్టారు,చం ద్రబాబును సీఎం చేయడానికి పనిచేస్తానంటున్నాడు. కాపులు ఆలోచన చేయాలి.రాబోయే ఎన్నికలు బక్కవాడికి,బలిసినోడికి మధ్య యుద్ధంమన్నారు.తండ్రిని అరెస్ట్ చేస్తే లోకేష్ ఢిల్లీ పారిపోయాడన్నారు.మచిలీపట్టణం నుంచి 2024 ఎన్నికల్లో పేర్ని కిట్టును మీరంతా ఆశీర్వదించాలన్నారు.స్వాతంత్రం వచ్చిన తరువాత నెల్లూరు నుంచి ఒక్క బిసి మంత్రి చేయలేదన్నారు. జగన్ మాత్రం తనకు అవకాశం కల్పించారన్నారు. ఎంఎల్ఏ హాఫీజ్‌ఖాన్ మాట్లాడుతూ మచిలీపట్టణంలో వైద్య కళాశాలను ఏర్పాటు చేసిన ఘనత సిఎం జగన్‌దన్నారు,.పేదల ఆకలి తీరుస్తున్న ఆత్మబంధువు జగన్ అన్నారు.మైనార్టీల సంక్షేమాన్ని అమలు చేస్తున్నారన్నారు.ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ మచిలీ పట్టణం బిసి, ఎస్సీ,ఎస్టీ మైనార్టీ వర్గాలకు డిబిటి ద్వారా రూ.615కోట్లు అందాయన్నారు.ఎంపీ అయోధ్య రామిరెడ్డి మాట్లాడుతూ మంత్రి వర్గం బీసీ.ఎస్సీ,ఎస్టీ,మైనార్టీలకు చెందిన 17 మందికి సీఎం జగన్ అవకాశం కల్పించారన్నారు.9మందిని జెడ్పీ చైర్మన్లును చేసారన్నారు.ఎమ్మెల్యేలు కైలే అనిల్‌కుమార్,ఎంఎల్సీ పోతుల సునీత,కృష్ణాజిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక తదితర నాయకులు ఈ సభలో పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 30-11-2023, గురువారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, కార్తీకమాసం, దక్షిణాయనం, శరదృతువు, బహుళపక్షం
తదియ మ.2.25, ఆరుద్ర మ.3.01,
వ.మ.3.50-5.33, దు.ఉ.10.03-10.45,
2) మ.2.32-3.17, అనురాధ కార్తె
శుభసమయం ఉ.7.45-8.15
రాహుకాలం మ.1.30-3.00 వరకు

## వార్తాఫలం

**మేషం:** బ్యాంకింగ్ వ్యవహారాలపైన దృష్టిని సారిస్తారు. సంఘ కార్యక్రమాలలో పాల్గొంటారు.

**వృషభం:** నూతన కార్యక్రమాలను చేపట్టడానికి కావలసిన వనరులు సమకూరుతాయి. స్వల్ప ధనలాభం

**మిథునం:** క్రమశిక్షణకు అధిక ప్రాముఖ్యతనిస్తారు. స్వల్పధనలాభ సూచన. సభలలో పాల్గొంటారు.

**కర్కాటకం:** రాజకీయ,కళా పారిశ్రామిక రంగాలలోని వారికి అనుకూలం. ఋణాలు తీరుస్తారు.

**సింహం:** మీ అంచనాలకన్నా మీ ఇంటిలోని వారి ఊహే నిజమవుతుంది. సభలు, సన్మానాలు.

**కన్య:** నిజం చెప్పి చెడ్డవారవడం కన్నా.... అబద్ధం చెప్పి మంచివారు అనిపించుకోవడం ఉత్తమం.

**తుల:** వైఖరిలో స్వల్పమైన మార్పులు చోటు చేసుకుంటాయి. ప్రజాసంబంధాలు బాగుంటాయి.

**వృశ్చికం:** అరుదైన ఆహ్వానాలను అందుకుంటారు. ఆనందోత్సాహాలను కలిగి ఉంటారు. వాహన యోగం.

**ధనుస్సు:** సకుటుంబంగా బంధువర్గంతో మాటపట్టింపులు ఏర్పడతాయి. వస్తు కొనుగోలు.

**మకరం:** ఆర్థిక విషయాలలో ఒడిదుడుకులు తొలగుతాయి. పోటీపరీక్షలలో పాల్గొంటారు.

**కుంభం:** ఎదురుచూడని అవకాశాలు కలిసి వస్తాయి. వీటిని నేర్పుగా ఉపయోగించుకోండి.

**మీనం:** సెల్ఫ్‌డ్రైవింగ్ పట్ల అప్రమత్తత అవసరం. ఆర్థికపరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

### SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:29/11/23

DAY - SINGAM SERIES Dr No:215
1st Prize Rs.100000/- 965473
2nd Prize Rs.7000/- 33066
3rd Prize Rs.3500/-
11647 23868 30410 36306 57715
59756 61457 68235 73856 85339
4th Prize Rs.200/-
0987 1700 2851 3044 4530 5183 6406
6833 7439 8850
5th Prize Rs.100/-
1524 2268 2384 3472 4031 4771 5715
5892 6405 8083
6th Prize Rs.50/-
0096 2019 3684 4852 6422 7571 9380
0114 2021 3688 5046 6445 7761 9668
0164 2117 3837 5088 6470 8095 9714
0340 2180 3917 5348 6476 8408 9731
0465 2322 3954 5570 6518 8478 9753
0660 2326 3984 5603 6752 8735 9759
0916 2329 4052 5849 6760 8775 9851
1080 2347 4088 5933 6774 8809 9877
1150 2545 4091 5995 6952 8861 9894
1287 2619 4120 6110 7024 8893 9918
1344 2633 4168 6258 7157 9049
1389 2655 4193 6276 7232 9164
1487 3216 4196 6298 7260 9212
1684 3493 4227 6311 7442 9248
1718 3669 4673 6392 7519 9362

DAY - KUIL SERIES Dr No:215
1st Prize Rs.100000/- 548921
2nd Prize Rs.7000/- 96948
3rd Prize Rs.3500/-
01195 03396 17393 23859 55471
57929 60820 73479 76867 89155
4th Prize Rs.200/-
0607 2108 2176 3077 3413 4002 4108
4187 8123 8577
5th Prize Rs.100/-
0989 2165 2377 3272 3300 4790 5002
5331 6102 8948
6th Prize Rs.50/-
0026 1021 3063 4478 5792 7405 8361
0087 1041 3064 4764 6017 7406 8610
0103 1418 3142 4852 6091 7461 9142
0112 1644 3195 4865 6163 7547 9206
0267 1696 3345 4965 6198 7631 9208
0285 1841 3349 4983 6500 7656 9319
0346 1901 3362 4995 6552 7675 9333
0356 1938 3476 5040 6854 7773 9427
0372 2120 3546 5349 6863 7778 9435
0599 2163 3750 5420 6865 7877 9959
0641 2287 3761 5446 7044 8181
0688 2875 3797 5532 7064 8186
0789 2962 3834 5587 7113 8194
0802 2970 3875 5739 7188 8301
0958 3011 4352 5778 7216 8344

### ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:29/11/23

DAY - ROSA SERIES Dr No:215
1st Prize Rs.100000/- 448795
2nd Prize Rs.7000/- 09086
3rd Prize Rs.3500/-
22133 22516 24361 24799 32137
39262 48585 49390 56155 90895
4th Prize Rs.200/-
0380 0692 1307 1357 2268 6920 7156
9146 9254 9923
5th Prize Rs.100/-
0207 0383 0412 1799 3110 3372 4024
5675 8047 9765
6th Prize Rs.50/-
0018 1570 2810 3933 6102 7843 9264
0069 1636 2880 4050 6400 7863 9318
0163 1747 2902 4084 6415 7890 9389
0559 1915 2921 4830 6491 8080 9513
0650 1921 3220 4864 6543 8172 9532
0664 1962 3267 4965 6596 8222 9560
0701 2086 3318 5039 6671 8249 9593
0833 2151 3343 5554 6745 8371 9695
0925 2188 3519 5561 6796 8435 9777
0954 2211 3611 5568 6958 8617 9839
1013 2247 3683 5607 7017 8638
1104 2501 3715 5685 7018 8651
1350 2542 3754 5702 7461 8678
1450 2568 3762 5861 7469 8683
1515 2796 3778 5974 7556 8940

DAY - DEAR SERIES Dr No:215
1st Prize Rs.100000/- 173549
2nd Prize Rs.7000/- 45757
3rd Prize Rs.3500/-
09584 29287 31085 32964 37685
62273 66985 71555 80197 96262
4th Prize Rs.200/-
1027 1642 1722 2321 2529 4378 6268
6700 7472 8898
5th Prize Rs.100/-
0917 1398 1841 1963 2390 4897 7802
8059 8544 9896
6th Prize Rs.50/-
0023 1762 3243 4716 6109 7237 8503
0039 1808 3244 4773 6133 7414 8509
0091 2119 3337 4836 6235 7634 8646
0175 2141 3446 4926 6345 7817 8903
0244 2201 3547 5040 6369 7866 9087
0260 2203 3699 5187 6423 7935 9494
0458 2235 3838 5190 6485 8069 9692
0540 2325 3989 5316 6547 8083 9746
0762 2359 4076 5342 6599 8090 9755
1023 2523 4090 5382 6683 8115 9796
1144 2772 4244 5458 6743 8141
1298 2865 4461 5645 6889 8431
1420 2935 4503 5815 6909 8449
1530 3068 4611 6063 6948 8477
1589 3073 4713 6106 7201 8493

### THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:29/11/23

DAY - THANGAM SERIES Dr No:215
1st Prize Rs.100000/- 251387
2nd Prize Rs.7000/- 30004
3rd Prize Rs.3500/-
08495 14564 25141 37967 66571
77462 79507 85259 86173 93843
4th Prize Rs.200/-
0348 1341 2249 5092 6466 7194 7659
7779 8722 9633
5th Prize Rs.100/-
2107 2637 2699 3130 3598 4292 5750
5921 7156 9356
6th Prize Rs.50/-
0093 1101 2274 3917 5171 6795 8779
0120 1120 2617 4109 5261 7137 8874
0215 1230 2886 4127 5455 7332 8992
0282 1231 2961 4224 5556 7396 9149
0367 1255 3127 4247 5571 7474 9242
0375 1322 3312 4302 5654 7591 9378
0630 1342 3331 4309 5746 7652 9696
0690 1485 3333 4361 5940 7660 9748
0770 1570 3357 4417 6169 8050 9948
0780 1695 3443 4491 6205 8099 9989
0814 1698 3463 4594 6262 8146
0843 1863 3526 4693 6452 8262
0894 1865 3728 4872 6475 8390
0916 1946 3853 4991 6476 8585
0917 1954 3855 5073 6747 8639

DAY - VAIRAM SERIES Dr No:74
1st Prize Rs.50000/- 859902
2nd Prize Rs.7000/- 95656
3rd Prize Rs.3500/-
03581 16892 43238 55363 57956
60129 61116 63355 69448 75203
4th Prize Rs.200/-
0516 0773 1922 3338 5403 5974 6536
8758 8875 9138
5th Prize Rs.100/-
0680 1671 4885 4996 6041 6615 7535
8119 8147 9964
6th Prize Rs.50/-
0027 1514 2940 4737 6709 8306 9560
0092 1585 3107 4919 6930 8389 9611
0359 1599 3439 5048 6947 8398 9648
0364 1648 3630 5244 7035 8438 9703
0384 1666 3638 5397 7070 8483 9720
0407 1831 3748 5939 7102 8549 9753
0453 1861 3883 6036 7120 8588 9787
0491 1892 3958 6101 7157 8656 9901
0755 1957 4188 6137 7368 8898 9905
0781 2077 4228 6181 7508 8950 9926
0789 2114 4360 6199 7511 8983
1079 2228 4390 6271 7809 9059
1090 2411 4454 6336 7886 9154
1320 2647 4466 6469 7950 9165
1451 2904 4482 6598 8104 9342

### NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:29/11/23

DAY - NALLANERAM SERIES Dr No:215
1st Prize Rs.50000/- 968131
2nd Prize Rs.7000/- 62211
3rd Prize Rs.3500/-
01829 36577 44325 45425 46016
59142 69241 86686 94666 98744
4th Prize Rs.200/-
0551 0803 1159 6294 6646 7302 8021
9231 9393 9659
5th Prize Rs.100/-
2501 3391 3573 3998 6022 6358 8210
8478 9546 9683
6th Prize Rs.50/-
0005 1041 2770 4495 5715 7659 9101
0028 1047 2824 4762 6127 7703 9281
0116 1056 3100 4769 6161 7733 9321
0300 1095 3173 4993 6322 7759 9419
0334 1284 3474 5087 6690 7820 9426
0351 1584 3543 5104 6718 7824 9488
0355 1909 3554 5126 6755 8119 9597
0374 1944 3616 5363 6787 8136 9601
0588 2016 3625 5411 6983 8232 9684
0674 2176 3872 5416 7192 8307 9938
0746 2435 3955 5441 7215 8398
0778 2437 4165 5448 7360 8406
0902 2536 4232 5458 7563 8408
0966 2625 4363 5557 7650 8550
1017 2731 4386 5576 7655 8871

DAY - MANI SERIES Dr No:74
1st Prize Rs.50000/- 237522
2nd Prize Rs.7000/- 97127
3rd Prize Rs.3500/-
14252 19622 29060 58966 63647
78059 83474 88969 95251 97571
4th Prize Rs.200/-
0460 1030 1288 1882 3199 3986 5213
6049 7049 8424
5th Prize Rs.100/-
1065 2238 2757 3118 4262 5208 5404
7568 7978 8177
6th Prize Rs.50/-
0002 1286 2647 4755 5943 7057 8940
0151 1290 2870 4803 6038 7243 9011
0156 1404 3087 5041 6162 7457 9260
0445 1543 3268 5104 6190 7464 9267
0537 1599 3282 5218 6215 7827 9492
0590 1632 3318 5248 6232 7906 9521
0597 1738 3324 5326 6369 7942 9570
0728 1825 3356 5352 6402 7956 9616
0747 1833 3458 5392 6468 8024 9821
0905 2122 3498 5398 6533 8303 9846
0983 2403 3602 5563 6558 8334
0995 2439 3838 5597 6755 8391
1047 2442 4056 5603 6781 8511
1186 2576 4173 5697 6816 8890
1213 2597 4286 5863 7048 8933

### KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:29/11/23

DAY - KUMARAN SERIES Dr No:215
1st Prize Rs.50000/- 748467
2nd Prize Rs.7000/- 42238
3rd Prize Rs.3500/-
12524 14718 41468 53475 60483
64881 78792 84256 93222 98987
4th Prize Rs.200/-
2500 4446 4581 4703 5335 5625 5906
6465 7222 7753
5th Prize Rs.100/-
1527 3003 4560 5092 5929 6152 7712
7824 9752 9800
6th Prize Rs.50/-
0009 2150 3570 5653 7032 8220 9368
0012 2179 3805 5700 7104 8333 9392
0247 2234 3872 6163 7213 8454 9410
0582 2312 3973 6189 7268 8557 9436
0942 2509 4131 6190 7411 8570 9482
0944 2541 4179 6243 7421 8629 9520
1072 2556 4694 6331 7447 8668 9591
1272 2666 4812 6501 7551 8739 9966
1467 2698 4920 6587 7628 8799 9979
1736 2823 4984 6627 7726 8872 9998
1860 3130 5012 6649 7915 9070
1931 3250 5050 6677 7926 9123
1965 3284 5132 6720 7930 9149
1970 3334 5170 6722 7996 9194
2065 3399 5435 6846 8071 9367

DAY - VISHNU SERIES Dr No:215
1st Prize Rs.50000/- 237376
2nd Prize Rs.7000/- 64869
3rd Prize Rs.3500/-
11985 21632 24071 27195 37443
39021 51839 63007 66201 66794
4th Prize Rs.200/-
2278 4020 4290 5606 6162 7889 7992
8070 8247 8257
5th Prize Rs.100/-
0732 3360 3790 3939 5156 7179 7547
7688 7899 8456
6th Prize Rs.50/-
0004 1868 3287 4790 6708 8242 9215
0080 1913 3423 5531 6789 8267 9245
0302 1971 3429 5660 6908 8316 9317
0439 2002 3573 5669 6963 8422 9325
0452 2016 3633 5730 6969 8540 9466
0574 2302 3806 5839 7067 8640 9623
0702 2444 3830 5853 7187 8652 9751
0840 2462 3875 5864 7436 8704 9769
1174 2562 3935 5912 7528 8778 9908
1209 2669 4050 6173 7869 8806 9984
1219 2688 4302 6272 8020 8867
1579 2773 4331 6333 8082 8966
1595 2808 4364 6361 8105 8985
1667 2975 4483 6393 8114 9128
1718 3034 4498 6517 8203 9207

### SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:29/11/23

SWARNALAXMI SERIES Dr No:215
1st Prize Rs.50000/- 449496
2nd Prize Rs.7000/- 62678
3rd Prize Rs.3500/-
16443 27487 38653 49890 51503
51870 73451 84239 84797 95312
4th Prize Rs.200/-
0452 1317 1906 2201 2719 2889 5282
6851 8156 9357
5th Prize Rs.100/-
1358 1419 1549 3232 4837 5209 6097
7851 8169 8888
6th Prize Rs.50/-
0097 0977 2223 3398 5756 6795 8659
0125 1081 2285 3570 5817 7006 8952
0153 1185 2355 3638 5915 7214 9102
0265 1207 2508 3672 5986 7236 9121
0390 1396 2580 3709 5989 7354 9253
0501 1489 2597 3804 6087 7608 9400
0526 1547 2616 3920 6103 7616 9453
0608 1626 2717 4220 6145 7965 9470
0671 1704 2948 4243 6283 7982 9478
0693 1777 3030 4265 6288 8067 9525
0753 1887 3037 4484 6333 8095
0870 1954 3242 4698 6381 8126
0910 2018 3372 5028 6453 8161
0958 2020 3376 5193 6459 8227
0964 2035 3395 5594 6780 8602

DAY - LION SERIES Dr No:74
1st Prize Rs.50000/- 672808
2nd Prize Rs.7000/- 94493
3rd Prize Rs.3500/-
15456 26826 37968 48452 48910
59203 59861 61799 72564 83864
4th Prize Rs.200/-
1848 2046 2061 2573 2593 3015 4915
4977 7363 7731
5th Prize Rs.100/-
0753 3860 4226 4752 5876 6204 6701
6753 8118 8476
6th Prize Rs.50/-
0132 1407 3076 4970 6051 7452 9278
0141 1485 3081 5115 6064 7661 9326
0225 1524 3617 5143 6119 7686 9412
0352 1635 3868 5145 6124 7995 9426
0556 1639 4027 5449 6166 7999 9461
0658 1714 4068 5629 6239 8361 9532
0747 1863 4166 5685 6272 8374 9546
0942 1894 4254 5761 6505 8443 9627
1060 1949 4431 5808 6517 8518 9685
1133 2015 4529 5881 6546 8535 9700
1168 2116 4577 5887 6553 8718
1213 2326 4697 5917 6766 8739
1240 2453 4935 5931 6905 8842
1262 2602 4958 5981 7234 9018
1390 2730 4965 6032 7436 9238

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD,RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
30-11-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 300, పేజీలు : 12 వెల : 6.50

చైనాలో శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్ల కలకలం
పాక్ హైకోర్టులో నవాజ్ షరీఫ్‌కు ఊరట
5లో

# పారిశ్రామిక వృద్ధికి ప్రాధాన్యం



బుధవారం విజయవాడలో పలు పరిశ్రమలను వర్చువల్‌గా ప్రారంభిస్తున్న సిఎం జగన్

## రూ. 1,072 కోట్లతో పరిశ్రమలకు వర్చువల్‌గా శంకుస్థాపన
## నాలుగున్నరేళ్లలో 130 భారీ, అతిభారీ పరిశ్రమల ఏర్పాటు
## పత్తికొండలో టమోటా ప్రాసెసింగ్ యూనిట్: సిఎం జగన్

**విజయవాడ,నవంబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** పారిశ్రామికరంగాభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెడుతొందని, ఇండస్ట్రీయలిస్టులకు అవసరమైన సహాయ సహకారాలను అందిస్తామని ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు.వారికి అన్ని విధాలుగా కావాల్సిన సదుపాయాలు కల్పించే విషయంలో అధికారులు, ముఖ్యంగా జిల్లా కలెక్టర్లు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. పరిశ్రమలు, సూక్ష్మ,చిన్న,మధ్యతరహా పరిశ్రమలతో పాటుగా, ఆహారశుద్ధి కేంద్రాలు భారీగా ఏర్పాటు చేస్తామన్నారు. పరిశ్రమల పెట్టుబడుదారులకు చిన్న ఫోన్‌కాల్ చేసినా అధికారులు అందుబాటులోకి వస్తారన్నారు.ఆ విధంగా రాష్ట్రం ఒక కార్యచరణతో ముందుకు వెళ్తుందన్నారు.

రూ.1,072 కోట్ల విలువైన పరిశ్రమలకు, ఫుడ్ ప్రాసెసింగ్ కేంద్రాలకు సిఎం జగన్ తాడేపల్లిలోని తన మజిలీకార్యాలయంనుంచి వర్చువల్‌గా 9 ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, భూమి పూజ ప్రారంబోత్సవాలు చేసారు.ఈ పరిశ్రమల ఏర్పాటుతో 21,079 మందికి ఉపాధి కలుగుతుందన్నారు. మనం రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. ఇందులో విద్యా,వైద్యం, వ్యవసాయంతో పాటు పరిశ్రమలకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నామన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో నైపుణ్యాభివృద్ధి రంగంలో విద్యార్థులను తీర్చిదిద్దుతున్నారు. విశాఖలో జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్ల సమ్మిట్‌లో 386 ఎంవోయూలు చేసుకున్నామన్నారు. రూ.13 లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చేలా ప్రణాళికలు వేసుకున్నట్లు తెలిపారు.దీని వలన ఆరు లక్షల మందికి ఉద్యోగాల కల్పన దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. ఒప్పందాలు చేసుకున్న వాటిలో ఇప్పటికే 33 యూనిట్లు ఏర్పాటై ఉత్పత్తులు ప్రారంభించాయన్నారు. 94 ప్రాజెక్టులు జరుగుతున్నాయి. మరి కొన్ని ప్రారంభదశలో ఉన్నాయన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ విభాగంలో రూ.402 కోట్లతో నెల్లూరు జిల్లాలో ఎడిబుల్ ఆయిల్ రిఫైనరీ ప్లాంట్, విజయనగరంలో నువ్వుల ప్రాసెసింగ్ యూనిట్లును సిఎం జగన్ ప్రారం ≫2

# ప్రజారోగ్యంపై ప్రత్యేక కార్యాచరణ

## ప్రతి పారిశుధ్య కార్మికునికి తగిన భద్రత
## 100 మురుగు శుద్ధి యంత్రాలు ప్రారంభించిన ముఖ్యమంత్రి
## పరిశుభ్రత, స్వచ్ఛ వాతావరణానికి ప్రాధాన్యం: సిఎం జగన్

**విజయవాడ,నవంబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజారోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ అమలు చేస్తోందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.పరిసరాల, పరిశుభ్రత,స్వచ్ఛమైన వాతావరణ ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అందులో భాగంగా ప్రతి పారిశుద్య కార్మికునికి చక్కటి భద్రతను,వారి శ్రమకు తగిన గుర్తింపును ఇస్తున్నామన్నారు.ఈ అంశాలను పరిగణనలోకి తీసుకుని పట్టణ,నగర ప్రాంతాల నుంచి క్రమంగా గ్రామీణ ప్రాంతాల వరకు సఫాయి కార్మికుల సంరక్షణను దృష్టిలో ఉంచుకుని పారిశుద్యరంగంలో మార్పులు తెచ్చామన్నారు.స్వచ్ఛత ఉద ్యమి యోజన పథకం కింద స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్పోరేషన్ ద్వారా ఎంపిక చేయబడిన లబ్దిదారులకు 100 మురుగుశుద్ధి యంత్రాలతో కూడిన వాహనాలను బుధవారం సిఎం జగన్ తన క్యాంపు కార్యాలయ సమీపంలో అందజే సారు. వారందరికి భారీ మురుగుశుద్ధి(క్లీనింగ్‌యంత్రాలు)తో కూడిన వాహనాల అతిపెద్ద నకలు తాళంచెవి అందించారు. అనంతరం ఆ వాహనాలను పచ్చజెండానుఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తంగా పరిసరాల పరిశుభ్రంగా ఉండాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని సఫాయికర్మచారీలకోసం రూపొందించామన్నారు. గ్రామీణ, పట్టణ, నగర ≫2

# డ్వాక్రా మహిళలకు డ్రోన్లు

## దేశంలో మరో ఐదేళ్లు ఉచిత రేషన్
## కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు

**న్యూఢిల్లీ,నవంబరు 29 :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. డ్వాక్రా మహిళలకు డ్రోన్లను ఇచ్చే పథకంతో పాటు.. ఉచిత రేషన్ పొడిగింపునకు కేబినెట్ ఆమోదం తెలిపింది. గ్రామీణ ప్రాంతాల్లో శాస్త్ర సాంకేతిక విజ్ఞాన ప్రయోజనాలను విస్తరించడమే లక్ష్యంగా కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా 15వేల మహిళ 'స్వయం సహాయక బృందాలకు డ్రోన్లను అందించాలని నిర్ణయించింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన మంగళవారం జరిగిన కేబినెట్ సమావేశం ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర సమాచార, ప్రసారశాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ బుధవారం మీడియాకు వెల్లడించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంతో మొదలుకొని 2025-26 వరకు డ్రోన్ల అందజేతను కొనసాగించనున్నట్లు అనురాగ్ ఠాకూర్ తెలిపారు. దీనికోసం రూ.1,261 కోట్లు కేటాయించనున్నట్లు వెల్లడించారు. ఈ డ్రోన్ల ద్వారా 'స్వయం సహాయక బృందాలు' గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు అద్దె ప్రాతిపదికన వ్యవసాయ ఆధారిత సేవలు అందించాల్సి ఉంటుందని తెలిపారు. ఫలితంగా ఒక్కో బృందం ఏటా రూ.లక్ష వరకు ఆదాయం పొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. స్వయం సహాయక బృందాలకు డ్రోన్ టెక్నాలజీని అందించనున్నట్లు ఆగస్టు 15న ఎర్రకోటపై చేసిన ప్రసంగంలో మోడీ ప్రకటించిన విషయం తెలిసిందే.కోవిడ్ మహమ్మారితో నెలకొన్న సంక్షోభ పరిస్థితుల్లో పేద ప్రజల కోసం కేంద్ర ప్రభుత్వం మొదలు పెట్టిన ఉచిత రేషన్ పథకం మరికొన్నేళ్లు కొనసాగనుంది. జాతీయ ఆహార భద్రతా చట్టం పరిధిలోకి వచ్చే దాదాపు 80 కోట్ల మంది





ప్రజలకు మరో ఐదేళ్లపాటు ఉచిత రేషన్ అందించాలని కేబినెట్ నిర్ణయించింది. ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్నయోజన(పీఎంజీకేఏవై) పథకాన్ని 2024 జనవరి 1నుంచి మరో ఐదేళ్లు పొడిగిస్తున్నట్లు అనురాగ్ ఠాకూర్ వెల్లడించారు. ఈ ఏడాది డిసెంబరు 31తో ఈ పథకం ముగియనుండగా.. దీన్ని మరో ఐదేళ్లపాటు పొడిగిస్తామని ఇటీవల ఛత్తీస్‌గఢ్ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ స్వయంగా ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే తాజాగా కేంద్ర కేబినెట్ దీనికి ఆమోదం తెలిపింది. కరోనా మహమ్మారి కారణంగా లాక్‌డౌన్ విధించడంతో అనేకమంది ఉపాధి కోల్పోవాల్సి వచ్చింది. దీంతో పేద, మధ్యతరగతి ప్రజలను ఆదుకోవడం కోసం కేంద్రం 2020 ఏప్రిల్‌లో ఈ పథకాన్ని తీసుకొచ్చింది. అప్పటి నుంచి దీన్ని పలుమార్లు పొడిగిస్తూ వస్తున్నారు. ఈ పథకం కింద దేశవ్యాప్తంగా 80 కోట్లమందికి నెలకు 5 కిలోల చొప్పున ప్రతినెలా ఉచిత రేషన్ అందిస్తోన్న విషయం తెలిసిందే.



# 'ఆడుదాం.. ఆంధ్ర'కు బ్రాండ్ అంబాసిడర్‌గా పివి సింధు

**విజయవాడ,నవంబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగానిర్వహిస్తున్న ఆడుదాం, ఆంధ్రా కార్యక్రమానికి అంతర్జాతీయస్థాయి షటిల్ టోర్నమెంట్‌లో అద్భుతాలు సృష్టించిన క్రీడాకారిణి, రాష్ట్ర గవర్నర్‌మెంట్ ఉద్యోగిని పివి సింధు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించనున్నారు. సిఎం జగన్ ఈ కార్యక్రమాన్ని దేశంలోనే అతిపెద్ద టోర్నమెంట్‌గా నిర్వహిస్తున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. ఈ పోటీలకు రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యాయి. తాజాగా ఈ కార్యక్రమానికి బ్రాండ్ అంబాసిడర్‌గా నియమితులయ్యారు.

ఈ సందర్భంగా ఆమె వీడియో సందేశం విడుదల చేసారు.అందులో ఆటలకు వయస్సుతో పరిమితం లేదన్నారు.పిల్లలకైనా,పెద్దలకైనా దేశంలో జరుగుతున్న పెద్ద క్రీడా టోర్నమెంట్ ≫2

# ఐఆర్‌ఆర్ కేసు:
## బాబు ముందస్తు బెయిలుపై హైకోర్టు విచారణ
# రేపటికి వాయిదా

**విజయవాడ,నవంబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని ప్రాంతంలో ఇన్నర్ రింగ్‌రోడ్డు(ఐఆర్‌ఆర్) కేసులో రాష్ట్ర శాసనసభలో విపక్షనేత చంద్రబాబు నాయుడు దాఖలు చేసిన ముందస్తు బయిల్ పిటిషన్‌పై హైకోర్టు బుధవారం విచారణ జరిపింది. ఐఆర్‌ఆర్‌లో మాస్టర్ ప్లాన్‌లో అవకతవకలు జరిగాయంటూ సిఐడి ఆరోపిస్తుంది.ఇందులో చంద్రబాబును నిందితునిగా చేర్చింది.ఈ కేసులో ముందస్తు బెయిల్‌ను కోరుతూ చంద్రబాబు హైకోర్టును ఆశ్రయించారు.ఆయన తరపున ఈ కేసులో చంద్రబాబు తరపున సీనియర్ న్యాయవాది నాగముత్తు వాదనలు వినిపించారు.సిఐడి న్యాయవాదులు పూర్తి వాదనలు విన్పించాల్సి ఉంది. డిసెంబర్ 1కి హైకోర్టు ఈ కేసులో తదుపరి విచారణను వాయిదా వేసింది.ఇక అసైన్డ్ భూముల వ్యవహారంలో మాజీ మంత్రి పి,నారాయణ దాఖలు చేసిన ముందస్తు బెయిల్,క్వాష్ పిటిసన్లపై విచారణను హైకోర్టు డిసెంబరు11కి విచారణను వాయిదా వేసింది.



**రుషికొండ తవ్వకాలపై విచారణ డిసెంబరు 27కి వాయిదా**

విశాఖపట్టణంలోని రుషికొండపైఅక్రమ తవ్వకాలు, భవన నిర్మాణాలు జరుగుతున్నాయంటూ దాఖలైన పిటిషన్‌పై బుధవారం హైకోర్టు విచారణ జరిపింది. డిసెంబరు మొదటి వారంలో ఈ అభియోగాలపై కేంద్ర పర్యావరణ, అటవీశాఖ పంపిన బృందం పరిశీలిస్తుందని కేంద్ర ప్రభుత్వం తరపు న్యాయ వాది కోర్టుకు తెలిపారు. దాంతో ≫2



బుధవారం మచిలీపట్టణంలో సామాజిక సాధికార బస్సు యాత్ర సభలో మాట్లాడుతున్న మంత్రి ధర్మాన, హాజరైన జనసందోహం

## ఇచ్చిన వాగ్దానాలన్నీ
# అమలు చేశాం

- బందరులో సామాజిక, సాధికార బస్సుయాత్ర సభలో మంత్రి ధర్మాన
- బస్సు యాత్రకు పోటెత్తిన జనం
- రాష్ట్రంలో 9 ఫిషింగ్ హార్బర్ల ఏర్పాటు: మాజీ మంత్రి అనిల్ కుమార్

**విజయవాడ,నవంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలు,ఆకాంక్షలు ఆశలు నేరవేర్చాలన్నదే సిఎం జగన్ ఆకాంక్ష తపన అని రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి ధర్మాన ప్రసాదరావు వ్యాఖ్యానించారు. ప్రజలకు ఇచ్చిన మాట కోసం నిరంతరం తపించే వ్యక్తిత్వం ఆయనదన్నారు.రాష్ట్రంలో గతంలో ఎన్నికల వచ్చినప్పుడు తప్ప ప్రజల ఎదుటకు వచ్చి వాగ్దానాలు చేసే వారిని చూసామన్నారు.ఆ తరువాత వారంతా కన్పించకుండా పోయారన్నారు. చంద్రబాబు ఎన్ని వాగ్దానాలు చేసాడో,ఎన్నింటిని అమలు చేసాడో గమనిస్తే ఏమీ కన్పించవన్నారు. చం ద్రబాబు పేదలకు విద్యా,వైద్యం అందుబాటులో లేకుండా చేస్తే సిఎం జగన్ ఆ రంగాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వచ్చారన్నారు. జగన్ సిఎం అయ్యాకే ప్రభుత్వ బడులకు, ఆస్పత్రుల ప్రాధాన్యత పెరిగిందన్నారు. మచిలీ పట్టణంలో పోర్టు, హార్భరు, వైద్యకళాశాల సీఎం జగన్ ఏర్పాటు చేసారన్నారు. సిఎం జగన్ గత ఎన్నికల్లో నవరత్నాలు సంక్షేమ పథకాలుతో సహా పలు వాగ్దానాలు అమలు చేసారన్నారు.జనంకు మంచి చేసాం కాబట్టి నేరుగా జనంలోకి వెళ్ళాలని ఆయన ఆదేశం ఆశయం అన్నారు.మచిలీపట్టణంలో సామాజిక, సాధికారిక బస్సు యాత్ర బుధవారం జరిగింది.

నగరంలో అనుహ్యంగా ఈ కార్యక్రమానికి భారీగా జనం తరలివచ్చారు.వీధులన్ని జనంతో కిక్కిరిసిన పరిస్థితి.భారీగా తరలివచ్చిన జనం జై జగన్ అంటూ నినాదాలతో హోరెత్తించారు.ఈ సందర్భంగా నగరపాలక సంస్థ సమీపంలో ఎంఎల్‌ఏ పేర్నినాని అధ్యక్షతన నిర్వహించిన గతంలో అధికారంలో ఉన్న నాయకుల కంటే భిన్నమైనది సీఎం జగన్ పరిపాలన్నారు.ఈ దేశంలో రాజ్యాధికారంలో అవకాశాలు కల్పించాలనే ఉద్యమాలు అట్టడుగు వర్గాలు చేసాయన్నారు.సీఎం జగన్ మాత్రం స్వచ్ఛంధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళలకు అధికారంలో భాగ ≫2

# ఓట్ల తొలగింపుపై ఇసికి టిడిపి ఫిర్యాదు



బుధవారం రాష్ట్ర ఎన్నికల కమిషన్‌ను కలిసిన అనంతరం మీడియాతో మాట్లాడుతున్న అచ్చెన్నాయుడు

**అమరావతి, నవంబరు 29, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో వైఎస్సార్సీ ప్రభుత్వం కుట్రపూరితంగా, పథకం ప్రకారం తొలగిస్తున్న అర్హుల ఓట్లు, నకిలీ ఓట్ల నమోదు జరుగుతోందని, ఈ మేరకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు.. ఓటర్ల జాబితా అక్రమాలపై టిడిపి ఇచ్చిన ఫిర్యాదులపై రాష్ట్ర ఎన్నికల సంఘం చర్యలు తీసుకోకుంటే, త్వరలో ఎపికి రానున్న కేంద్ర ఎన్నికల బృందానికి ఫిర్యాదు చేస్తామని ఆయన తెలిపారు.. ఈమేరకు బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు.. వైఎస్సార్సీ పథకం ప్రకారం కుట్రపూరితంగా తొలగిస్తున్న అర్హుల ఓట్లు, నకిలీ ఓటర్ల నమోదుపై చర్యలు తీసుకోవాలన్నారు. అధికార పార్టీ ఆదేశాలే పరమావధిగా ఎన్నికల నింబంధలను తుంగలో తొక్కి ఓటర్ల జాబితా అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకుంటామని ఎన్నికమిషనర్ చెప్పారని అచ్చెన్నాయుడు తెలిపారు. ప్రతి అధికారి బిఎల్‌ఓ, జిల్లా కలెక్టర్ సహాఎవరిని వదలకుండా అందరికీ మెమోలు ఇస్తామని కమీషనర్ స్పష్టమైన హామీనిచ్చారన్నారు. రాష్ట్రంలో ఎపుడు ఎన్నికలుజరిగినా జగన్‌రెడ్డి, ఆయన పార్టీ చిత్తుచిత్తుగా ఓడిపోవటం ఖాయమని వారికి అర్థమైందన్నారు.

అందుకే బరితెగించి మరీ రాష్ట్రవ్యాప్తంగా టిడిపి సానుభూతిపరుల ఓట్లతోపాటు, అర్హుల ఓటర్లను కూడ తొలగిస్తున్నారని దుయ్యబట్టారు. ప్రభుత్వ కుట్రలను కొందరు అధికారులు వత్తాసు పలుకుతున్నారని అన్నారు. 9 జిల్లాల కలెక్టర్లు అయితే వైకాపా కార్యకర్తలకంటే దారుణంగా పనిచేస్తూ పాలకుల కుట్రలు, కుయుక్తులకు సహకరిస్తున్నారని అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు. వారందరూ తప్పకుండా శిక్షింపబడతారని హెచ్చరిస్తున్నామని అన్నారు. శ్రీకాకుళం, కోనసీమ, గుంటూరు, బాపట, నెల్లూరు,. అనంతపురం, అన్నమయ్య, తిరుపతి జిల్లాల కలెక్టర్లు పూర్తిగా సరెండర్ అయ్యారనానరు. వారి పనితీరుపై జరుగుతున్న పరిణామాలపై రాష్ట్ర ఎన్నికల ≫2

# పార్లమెంటుతోనే రాష్ట్రానికీ ఎన్నికలు

## బిసిలకు అధికారంలో కీలకస్థానం : సజ్జల

**విజయవాడ,నవంబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** బిసిలకు అన్ని రంగాల్లోను,కీలకంగా అధికారంలో ప్రాధాన్యతను సీఎం జగన్ ఇచ్చారని ఏపీ ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ఈ ఏడాది శాసనసభ ఎన్నికలు జరగవన్నారు.వచ్చే ఏడాది నిర్దేశిత షేడ్యూల్‌ను అనుసరించి పార్లమెంటు ఎన్నికలతో పాటు జరుగుతాయన్నారు.పార్లమెంట్ ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయో తెలియదన్నారు.విజయవాడ ఐలాపురంలో బిసి ఐక్యతా సమగ్రాభివృద్ధి కోసం సమావేశం జరిగింది. మంత్రి మెరుగు నాగార్జున, ఎమ్మెల్సీ అప్పిరెడ్డి, బిసి సంఘాల నేతలు హాజరయిన ఈ సమావేశంలో సజ్జల మాట్లాడుతూ తమ ప్రభుత్వం ప్రజల విశ్వా ≫2



# తెలంగాణలో నేడే పోలింగ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబరు 29:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు కీలక ఘట్టానికి చేరుకున్నాయి. గురువారం పోలింగ్ జరగనున్న నేపథ్యంలో ఎన్నికల అధికారులు ఏర్పాట్లలో నిమగ్నం అయ్యారు. దీంతో హైదరాబాద్‌తో పాటు అన్ని జిల్లాలో పోలింగ్ సామాగ్రి పంపిణీ బుధవారం ఉదయం నుంచే ప్రారంభమైంది. రాష్ట్ర వ్యాప్తంగా సిబ్బంది డిఆర్సీ కేంద్రాలను చేరుకోగా, వారికి అధికారులు ఈవీఎంలు,ఇతర సామాగ్రిని అందజేశారు. సామాగ్రిని తీసుకుని సాయంత్రంలోగా సిబ్బంది తమ తమ పోలింగ్ కేంద్రాలను చేరుకున్నారు. గురువారం ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుంది. రాష్ట్ర సరిహద్దులో ఉన్న మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలుగా ఉన్న 13 నియోజకవర్గాలలైన సమస్యాత్మక ప్రాంతాల్లో ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమవుతున్నప్పటికీ సాయంత్రం 4 గంటలకే పోలింగ్ ముగియనుంది. సిర్పూర్, చెన్నూర్, బెల్లంపల్లి, మంచిర్యాల, అసిఫాబాద్, మంథని, భూపాలపల్లి, ములుగు, పినపాక, ఇల్లందు, కొత్తగూడెం,అశ్వరావుపేట,భద్రాచలం నియోజకవర్గాలు ఈ జాబితాలో ఉన్నాయి. మిగతా 106 నియోజకవర్గాల్లో సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కొనసాగుతుంది. పోలింగ్ ప్రారంభానికి 90 నిమిషాలు ముందు అంటే ఉదయం 5 గంటలా 30 నిమిషాలకు మాక్ పోలింగ్ చేపట్టాల్సి ఉంటుంది. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా 35,655 పోలింగ్ కేంద్రాలను ఈసీ ఏర్పాటు చేసింది. 27,094 పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్‌కు ఏర్పాటు కొనసాగుతున్నాయి. ఎన్నికల పరిశీలన కోసం 22వేల మంది మైక్రో అబ్జర్వర్లు,స్క్వాడ్లను ఎన్నికల కమిషన్ నియమించుకుంది. దీంతో ఈ ఎన్నికల్లో దాదాపు 1.85 లక్షల మంది సిబ్బంది విధుల్లో పాల్గొనున్నట్లు సమాచారం. అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 2290 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. ఇందులో 2068 మంది పురుషులు, 221 మంది మహిళలు కాగా ఒకరు ట్రాన్స్ జెండర్ ఉన్నారు. బిఆర్‌ఎస్ మొత్తం 119 స్థానాల్లో పోటీ ఉండగా... కాంగ్రెస్ అభ్యర్థులు 118 చోట్ల బరిలో ఉన్నారు. బిజెపి అభ్యర్థులు 111 స్థానాల్లో పోటీలో నిలవగా.. మిత్రపక్షం జనసేన 8 స్థానాల్లో పోటీ చేస్తోంది.



# డ్రామాలు కట్టిపెట్టు 'కరకట్ట కమల్‌హాసన్': లోకేష్ ట్వీట్

**అమరావతి, నవంబర్ 29, ప్రభాతవార్త ప్రతినిధి:**ఏనా సన్నిహితుడికి జగన్ పాలనలో టిటిడి బోర్డు మెంబర్ పదవి ఇచ్చారా? తప్పుడు పత్రికలో రాతలేంటి?' అంటూ పేర్కొన్నారు. పక్క రాష్ట్రాల్లో అక్రమాలకు పాల్పడ్డారని అరెస్టు చేసిన బూదాటి లక్ష్మీనారాయణకు వైకాపా పాలనలో టిటిడి బోర్డు మెంబర్ పదవి ఎలా వచ్చింది? అని ప్రశ్నించారు.. ముడుపులు అందుకోకుండానే బూదాటిని టిటిడి బోర్డు మెంబర్ చెయ్యాలని' కరకట్ట కమల్‌హాసన్' సిఫార్సు చేశారా? అని పేర్కొన్నారు. ఇక డ్రామాలు కట్టిపెట్టు కమల్‌హాసన్ అంటూ వ్యాఖ్యానించారు. టిడిపి మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త అబద్దయ్య మాట్లాడింది... నూటికి నూరుశాతం నిజం.. అందుకు ఆయన్ని అభినందిస్తున్నాను..' అంటూ లోకేష్ ట్వీట్ చేశారు.

**పేదలను ఏడిపించి పైశాచికానందం పొందటం సైకో లక్షణం:**

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బుధవారం ట్విట్టర్ వేదికగా స్పందించారు. ప్రజలు సంతోషంగా ఉంటే ఓర్వలేకపోవటం, వారిని ఇబ్బందులు పెట్టి పైశాచికానందం పొందటం సైకో లక్షణాలు..అంటూ లోకేష్ పేర్కొన్నారు. గత టిడిపి ప్రభుత్వం ముమ్మిడివరంలో ఏర్పాటుచేసిన అన్నాక్యాంటీన్ భవనం ప్రస్తుతం వార్డు సచివాలయంగా మార్చేశారని తెలిపారు. నిరుపేదలు ఆకలితో ఉండకూడదన్న ఉద్దేశనయంతో చంద్రబాబు రాష్ట్రవ్యాప్తంగా అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేసి లక్షలాదిమంది క్షద్బాధ తీరిస్తే,, వాటిని రద్దుచేసి పేదోళ్ల నోటికాడ కూడును జగన్ లాగేశారన్నారు.. తాను పేదల పక్షమంటూ ఉపన్యాసాలిస్తారని, ఆకలితో అలమటించే పేదోళ్ల కడుపుమంటలే మీ అరాచక ప్రభుత్వానికి చితిమంటలు కాబోతున్నాయి..ఇది సిఎం రాసిపెట్టుకోవాలి' అంటూ లోకేష్ పేర్కొన్నారు.

# ఎస్‌బిఐ అధికారిణి ఆత్మహత్య

**శ్రీకాకుళం, నవంబరు 29 (ప్రభాతవార్త ప్రతినిధి)** శ్రీకాకుళం జిల్లా గార మండలం ఎస్‌బిఐ అధికారిణి స్వప్న ప్రియ ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఆమె గార మండలం ఎస్‌బిఐలో బంగారం కుదువ పెట్టి రుణాలు ఇచ్చే విభాగంలో పనిచేస్తున్నారు. అయితే, ఈ విభాగంలో బంగారం మాయమైందంటూ ఇటీవల ఆరోపణలు వెల్లువెత్తాయి.

సంబంధిత ఖాతాదారులు కూడా ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో అధికారులు విచారణ కూడా చేపట్టారు. అయితే ఏమైందో గానీ శ్రీకాకుళంలో నివాసం ఉంటున్న స్వప్న ప్రియ తన ఇంట్లోనే పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు.

ఆమె బంధువులు చికిత్స నిమిత్తం తొలుత శ్రీకాకుళంలోని రిమ్స్ ఆస్పత్రికి, అనంతరం మెరుగైన చికిత్స కోసం విశాఖకు తరలించారు. కానీ చికిత్స పొందుతున్న ఆమె మృతి చెందారు. స్థానికంగా సంచలనం సృష్టించిన ఈ సంఘటనకు సంబంధించి మరింత సమాచారం ఇంకా తెలియాల్సి ఉంది.



# జగన్మోహనరెడ్డి 99 శాతం హామీలు అమలుచేసి ఉంటే చంద్రబాబు ప్రజా పర్యటనలను ఎందుకు అడ్డుకోవాలి?

## - మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షుడు నెట్టెం రఘురామ్

**జగ్గయ్యపేట, నవంబర్ 29, ప్రభాతవార్త :** నోరు తెరిస్తే అబద్ధాలు వల్లెవేస్తున్న వైఎస్ జగన్మోహనరెడ్డి తాను ప్రజలకిచ్చిన హామీలను 99 శాతం అమలుచేసివుంటే చంద్రబాబునాయుడు ప్రజా పర్యటనలను ఎందుకు అడ్డుకుంటున్నారని మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్ నిశితంగా విమర్శించారు. బుధవారం ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేటలోని తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నెట్టెం రఘురామ్ మాట్లాడుతూ జగన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నిర్ధాక్షిణ్యంగా, కక్షపూరితంగా వ్యవహరిస్తోందదని ఆరోపించారు. లక్షల కోట్ల కుంభకోణాలు చేయకుంటే జగన్ ఎందుకు చంద్రబాబును చూసి భయపడుతున్నారని ప్రశ్నించారు. చంద్రబాబు ప్రజల్లోకి వెళ్తుంటే ప్రజలు తండోపతండలుగా తరలివస్తున్న పరిస్థితులను గమనించి హడలిపోయిన జగన్ ఎలాగైనా చంద్రబాబు పర్యటనలను నిరోధించాలనే ఒక దుర్మార్గపు ఆలోచనతో అక్రమ కేసు బనాయించి అరెస్ట్ చేయించి 52 రోజులపాటు నిర్బంధంలో ఉంచిన విషయం ప్రతి ఒక్కరికి అర్ధమైందన్నారు. చంద్రబాబుకు కోర్టువారు పూర్తి బెయిల్ మంజూరు చేయటంతోనే కేవలం 12 గంటల్లోపే మళ్ళీ సుప్రీంకోర్టుకు అప్పీల్ చేయటంబట్టి జగన్ ఏవిధంగా భయపడుతున్నాడో సుస్పష్టం అవుతుందన్నారు. బెయిల్ రద్దు వెంటనే విచారణ చెయ్యాలని సిఐడి వాదనలను తిరస్కరించిన సుప్రీంకోర్టు చంద్రబాబు రాజకీయ కార్యకలాపాలకు ఎలాంటి ఆంక్షలు విధించలేదని అన్నారు. ప్రజలకు నిజంగా మంచిచేసివుంటే చంద్రబాబుపై అబద్ధాలు ప్రచారంచేస్తూ ఎందుకు తన సొంత మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారని ప్రశ్నించారు.

సుప్రీంకోర్టు వారు స్కిల్‌కేసులో మాత్రమే బయట మాట్లాడ వద్దని ఆదేశించిందని, అలాగే సిఐడి కూడా మాట్లాడవద్దని ఆదేశించిందని అన్నారు. నిత్యం అసత్యాలు ప్రచారంచేస్తూ లబ్ధిపొందాలని ప్రయత్నిస్తున్న జగన్ పోకడలను గమనిస్తున్న రాష్ట్ర ప్రజలు ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారని, రాబోవు ఎన్నికల్లో జగన్‌కు ఘోర పరాభవం తప్పదని ఆయన జోస్యం చెప్పారు.

# 'వైఎపి నీడ్స్ జగన్' ఎపి హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం

## - ప్రభుత్వ సలహాదారు, ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శులతో సహా పలువురికి ఎపి హైకోర్టు నోటీసులు

**విజయవాడ,నవంబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** "వైఎపీ నీడ్స్ జగన్" ఏపీ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. ఈ పిటిషన్ విచారణకు స్వీకరించిన ఏపీ హైకోర్టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డితో సహా పలువురికి కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ నోటీసులు జారీ చేసింది. జర్నలిస్టు కట్టెపోగు వెంకటయ్య వేసిన పిటిషన్‌పై హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. పిటిషనర్ తరపున న్యాయవాదులు ఉమేష్‌చంద్ర, నర్రా శ్రీనివాస్ వాదనలు విన్పించారు."వైఎపీ నీడ్స్ జగన్" ఒక రాజకీయ కార్యక్రమని,ఎందుకు దీనిని ప్రభుత్వ కార్యక్రమంగా మార్చడం పై పిటిషనర్ తరపు న్యాయవాదులు అభ్యంతరం వ్యక్తం చేసారు. ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొనడం, ప్రభుత్వ సొమ్ము వాడటం తదితరంశాలను వారు హైకోర్టు దృష్టికి తీసుకుని వెళ్ళారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు పాల్గొనడంపై ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి సూచనలు ఇచ్చారని తెలిపారు.

ఈ కేసులో ఆయనను ప్రతివాదిగా చేర్యాలని కోరారు. ఈ క్రమంలో ప్రతివాదులు సజ్జల, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పంచాయతీరాజ, పురపాలక శాఖ అధికారులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. అనంతరం కేసు తదుపరి విచారణను ఉన్నత న్యాయస్థానం నాలుగు వారాలకు వాయిదా వేసింది.

# భవానీ దీక్ష విరమణలకు సమీక్ష



నైనా సెహ్వాల్‌కు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 29, ప్రభాతవార్త** బెజవాడ దుర్గమ్మ ఆలయం లో బుధవారం మహామండపంలో ఇఒ కార్యాలయంలో ఇఒ కెఎస్ రామారావు ఆలయ అధికారులతో సమావేశ మయ్యారు. భవానీ దీక్షల విరమణల సంద ర్భంగా తీసుకోవాల్సి న చర్యలను ఆయన అధికారులతో చర్చించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకోవాలని ఆ మేరకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదే శించారు. కార్యక్రమంలో ఆలయ వైదిక కమిటీ సభ్యులు, ఇంజనీర్లు, శానిటేషన్ అధికారులు ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

**- దుర్గమ్మ సేవలో విఐపిలు:** దుర్గమ్మను బుధవారం రాష్ట్ర ఎలక్రిసిటి రెగ్యులేటరీ కమీషన్ చైర్మన్ జస్టిస్ సివి నాగార్జున రెడ్డి, ప్రముఖ టెన్నిస్ క్రీడాకారిణి నైనా సెహ్వాల్, రాష్ట్ర మంత్రి పినిపె విశ్వరూప్ లు దర్శించుకున్నారు.వారికి దుర్గమ్మ దర్శనం ఏర్పాట్లు చేసి, వారికి వేదాశీర్వచనం తో పాటు ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అధికారులు అందజేశారు.

**- సహస్ర లింగార్చన లో విశేష పూజలు:** దుర్గమ్మ ఆలయంలో అర్చకస్వాములు లోకసంక్షేమార్థం సహస్ర లింగార్చనను బుధవారం నిర్వహించారు. నమక చమకం, రుద్రం, మంత్రపఠనంతో ప్రారంభించి శ్రీసూక్తం, పుష్పసూక్తం పఠిస్తూ ఉదయం 9 గంటల నుండి పాలు, పెరుగు, పంచామృతాలు, పండ్లరసాలతో సహస్ర లింగాలను అభిషేకించిన తరువాత వర్ణమయ పుష్పాలతో అలంకృతులను చేసి ధూప, దీప నివేదనలందించారు. ఈ సహస్ర లింగార్చన ఆర్జిత సేవా టికెట్టు రు.500 లు, నెలకు రు.5,116ల టికెట్టు, అలాగే ఊంజల్ సేవకు రు.50ల టికెట్టు చెల్లించి భక్తులు పాల్గొనవచ్చు. సాయం సంధ్యాకాలంలో శ్రీ స్వామి అమ్మవార్లకు పల్లకీ సేవ నిర్వహించారు. అలాగే సాయం సంధ్యాకాలంలో సహస్ర దీపాలంకార సేవను నిర్వహించారు. సహస్ర దీపకాంతులతో శోభిల్లుతూ శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను అనుగ్రహించారు. భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని దీపాలు వెలిగించారు.

# భారీ వర్షాలతో మొదటిఘాట్ రోడ్డులో వాహనాలు నిలిపివేత



**తిరుమల,నవంబర్ 29ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో బుధవారం ఉదయం నుండి కురుస్తున్న భారీ వర్షం సాయంత్రం నుండి మరింత తీవ్రంగాకురుస్తుండటంతో తిరుమల మొదటిఘాట్‌ను తాత్కాలికంగామూసివేశారు. రాత్రి 10గంటల నుండి ఉదయం 6గంటల వరకు తిరుమల నుండితిరుపతికి దిగే ఘాట్‌ను జిఎన్‌సి టోల్‌గేట్ నుండి మూసివేసి వాహనాలను అనుమతించలేదు. భారీ వర్షాలతో ఘాట్‌లో కొండచరియలు, బండరాళ్ళు విరిగిపడే ప్రమాదం ఉంది.

ఈ నేపథ్యంలో ఘాట్‌లో వాహనదారులను నిలుపుదలచేశారు. ఇప్పటికే తిరుమల రెండోఘాట్‌లో కొండచరియలు విరిగిపడకుండా చర్యలు తీసుకున్నా కొన్ని ప్రాంతాల్లో పనులు జరుగుతుండటంతో తాత్కాలికంగా వాహనాలను నిలుపుదల చేశారు.

# తిరుమల సమాచారం

## వసంతమండపంలో శాస్త్రోక్తంగా గోపూజ



**తిరుమల,నవంబర్ 29ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలక్షేత్రంలో వసంత మండపంలో జరుగుతున్న కార్తీకమాస పూజల్లో శాస్త్రోక్తంగా గోపూజ నిర్వహించారు. అంతకుముందు రుక్మిణీ సత్యభామ సమేత వేణు గోపాలస్వామిని వసంతమండపంలో కొలువు దీర్చారు. ఇక్కడ వైఖానస ఆగమ సలహాదారుడు మోహనరంగా చార్యులు సనాతన ధర్మంలో గోవుకు ఎంతో ప్రాధాన్యత ఉందని, గోపూజ ముక్కోటి దేవతల పూజాఫలంతో సమానమని తెలిపారు. తొలుత కార్తీక విష్ణుపూజా సంకల్పం చేసి ప్రార్థనా సూక్తం, విష్ణుపూజా మంత్ర పఠనం చేశారు. స్వామి అమ్మ వార్లకు తిరువారాధన నిర్వహించారు. ఆవు, దూడ కు ప్రత్యేక పూజలు చేసి నైవేద్యం, హారతి సమ ర్పించారు. గోప్రదక్షిణ చేశారు. చివరగా క్షమా ప్రార్థ న, మంగళంతో వేదపండితులు పూజ ముగించారు.

# తిరుచానూరులో రేపటి నుండి అఖిల భారత భాగవత్ శాస్త్ర పాంచరాత్ర ఆగమ విద్వత్ సదస్సు

**తిరుమల,నవంబర్ 29ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు, భగవత్‌శాస్త్ర పాంచరాత్ర ఆగమ సంరక్షణ సభ సంయుక్త ఆధ్వర్యంలో డిసెంబర్ 1వతేదీ నుండి 3వరకు తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయం సమీపంలో అఖిల భారత భాగవత్‌శాస్త్ర పాంచరాత్ర ఆగమ విద్వత్ సదస్సు జరగనుంది. ఆలయ పూజా విధులతోబాటు నాట్య,శిల్ప, వైద్య,జ్యోతిష,పలు లౌకిక విషయాలను పాంచరాత్ర ఆగమం తెలియ జేస్తోంది. దేవాలయ నిర్మాణం, పున: నిర్మాణం ఇతర వర్తమాన, భవిష్యత్ సమస్యల పరిష్కారం కోసం పాంచరాత్ర ఆగమాన్ని మార్గ దర్శకంగా భావించేలా చేయడమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశ్యం. ఈ కార్యక్రమంలో భాగంగా మూడు రోజులు ఉదయం 9గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు సదస్సులు నిర్వ హిస్తారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, తమిళనాడు, కర్నాటక, పాండిచ్చేరి నుండి ప్రముఖ పండితులు విచ్చేసి ప్రసంగిస్తారు. టిటిడి ధార్మిక ప్రాజెక్టుల ప్రోగ్రామ్ అధికారి రాజగోపాల్‌రావు సదస్సుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

# రేపు డయల్ యువర్ ఇఒ



**తిరుమల,నవంబర్ 29 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమలకు వచ్చిన భక్తులు తమ సలహాలు, సూచనలతోబాటు ఎదురైన ఇబ్బందులుపై నేరుగా టిటిడి ఇఒఎవి ధర్మారెడ్డితో ఫోన్‌లో మాట్లాడి తెలియజేసేందుకు వీలుగా డిసెంబర్ 1వతేదీ (రేపు)డయల్ యువర్ ఇఒ కార్యక్రమం జరగనుంది. ఉదయం 9గంటల నుండి 10గంటల వరకు తిరుమల అన్నమయ్యభవనంలో జరిగే ఈ కార్యక్రమానికి భక్తులు 0877-2263261నంబర్‌కు ఫోన్‌చేసి మాట్లాడవచ్చు.

# తిరుమలలో జోరువాన

## - వరదనీటితో కొండపై జలమయం



**తిరుమల,నవంబర్ 29ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో బుధవారం ఉదయం నుండి జోరువాన కురుస్తోంది. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు తెరపి విడచి కురిసిన వాన సాయంత్రం 5గంటల నుండి ఏకధాటిగా కురుస్తోంది. జోరు వర్షానికి తిరుమల అంతటా వరదనీటి మయంగా మారింది. జలాశయాలకు వరదనీరు చేరుతోంది. వర్షంతో వాతావరణం పూర్తిగా మారిపోయి చల్లటిగాలులు, చలిగా మారింది. భక్తులు మధ్యాహ్నం నుండి గదుల నుండి బయటకు రావాలంటే వణుకుతున్నారు. తిరుమల ఘాట్‌రోడ్లపై వర్షపునీటితో కొండచరియలు పడే ప్రమాదం ఉన్నచోట్ల అటవీశాఖ, ఇంజనీరింగ్ విభాగం అప్రమత్తంగా ఉంది.

# వెంకన్నసేవలో విద్యాధీశతీర్థస్వామి



**తిరుమల,నవంబర్ 29ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని బుధవారం ఉదయం వ్యాసరాజమఠం పీఠాధిపతి విద్యాదీశతీర్థస్వామి శిష్యులతో కలసి దర్శించు కున్నారు. తొలుత తిరుమలకు చేరుకున్న స్వామి వారికి ఆలయం మహద్వారం వద్ద టిటిడి డిప్యూటీ ఇఒ పి.హరీంధ్రనాథ్ ,ఆలయఅర్చకులు స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న స్వామి ధ్వజ స్తంభానికి మొక్కారు. మూలవిరాట్టును దర్శించుకుని కానుకలు సమర్పించారు. వేద పండితులు వేదా శీర్వచనం చేశారు. డిప్యూటీఇఒ పి.హరీంధ్రనాథ్ స్వామివారితీర్థప్రసాదాలు అందజేశారు.

# సామాజిక సాధికారత సాధించిన జగన్ - కురుపాం ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి

**కురుపాం (పార్వతీపురం మన్యం జిల్లా) నవంబరు 29 (ప్రభాతవార్త)** పాలనలో సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేసింది సీఎం జగన్ మాత్రమేనని మాజీ డిప్యూటీ సీఎం, కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీ వాణి అన్నారు. చంద్రబాబుని హామీలిచ్చి అమలు చేయని మోసగాడుగా ఆమె అభివర్ణించారు. బుధవారం కురుపాం నియోజకవర్గంలో వైసీపీ సామాజిక సాధికార బస్సు యాత్ర జరిగింది. ఈ సందర్భంగా కురుపాంలో జరిగిన బహిరంగ సభలో ఉప ముఖ్య మంత్రులు పీడిక రాజన్నదొర, బూడి ముత్యాల నాయుడు, ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, అరకు ఎంపీ గొట్టేటి మాధవి, కురుపాం, పాలకొండ, పార్వతీపురం, బొబ్బిలి ఎమ్మెల్యేలు పుష్పశ్రీ వాణి, విశ్వాసరాయి కళావతి, అలజంగి జోగారావు, శంబంగి వెంకట చిన అప్పల నాయుడు, వైసీపీ ఉత్తరాంధ్రా రీజనల్ కో-ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ముందుగా కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీ వాణి మాట్లాడుతూ పధ్నాలుగేళ్ళు సీఎంగా చేసిన చంద్రబాబు చేయలేని సామాజిక, సాధికారికతను ఈ నాలుగున్నరేళ్ళలోనే సీఎం జగన్ చేసి చూపించారన్నారు. రాష్ట్రానికి చిట్ట చివరన ఉన్న గిరిజన ప్రాంతానికి చెందిన తనను డిప్యూటీ సీఎంగా చేసిన ఘనత కూడా సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. ఎస్సీలు, ఎస్టీలు అధికంగా ఉన్న గిరిజన ప్రాంతం చంద్రబాబు హయాంలో ఎలాంటి అభివృద్ధికీ నోచుకోలేదని విమర్శించారు. జేఎన్‌టీయూ ట్రైబల్ ఇంజనీరింగ్ కళాశాల స్థాపించిన ఘనత సీఎం జగన్‌దేనని, త్వరలో ప్రభుత్వ మహిళా కళాశాలను స్థాపించబోయేది కూడా ఆయనేనని పుష్పశ్రీ వాణి స్పష్టం చేశారు. కురుపాం నియోజకవర్గంలో జగన్ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం ఇంతకు మునుపు ఎప్పుడైనా జరిగిందా అనే అంశంపై చర్చకు రాగలరా అని ఆమె ఈ సందర్భంగా ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. హామీలిచ్చి మోసం చేసిన మోసగాడు చంద్రబాబు అయితే ఇచ్చిన హామీలను అమలు చేసిన మొనగాడు జగన్ అని ఆమె కొనియాడారు. ఈ తూర్పు కనుమల్లో మరోసారి వైసీపీ జెండా విజయకేతనం ఎగురవేయడం ఖాయమని ఆమె జోస్యం చెప్పారు. ఉప ముఖ్య మంత్రులు పీడిక రాజన్నదొర, బూడి ముత్యాల నాయుడు మాట్లాడుతూ పొత్తులతో మాయగాళ్ళు వస్తున్నారని అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. చంద్రబాబు సీఎంగా ఉన్న హయాంలో జరిగిన మోసాలను గుర్తు చేసుకోవాలని ఈ సందర్భంగా హితవు పలికారు. జగన్ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమంపై చర్చకు రావాలని రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో తాము సవాల్ చేస్తున్నా గతంలో ఇచ్చిన హామీలకు దిక్కు లేదు గానీ ఇప్పుడు తగుదునమ్మా అంటూ కొత్త హామీలతో చంద్రబాబు జనంలోకి వస్తున్నారని ఆక్షేపించారు. "ఏం పిల్లడో ఎల్దం వస్తవా" అనే జానపద గేయాన్ని పాడి రాజన్నదొర సభికుల్ని ఉత్సాహపర్చారు. విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత పాలకులు గిరిజన ప్రాంతంలో అభివృద్ధిని విస్మరించారని విమర్శించారు. గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి జరిగినా, సంక్షేమం జరిగినా అది కేవలం జగన్ వల్ల మాత్రమేనని స్పష్టం చేశారు. గత ఎన్నికల్లో ఉమ్మడి విజయనగరం జిల్లాలోని తొమ్మిది అసెంబ్లీ నియోజకవర్గాల్లోను, మూడు పార్లమెంటు నియోజకవర్గాల్లోనూ వైసీపీ విజయకేతనం ఎగురవేసిందని, రాబోయే ఎన్నికల్లో కూడా ఇదే విధంగా వైసీపీని ఆదరించాలని ఆయన ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. చంద్రబాబుకి బుద్ధి వచ్చేలా వచ్చే ఎన్నికల్లో కూడా కురుపాం నియోజకవర్గం నుంచి పుష్పశ్రీ వాణిని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. విజయ నగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, అరకు ఎంపీ గొట్టేటి మాధవి, పార్వతీపురం ఎమ్మెల్యే అలజంగి జోగారావు, పార్వతీపురం వైసీపీ అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్ రాజు మాట్లాడుతూ మాట్లాడుతూ దేశంలో ఏ ఒక్కరూ సాధించలేని విజయాన్ని గత ఎన్నికల్లో సాధించిన ఒకే ఒక్కడు జగన్ మాత్రమేనని అన్నారు.

## ఘనంగా సాగిన సామాజిక బస్సు యాత్ర

# రాష్ట్ర స్థాయి పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

**రాజవొమ్మంగి, నవంబరు 29, ప్రభాతవార్త** కాకినాడలో జె.ఎన్.టి.యులో జరిగిన రాష్ట్రస్థాయి క్రియ పిల్లలు పండుగ పోటీల్లో రాజవొమ్మంగి అల్లూరి సీతారామరాజు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 60 మంది పాల్గొన్నారు. కోలాటం, పాటలు పాడుదాం, మట్టితొ బొమ్మలు, చిత్రలేఖన పోటీలు, జానపద నృత్యం, అంతర్జాలంలో అన్వేషణ, లఘుచిత్ర సమీక్ష పోటీల్లో పాల్గొని కోలాటంలో రాష్ట్ర స్థాయి తృతీయ బహు మతిని సాదించారు. 16 మంది విద్యార్థులకు బుధవారం అభినందన సభ పాఠశాలలో ప్రధానోపాద్యాయులు గోపాలకృష్ణ అద్యక్షతన జరిగింది. విద్యార్థులకు మెమొంటోలు, బహుమతులను ఇచ్చి అభినందించారు. ఈవిజయానికి కారణమైన డ్రాయింగ్ టీచరు కొండబాబును ప్రధానోపాద్యాయలు గోపాలకృష్ణ, చైర్మన్ చింతలపూడి వీరబాబు, ఉపాధ్యాయులు అభినందించారు. ఈకార్యక్రమంలో సిహెచ్.వి.వి. ఎస్.ఎన్. మూర్తి, జి.నానాజీ, ఆశాప్రెస్కిల్లా, ఎస్.అప్పారావు పాల్గొన్నారు.



# చైనాలో శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల కలకలం

## భారత్‌లో6 రాష్ట్రాలు అలర్ట్!



**న్యూఢిల్లీ,నవంబరు 29 :** చైనాలో శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల వ్యాప్తి నేపథ్యంలో..ప్రజారోగ్య సంరక్షణ, ఆసుపత్రుల సంసిద్ధతపై తక్షణమే సమీక్ష జరపాలని ఇటీవల భారత ప్రభుత్వం అన్ని రాష్ట్రాలకు సూచించింది. ఈ నేపథ్యంలోనే పలు రాష్ట్రాలు అలర్ట్ అయ్యాయి.చైనాలో గత కొంతకాలంగా చిన్నారుల్లో వ్యాపిస్తున్న శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు ప్రపంచ దేశాలను మళ్లీ కలవరపాటుకు గురిచేస్తున్నాయి. భారత ప్రభుత్వం ఇటీవల దీనిపై స్పందిస్తూ.. రాష్ట్రాలకు పలు సూచనలు చేసింది. ఈ నేపథ్యంలోనే దేశవ్యాప్తంగా ఆరు రాష్ట్రాలు అలర్ట్ అయ్యాయి. రాజస్థాన్, కర్ణాటక,గుజరాత్, ఉత్తరాఖండ్, హరియాణా, తమిళనాడు రాష్ట్రాలు తమ ఆరోగ్యవ్యవస్థలను అప్రమత్తం చేశాయి. శ్వాసకోశ సమస్యలు తలెత్తితే వాటి పరిష్కరించేందుకు సంసిద్ధంగా ఉండాలని ఆసుపత్రులు, ఆరోగ్య సిబ్బందిని ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు ఆదేశించాయి.సీజనల్ ఫ్లూ పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కర్ణాటక ఆరోగ్యశాఖ సూచించింది. సీజనల్ ఫ్లూ లక్షణాలను వివరిస్తూ ఓ అడ్వైజరీ జారీ చేసింది. తుమ్ము, దగ్గు వచ్చినప్పుడు నోటిని, ముక్కును కవర్ చేసుకోవాలని, తరచూ చేతులు శుభ్రం చేసుకోవాలని సూచించింది. రద్దీ ప్రదేశాల్లో మాస్క్‌లు ధరించాలని పేర్కొంది. పదే పదే చేతులతో ముఖాన్ని తాకవద్దని తెలిపింది.ఈ శ్వాసకోశ వ్యాధి పట్ల ప్రస్తుతానికి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాజస్థాన్ ఆరోగ్యశాఖ తమ అడ్వైజరీలో వెల్లడించింది. అయితే, ఈ ఇన్ఫెక్షన్ వ్యాప్తిని అరికట్టేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని వైద్య సిబ్బందిని ఆదేశించింది. పిడియాట్రిక్ యూనిట్లలో అన్నివసతులను అందుబాటులో ఉంచాలని సూచించింది.

ఉత్తరాఖండ్‌లోని చమేలీ, ఉత్తర్‌కాశీ, పిథోర్‌గఢ్ జిల్లాలు చైనాతో సరిహద్దును పంచుకుంటున్నాయి. దీంతో ఆయా జిల్లాల్లో పరిస్థితులను ఎప్పటి కప్పుడు సమీక్షించాలని రాష్ట్రప్రభుత్వం ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించింది. రాష్ట్రంలో శ్వాసకోశ సమస్య కేసులపై నిఘా పెట్టాలని పేర్కొంది. అసాధారణ శ్వాసకోశ సమస్యలతో ఎవరైనా ఆస్పత్రిలో చేరితే ఆ సమాచారాన్ని తక్షణమే రిపోర్ట్ చేయాలని హరియాణా ఆరోగ్యశాఖ.. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులను ఆదేశించింది. తమిళనాడు,గుజరాత్ రాష్ట్రాలు కూడా ఇదే విధమైన అడ్వైజరీలు జారీ చేశాయి. ఫ్లూ వ్యాప్తి పట్ల అప్రమత్తంగా ఉండాలని అధికారులను హెచ్చరించాయి. చైనాలో గత కొన్ని రోజులుగా నిమోనియా వ్యాప్తి తీవ్రంగా ఉంది. ముఖ్యంగా చిన్నారులో ఈ సమస్య ఎక్కువగా ఉండటంతో ప్రపంచ దేశాలు ఆందోళనకు గురవుతున్నాయి. అయితే, అవి శీతాకాలంలో వచ్చే సాధారణ శ్వాసకోశ సమస్యలే అని, ఈ కేసుల్లో కొత్త వైరస్‌లను గుర్తించలేదని చైనా చెబుతోంది. ఈ నేపథ్యంలోనే అప్రమత్తమైన కేంద్ర ప్రభుత్వం.. ఇటీవల రాష్ట్రాలకు లేఖ రాసింది.ప్రజారోగ్య సంరక్షణ, ఆస్పత్రుల సంసిద్ధతపై తక్షణమే సమీక్ష అవసరమైన ఔషధాలు, ఆక్సిజన్, యాంటీబాడీలు, పిపిఇ, టెస్టు కిట్ల వంటివి అందుబాటులో ఉండేలా చూసుకోవాలని తెలిపింది.





## తొలుత భయపడ్డాం.. కానీ నమ్మకాన్ని వీడలేదు

### ప్రధాని మోడీకి ఫోన్‌లో వివరించిన టన్నెల్ నుంచి బయటకు వచ్చిన కార్మికులు వెల్లడి

**న్యూఢిల్లీ,నవంబరు 29 :** ఉత్తరాఖండ్‌లో సొరంగం నుంచి బయటపడినకూలీలు ప్రధాని మోడీతో ఫోన్లో మాట్లాడారు. ఈ ప్రభుత్వం తమను కాపాడుతుందనే నమ్మకంతో తాము ధీమాగా ఉన్నామని ప్రధానికి వారు తెలిపారు. ఉత్తరాఖండ్‌లోని ఉత్తర్‌కాశీలో గల సిల్‌క్యారా సొరంగంలో చిక్కుకున్న 41 మంది కార్మికులను క్షేమంగా బయటకు తీసుకురావడంపై సర్వత్రా హర్షాతిరేకాలు వెల్లువెత్తుతున్నాయి. 17రోజులపాటు సొరంగంలో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని గడిపిన ఆకూలీలు.. మంగళవారంరాత్రి ఎట్టకేలకు బాహ్య ప్రపంచాన్నిచూశారు. సహాయక చర్యలు పూర్తయిన అనంతరం ప్రధాని మోడీ కూలీలందరితో ఫోన్లో మాట్లాడి వారి క్షేమసమాచారం తెలుసుకున్నారు. 'మేం సొరం గంలో చిక్కుకుపోయినా చాలాధైర్యంగా ఉన్నాం. 17 రోజులు మేమంతా కలిసిమెలసి ఉన్నాం. యోగా, మార్నింగ్ వాక్ వంటివి చేసి మాలోని స్థైరాన్ని పెంచుకున్నాం అని బీహార్‌కు చెందిన ఓ కూలీ ప్రధానితో అన్నారు. 'నవంబరు 12న సొరంగంలో పనిచేస్తుండగా ఒక్కసారిగా శిథిలాలు పడ్డాయి. అప్పుడే మేం ఇందులో చిక్కుకుపోయాయని అర్థమైంది. తొలి10-15 గంటలు చాలాకష్టంగా అనిపించింది. ఆతర్వాత అధికారులు సహాయక చర్యలు చేపట్టి మేం ఉన్నప్రాంతంవరకు ఓ గొట్టాన్ని పంపి అన్నం, పప్పు, డ్రైఫ్రూట్స్ వంటివి మాకు అందిం చారు. మేము చిక్కుకుపోయిన చోట ఓ మైక్‌ను అమర్చ దంతో మా కుటుంబ సభ్యులతోనూ మాట్లాడగలిగా..అని విశ్వజీత్ కుమార్ వర్మ అనే కార్మికుడు అన్నాడు.

**JAWAHARLAL NEHRU TECHNOLOGICAL UNIVERSITY ANANTAPUR**
ANANTHAPURAMU-515002. (A.P.) INDIA
**XIII CONVOCATION NOTIFICATION**
The Thirteenth Convocation of JNTUA, Ananthapuramu will be held in the first week of January, 2024. All UG, PG and Ph.D. candidates who are qualified for the award of degree during the Academic Year 2021-22 and 2022-23 are hereby informed to submit the applications through Online only (https://jntuaebranchpayment.in/originaldegree/) on or before 16-12-2023. For details web site: **www.jntua.ac.in** under Examinations section.
Date: 29-11-2023 **Sd/- REGISTRAR**

## పాక్ హైకోర్టులో నవాజ్‌షరీఫ్‌కు ఊరట



**ఇస్లామాబాద్, నవంబరు 29:** పాకిస్థాన్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్‌కు అవినీతి కేసుల్లో ఊరట లభించింది. పాకిస్థాన్ హైకోర్టు మాజీ ప్రధానిపై 2018లో నమోదుచేసిన రెండు అవినీతి కేసులను కొట్టివేసింది. 73 ఏళ్ల షరీఫ్ తనపై నమోదయిన కేసులపరంగా ఇస్లామాబాద్ హైకోర్టులో సవాల్ చేసారు. అవెన్‌ఫీల్డ్ ప్రాపర్టీ, అల్ అజీజియా కేసుల పరంగా పాక్ అవినీతినిరోధక శాఖ ఈ కేసులు నమోదుచేసింది. హైకోర్టు చీఫ్‌జస్టిస్ ఆమెర్ ఫరూక్, జస్టిస్ మియాన్‌గుల్ హసనల్ ఔరంగజేబ్ లతోకూడిన బెంచ్‌షరీఫ్‌పై నమోదుచేసిన ఈరెండు కేసులను కొట్టివేస్తు తీర్పుచెప్పింది. 2018 జులై నెలలోనే మాజీ ప్రధానికి ఈ కేసులపరంగా పదేళ్ల పాటు జైలుశిక్షపడింది. స్థిరాస్థి లావాదేవీల్లో అవినీతి చోటుచేసుకుందని అప్పటి ప్రభుత్వం ఆయనపై కేసులునమోదుచేసింది. అయితే ఆయన కొనుగోలుచేసిన ఆస్తులు ఆయన చెపుతున్న లెక్కలకు అందని విధంగాఉన్నాయని ప్రభుత్వ విభాగాలు వాదించాయి. అల్‌అజీజియా స్టీల్‌మిల్స్ కేసులో కూడా ఆయనకు 2018 డిసెంబరులోనే ఏడేళ్ల జైలుశిక్షపడింది. పాక్ అత్యున్నత దర్యాప్తుసంస్థ నేషనల్ అకౌంటబిలిటీ బ్యూరో నవాజ్‌షరీఫ్‌పై ఈ కేసులునమోదుచేసింది. ఈరెండు తీర్పులపైనే నవాజ్ హైకోర్టులో అప్పీలుచేసారు. 2019లో లండన్‌కు వెళ్లి షరీఫ్ ఆ తర్వాత మళ్లీ తిరిగి రాలేదు. పరారీలో ఉన్న ఆర్థిక నేరస్తుడిగా అప్పటి ప్రభుత్వం ప్రకటించింది. 2020 డిసెంబరులో ఆయన్ను పరారీలో ఉన్న నిందితుడిగా ఇస్లామాబాద్ హైకోర్టుప్రకటించింది.

## భర్త వ్యక్తిగత సమాచారం భార్యకు చెప్పాల్సిన అవసరం లేదు

### కర్ణాటక హైకోర్టు సంచలన తీర్పు

**బెంగళూరు, నవంబరు 29:** వ్యక్తిగత గోప్యత హక్కు, స్వయం ప్రతిపత్తి విషయంలో జీవిత భాగస్వామికి మినహాయింపు లేదని కర్ణాటక ఉన్నత న్యాయస్థానం తేల్చి చెప్పింది. భర్త వ్యక్తిగత వివరాలను భార్యకు తెలపాల్సిన అవసరం లేదని హైకోర్టు స్పష్టం చేసింది. వివాహ బంధంలో కొనసాగుతున్నా విడిపోయినా భాగస్వామి వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించే హక్కులేదని జస్టిస్ ఎస్.సునీల్‌దత్ యాదవ్, జస్టిస్ విజయకుమార్ ఏ పాటిల్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. ఈ మేరకు హుబ్బళ్లికి చెందిన మహిళ తన మాజీ భర్త ఆధార్ సహా వ్యక్తిగత వివరాలను కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌పై తీర్పు వెలువరించింది. హుబ్బళ్లికి చెందిన మహిళకు 2005లో వివాహం కాగా, ఓ పాప పుట్టిన తర్వాత భార్యాభర్తల మధ్య మనస్పర్థలు తలెత్తాయి. దీంతో దంపతులు విడాకులు తీసుకున్నారు. భార్యకు భరణంగా రూ.10,000, వారి పాప సంరక్షణకు అదనంగా మరో రూ.5 వేలు చెల్లించాలని సదరు భర్తను కుటుంబ న్యాయస్థానం ఆదేశించింది. అయితే తన మాజీ భర్త కోర్టు ఆదేశాలను ధిక్కరించారని, భరణాన్ని ఇవ్వడంలేదని ఆమె ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించారు. ఆయన ఆధార్ కార్డు వివరాలను ఇవ్వాలని భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థను కోరారు. ఈ మేరకు సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేయగా తాము వివరాలు ఇవ్వలేమని 2021 ఫిబ్రవరి 25న ఉడాయ్ తిరస్కరించింది. ఈ నిర్ణయంపై ఆమె హైకోర్టులో సవాల్ చేశారు. దీనిపై విచారణ చేపట్టిన సింగిల్ జడ్జి ధర్మాసనం ఆమెకు ఆధార్ వివరాలు అందచేయాలని గత ఫిబ్రవరి 8న ఆదేశించింది. అయితే సింగిల్ జడ్జి ఉత్తర్వులపై ఉడాయ్ మళ్లీ హైకోర్టు ద్విసభ్య ధర్మాసనానికి వెళ్లింది. అత్యవసర పరిస్థితుల్లో హైకోర్టు న్యాయమూర్తి ఆదేశిస్తేనే ఆధార్, ఇతర వ్యక్తిగత వివరాలను తెలియజేయాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలను ఉడాయ్ తరఫు న్యాయవాది ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం ఉడాయ్‌కు అనుకూలంగా తీర్పునిచ్చింది. అంతకుముందు ఆ మహిళ వివాహం అనేది జీవిత భాగస్వామి వ్యక్తిగత సమాచార గోప్యతను సమర్థిస్తుందని, గుర్తింపుల కలయికను సూచిస్తుందని వాదించింది. ఈసందర్భంగా సుప్రీంకోర్టు పరిశీలకుల ధర్మాసనం ప్రస్తావిస్తూ ఏదైనా బహిర్గతం చేయడానికి ముందు వారి వ్యక్తిగత హక్కును పరిగణనలోకి తీసుకోవాలని వ్యాఖ్యానించింది. ఇద్దరు భాగస్వాముల కలయిక అయిన వివాహ బంధం ఒక వ్యక్తి గోప్యతా హక్కును మరుగుపరచదు. అటువంటి వ్యక్తిగత హక్కు స్వయంప్రతిపత్తిని సెక్షన్ 33 ప్రకారం గుర్తించి, రక్షించబడుతుంది. ఆధార్ చట్టంలోని సెక్షన్ 33 ప్రకారం విధానపరమైన హక్కును వివాహం స్వయంగా తొలగించలేదు అని ధర్మాసనం స్పష్టం చేసింది.

## ఇక అమెరికాలోనే హెచ్1బి వీసా రెన్యువల్

**వాషింగ్టన్, నవంబరు 29 :** అమెరికాలో పనిచేస్తున్న భారత టెక్ నిపుణులకు అగ్రరాజ్యం గుడ్‌న్యూస్ చెప్పింది. స్వదేశాలకు వెళ్లకుండా ఎన్నారైలు తమ హెచ్-1బీ వీసాలను రెన్యువల్ చేసుకునేలా ఓపైలట్ ప్రోగ్రామ్‌ను డిసెంబరు నుంచి అందుబాటులోకి తీసుకొస్తోంది.హెచ్-1బీ వీసా పునరుద్ధరణ విధానాన్ని మరింత సరళీకరించేలా అమెరికా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.కొన్నికేటగిరీల హెచ్1బి వీసాలను దేశీయంగానే రెన్యువల్ చేసుకునేలా ఓ పైలట్ ప్రోగ్రామ్‌ను డిసెంబరులో ప్రారంభించ నుంది. మూడు నెలలపాటు ఈ ప్రోగ్రామ్ అందుబాటులో ఉంటుందని వీసా సేవల డిప్యూటీ అసిస్టెంట్ సెక్రటరీ జూలీ స్టఫ్ వెల్లడించారు. తొలుత 20వేల మందికి ఈ పైలట్ ప్రోగ్రామ్ కింద వీసా రెన్యువల్ చేయనున్నారు.'భారత్‌లో అమెరికా వీసాలకు డిమాండ్ ఎక్కువ. భారతీయ ప్రయాణికు లకు వీలైనంత త్వరగా వీసా అపాయింట్ మెంట్‌లు ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నాం. అందులో ఒకటి దేశీయ వీసా రెన్యువల్ ప్రోగ్రామ్ ప్రస్తుతానికి దీన్ని పైలట్‌గా ప్రారం భించనున్నాం. డిసెంబరు నుంచి మూడు నెలలపాటు అమెరికాలో ఉంటున్న హెచ్-1బీ వీసా దారులు.. వారి స్వదేశాలకు వెళ్లకుండానే వీసాలను రెన్యువల్ చేసుకో వచ్చు. పైలట్ ప్రోగ్రామ్ కింద తొలుత 20వేల మందికి వీసాలను ఇక్కడే పునరుద్ధ రిస్తాం. ఇందులో మెజార్టీ భాగం భారతీయులే ఉంటారు. క్రమక్రమంగా ఈ ప్రోగ్రామ్‌ను విస్తరిస్తాం అని జూలీ వెల్లడించారు.ఈ ప్రోగ్రామ్‌తో భారతీయులే అధిక ప్రయోజనం పొందుతారని తాము విశ్వసిస్తున్నట్లు అమె తెలిపారు. 'ఈ సదుపాయంతో భారతీయులు వీసా అపాయింట్ మెంట్ కోసం వారి దేశానికి వెళ్లాల్సిన అవసరం లేదు. అంతే గాక, భారత్‌లోని అమెరికా దౌత్యకార్యాలయాలు కూడా కొత్త దరఖాస్తులపై దృష్టి పెట్టొచ్చు అని జూలీ పేర్కొన్నారు. త్వరలోనే దీనిపై అధికారిక నోటీసులు జారీ చేస్తామని, ఈ వీసా రెన్యువల్‌కు ఎవరు అర్హులు? ఎలా దరఖాస్తు చేసుకోవాలి? అన్న వివరాలను వెల్లడిస్తామని అమె తెలిపారు. ప్రస్తుతానికి ఈ ప్రోగ్రామ్‌ను కేవలం హెచ్1బీ కేటగిరీ వర్క్ వీసాలకు మాత్రమే అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు స్పష్టం చేశారు. అమెరికా కంపెనీలు విదేశీ నిపుణులను నియమించుకునేందుకు హెచ్-1బీ వీసా(హెచ్1బి వీసా) అవకాశం కల్పిస్తుంది. ఈ వీసాలు వినియో గిస్తున్న వారిలో భారతీయులే అధికం. గతంలో హెచ్-1బీ వీసా కలిగినవారు తమ వీసా పునరుద్ధరణ లేదా స్టాంపింగ్ కోసం అమెరి కాను విడిచి బయటకు వెళ్లాల్సిన అవసరం ఉండేది కాదు. 2004 వరకు ఇదే విధానం అమల య్యేది. ఆ తర్వాత ఈ విధానంలో మార్పు చేశారు. హెచ్-1బీ వీసా కలిగిన వారు రెన్యువల్ కోసం తమ సొంత దేశా నికి వెళ్లాల్సి ఉంటుంది. అక్కడి యూఎస్ కాన్సులేట్ కార్యాలయాల్లో వీసా పొడిగింపు ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. అయితే, కొన్ని సార్లు ఈ స్టాంపింగ్ కోసం వీసా అపాయింట్ మెంట్‌కు నెలల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంటోంది. ఈ క్రమంలోనే అలాంటి వారికి ప్రయోజనం చేకూర్చేలా ఈ డొమెస్టిక్‌వర్క్ వీసా రెన్యువల్ ప్రోగ్రామ్‌ను అమెరికా అందుబాటులోకి తీసుకొస్తోంది. ఇదిలా ఉండగా.. అమెరికాలో ఉన్నత విద్యకోసం వెళ్లేవారిలో భారతీయుల సంఖ్య ఏటా పెరుగుతోంది. గతేడాది రికార్డు స్థాయిలో 1,40,000 పైగా మందికి అమెరికా విద్యార్థి వీసాలు జారీ చేసినట్లు జూలీ వెల్లడించారు. ఈ ఏడాదిలో ఈ సంఖ్య మరింత పెరగ నున్నట్లు తెలిపారు. ఇక, భారతీయులకు వీసా అపాయింట్‌మెంట్ వెయిటింగ్ సమయాన్ని కూడా తగ్గించేందుకు పలు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య శాఖ
నెం. 17/2023-24/ఎ.ఇ/ **ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు** తేది: 23.11.2023
విజయనగరం జిల్లాలో గల నెల్లిమర్ల మండల పరిధిలో ఒక్క గ్రామానికి ఇంటింటి కుళాయి ద్వారా త్రాగునీటి సదుపాయం కల్పించు పనులు చేయుటకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. అంచనా విలువ : రూ.15.00 లక్షలు. టెండరు డాక్యుమెంట్ లభించు తేది: 01.12.2023, సా.5గం. నుండి. వివరాలు : www.tender.apeprocurement.gov.in. ఫోన్ : 949-274-7574.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, గ్రా.నీ.స & పారిశుధ్య విభాగం, విజయనగరం.
DIPR.No. 11820/CL/Advt/1/1/2022-23 తేది: 29.11.2023

**E-Auction Sale Notice under IBC, 2016**
Sale Notice under IBC, 2016
**Saradambika Power Plant Private Limited** (in Liquidation), CIN U40100AP2004PTC050048
**Regd. Off (as per MCA records):** Plot No. 15, Radha Krishna Nagar Colony, Near Konna Street, Opp. PSNMH School, Srikakulam, AP 532001 IN.
**Liquidator's Office:** Gomed, 915, Khare Town, Dharampeth, Nagpur - 440010 MS IN
**Contact Person: Sachin Mishra, Mobile No. 9175516744, Date of e-auction: 30th Dec, 2023**

Sale of assets of **Saradambika Power Plant Private Limited (in Liquidation)** forming part of Liquidation Estate by the liquidator appointed by the Hon'ble National Company Law Tribunal, Amaravati Bench vide order dated **03.02.2023** in **C.P. (IB)–4/7/AMR/2021**. The sale will be done by the undersigned through the e-auction platform https://www.eauctions.co.in/ of Linkstar Infosys Private Limited.

| Description | Date and Time of E- Auction | Reserve Price (INR) | Submission of EMD Amount | Bid Incremental Value |
|---|---|---|---|---|
| Sale of Saradambika Power Plant Private Limited - in Liquidation, as a Going Concern | 30-12-2023 (11.30 A.M. to 12.30 P.M.) with an unlimited extension of 5 min each. | ₹7,58,00,000/- | ₹37,90,000/- on or before 28-12-2023 | ₹10,00,000/- |

1. Date of Inspection: **30th Nov, 2023 to 25th Dec, 2023** (from 10.00 A.M. to 5.00 P.M.) with prior intimation to the Liquidator. **EMD Submission last date: 28th Dec, 2023.**
2. EMD shall be deposited on or before **28th Dec, 2023** through **Demand Draft/ NEFT/RTGS/Cheque** in the below- mentioned Bank account: **Account Number:** 42141314458, **Beneficiary Name:** SARADAMBIKA POWER PLANT PRIVTE LIMITED IN LIQUIDATION, **IFSC Code:** SBIN0004872 **Bank Name:** State Bank of India Branch: Dharampeth Branch, Nagpur.
3. Detailed terms and conditions are available in the e-auction process document which will be uploaded on the e-auction agency's website on **30th Nov, 2023.**
4. **Last date for submission of Expression of Interest - 15th Dec, 2023.**
5. Declaration of Qualified Bidders- **16th Dec, 2023.**
6. Preference will be given to the successful bidders based on the objective of maximizing the value of assets. In the event of secure successful bids in the auction, the Liquidator's decision shall be final, taking into account the aforementioned objectives of the Insolvency and Bankruptcy Code 2016.
7. This Sale Notice **shall be read in conjunction with the complete E-Auction Process Document** containing details of the assets, online e-auction bid form, declaration and undertaking forms, general terms and conditions of the e-auction Sale, which is available on the website: https://www.eauctions.co.in/.

You may please contact **Mr. Sachin Mishra Mobile No. 9175516744 and Email ID: admin@eauctions.co.in** for any support and assistance if required. **Charudutt Marathe**
**Liquidator Saradambika Power Plant Private Limited (in Liquidation)**
**IBBI Registration No.:** IBBI/IPA-001/IP-P00350/2017-18/10651.
Date: 29-11-2023 **Address:** Gomed, 915, Khare Town, Dharampeth, Nagpur - 440010 MS IN
Place: Nagpur **Email ID:** liquidator.saradambika@gmail.com, charuduttm@angelpro.co.in

## బఫెట్ హాత్‌వే గ్రూప్ వైస్‌ఛైర్మన్ కన్నుమూత



**వాషింగ్టన్, నవంబరు29:** స్టాక్ గురు వారెన్ బఫెట్ ఆర్థికవృద్ధికి విశేష కృషిచేసిన ఇన్వెస్ట్‌మెంట్ సలహాదారు, బఫెట్‌కు కుడిభుజంగా నిలిచిన చార్లీ ముంగర్ 99వ ఏట కన్నుమైసారు. వారెన్ బఫెట్‌కు చెందిన బెర్క్‌షైర్ హాత్‌వే ఇన్వెస్ట్‌మెంట్ పవర్‌హౌస్‌ను దశదిశలా విస్తరింప చేయడంలో ఆయన విశేషకృషిచేసారు. కాలిఫోర్నియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారని చెపుతున్నారు. మరో నెల రోజుల్లో ఆయన వందవ పుట్టినరోజును జరుపుకోనున్నారు. చార్లీ భాగ స్వామ్యం లేకుండా బెర్క్‌షైర్ హాత్‌వే ఇంతటి భారీ వృద్ధిని సాధించ గలిగేది కాదని బఫెట్ పేరొనకన్నారు. ఆయన మేధోసంపత్తి, భాగ స్వామ్యం లేకుండా హాత్‌వే నేటి స్థాయికి చేరుకునేది కాదని బఫెట్ తన సంతాపసందేశంలో పేర్కొన్నారు. ఈ ప్రముఖ ఇన్వెస్టర్ తన వాటాదారు లకు పంపిన వార్షిక సమావేశం లేఖల్లో కూడా ముంగర్‌కు సంతాప సందేశం పంపించారు. బఫెట్‌గ్రూప్‌లోని బోర్డు సభ్యునిగా వ్యవహరించిన ముంగర్ ఇన్వెస్ట్‌మెంట్, బిజినెస్ నిర్ణయాల్లో బఫెట్‌కు ఎంతో సాయం అందించారు. ఐదుదశాబ్దాలపాటు ఆయన నిర్విఘ్నంగా సేవలు అందించిన ముంగర్ బెర్క్‌షైర్ హాత్‌వేకు సుదీర్ఘకాలం వైస్‌ఛైర్మన్‌గా కూడా పనిచేసారు. కీలకంగా వ్యవహరించిన ముంగర్ ఇప్పటికీ తెరవెనుక ఉండేందుకే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చేవారు. కంపెనీ గణనీయమైన విజ యాలవెనుక తాను ఉన్నట్లు కూడా ఎక్కడా చెప్పుకునేవారు కాదు. అయితే వారెన్ బఫెట్‌మాత్రం ముంగర్‌దే ఈ విజయం అని ప్రతిచోటా చెపుతుండేవారు. చార్లీ ముంగర్ తనకు బిజినెస్ విలువలపై ఎంతో నేర్పించారని బఫెట్ పేర్కొంటూ ఉండేవారు. తొలినాళ్లలో అత్యంత చౌకగా లభించే షేర్లను కొనుగోలుచేసి,మార్కెట్ షేర్లు రిటర్నులు పెరిగే సమయంలో వాటిని విక్రయించి మరో కంపెనీలో పెట్టుబడులు పెడుతుం డేవారు. ముంగడర్ బఫెట్‌లు ఇద్దరూ బర్క్‌షైర్ హాత్‌వే షేర్లను 1962లో ఏడు ఎనిమిది డాలర్లకు మించకుండా కొనుగోలుచేసారు. 1965లో న్యూ ఇంగ్లండ్ టెక్స్ టైల్ మిల్ పూర్తిగా వీరి అధీనం లోకి వచ్చింది. రానురాను బెర్క్‌షైర్‌ను వీరిద్దేరే తీర్చిదిద్దారు. జీకో ఇన్సూరెన్స్, బిఎన్‌ఎస్‌ఎఫ్ రైల్‌రోడ్ వంటి కంపెనీలను కొనుగోలుచేసిన ఈ ఇన్వెస్టర్ జోడీ ఆపిల్, కోకోకోలా వంటి కంపెనీల్లోకూడా భారీపెట్టుబడులు పెట్టేవారు. ప్రస్తుతం బర్క్‌షైర్ హాత్‌వే షేర్లు 5,46,869 డాలర్లకు పెరిగాయి. ముంగర్ మిచిగాన్ వర్సిటీనుంచి గణితంతో పటభద్రుడయ్యారు. రెండో ప్రపంచ యుద్ధంలో ఆర్మీ ఎయిర్‌కార్ప్స్‌కు పనిచేయడం కోసం ఆయన కళాశాల విద్యను వదిలేసారు. ఆ తర్వాత హార్వార్డ్ వరిసటీనుంచి 1948 లో లాడిగ్రీ పొందారు. అయితే ఆయన అండర్‌గ్రాడ్యుయేట్‌డిగ్రీని పూర్తి చేయకపోయినా హార్వర్డ్ లాడిగ్రీనిసాధించారు. అమెరికా సంప న్నుల్లో ఒకరిగా మారిన ముంగర్ రెండొందలకోట్ల డాలర్ల సంపదను సృష్టిం చారు. 2010లో ఆయన భార్య చనిపోయిన తర్వాత తనకున్న ఎనిమిది మంది పిల్లలకు బెర్క్‌షైర్ స్టాక్స్‌ను సమానంగా పంపకంచేసారు. గుడ్‌సామరిటన్ హాస్పిటల్, ప్రైవేట్ హార్వర్డ్ వెస్ట్‌లేక్ స్కూల్, కాస్ట్‌కో హోల్‌సేల్ కార్ప్ వంటి కంపెనీలకు బోర్డు డైరెక్టర్‌గా పనిచేసారు. అలాగే డైయిలీ జర్నల్ కార్ప్‌కు కూడా కొన్నేళ్లపాటు బోర్డు సభ్యునిగా పనిచేసారు.

BAJAJ FINSERV

**బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన**
**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**
**రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్డి, పూణె - 411035**

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యూవెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యూవెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే ఐడీ కార్డ్/పాన్ (PAN) కార్డ్‌ను తీసుకురావాలి.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యూవెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(13-12-23): అక్కయ్యపాలెం జిఐ; PI90GOL5715161. అమలాపురం మైన్ రోడ్ జీఎల్; P5T2GOL5581496, 5618473, 5644116, 5721281, 5732404, 5732814. అనకపల్లి భార్గవి ప్లాజా జీఎల్; P570GOL5579913, 5713641, 5746701. అనంత్‌పూర్; P567GOL5755455. భీమవరం భీమవరం జీఎల్; P519GOL5600208, 5705728. చీరాల సంత బజార్ I; P6R9GOL5660364, 5704493, 5733453, 5733317. దాబాగార్డెన్స్ జీఎల్; PI55GOL5629436. ద్వారకానగర్ జీఎల్; PI52GOL5704774, 5754650. (14-12-23) గుడివాడ; P563GOL5653706, 5721480, 5743388, 5752649, 5753715, 5764681. గాజువార్; P5N7GOL5612479, 5746950. గుంటూర్ అరుండేల్ పేట్ జీఎల్; P443GOL5775392, 5793582. హెచ్‌బీ కాలోనీ జీఎల్; PI58GOL5683009. హిందూపూర్ లక్ష్మి ఎన్‌క్లేవ్ జీఎల్; P4J6GOL5803629, 5803742, 5803841. జంగారెడ్డిగూడెం ఏలూరు మైన్ రోడ్ జీఎల్; PU29GOL5592550, 5601935, 5713955, 5730734, 5747109. (15-12-23) కాకినాడ జగన్నాయిక్‌పూర్ జీఎల్; P469GOL5599123, 5715215, 5715019, 5714729, 5732367, 5753375, 5782086. కంచర పాలెం జీఎల్; PI54GOL5609980, 5716685, 5745729, 5803825. కొత్తపేట గుంటూర్; P73FGOL5683076, 5713475, 5715084. కూర్మన్నపాలెం జీఎల్; PI57GOL5608085, 5608143, 5608095, 5608053, 5684800, 5704792, 5723198, 5720583, 5746699, 5761686, 5763325, 5771191, 5789684, 5792997. కర్నూల్ గాంధీ నగర్ జీఎల్; P482GOL5775782, 5772049. మదనపల్లె; P6Q8GOL5755351, 5761989. మధురవాడ జీఎల్; PI93GOL5634590, 5780730, 5780878. (16-12-23): మధురవాడ జీఎల్; PW03GOL5762953. నంద్యాల శ్రీనివాస్ నగర్ జీఎల్; P4J5GOL5682557, 5801540. నరసారావుపేట అరుండేల్ పేట్ జీఎల్; P6W7GOL5610827, 5610876, 5634110, 5692523, 5802946. నెల్లూరు జిఐ; P19IGOL5599909, 5599766, 5619070, 5670456, 5670602, 5670527, 5670238, 5691670, 5716789, 5720665, 5742698, 5748323, 5748275. కొత్త గాజువాక జీఎల్; PI53GOL5584710, 5584567, 5590107, 5611101, 5611027, 5645401, 5681885, 5681922, 5692705, 5697252, 5714473, 5714722, 5724482, 5724396, 5733307, 5733155. పాత గాజువాక జీఎల్; PB47GOL5598463, 5629965, 5733637, 5762741, 5762884, 5774357, 5785167, 5793706. (18-12-23) ఒంగోలె కర్నూల్ రోడ్ జీఎల్; P564GOL5608086, 5753618, 5755373. పెద్దవాల్తైర్ జీఎల్; PI56GOL5593362, 5644109, 5668046. పెందుర్తి జీఎల్; PI92GOL5581638, 5582779, 5599926, 5652872, 5652663, 5652570, 5659347, 5662853, 5705621, 5705454, 5735354, 5735396, 5731277, 5745982, 5766311, 5789608, 5805224. రైల్వే కోడూరు నేతాజీ రోడ్ జీఎల్; PW04GOL5609728, 5643200, 5773177, 5784686, 5785319. రాజమండ్రి దేవీ చౌక్ జీఎల్; P467GOL5579448, 5580207, 5598848, 5598921, 5608999, 5611090, 5628062, 5722943, 5720426, 5762046, 5791406. రవీంద్ర నగర్ జీఎల్; PI95GOL5621008, 5659482, 5682435, 5691748. రాయచోటి బంగ్లో రోడ్ జీఎల్; P6Y3GOL5583800, 5583964, 5659815, 5774917, 5772529, 5789860. (19-12-23) మర్రిపాలెం జీఎల్; PI94GOL5628888, 5695119, 5715473. నెల్లూర్ స్టోన్‌హౌస్‌పేట్ జీఎల్; PXB4SGL5748426. తిరుపతి తిలక్ రోడ్ జీఎల్; PMB9SGL5715461. విజయవాడ లాబ్బీపేట్ జీఎల్; P409GOL5637523, 5642873, 5660925, 5661218, 5660988, 5661265, 5694716, 5732783. విజయవాడ వన్ టౌన్ జీఎల్; PMB3SGL5635765, 5645969, 5730465, 5773780. వైజాగ్; P408GOL5600325, 5600475, 5600118, 5600601, 5619893, 5618299, 5618231, 5628091, 5628466, 5628184, 5636848, 5636647, 5636342, 5636390, 5642777, 5652493, 5671559, 5693204, 5705044, 5704939, 5704796, 5704679, 5712404, 5712537, 5731576, 5766718, 5771005. వైజాగ్ గోపాలపట్నం జీఎల్; PB91GOL5599060, 5622451, 5620856, 5622141, 5621995, 5620202, 5622272, 5622813, 5681904, 5695379, 5695468, 5702315, 5782967, 5782609, 5781513, 5785543, 5780592, 5782943, 5782466. విజయనగరం ఏ జీ రోడ్ జీఎల్; P470GOL5622807, 5662962, 5683405, 5712662, 5754598, 5754711, 5766377, 5766467, 5771584, 5771279, 5782898, 5782152, 5789881, 5792696, 5802553, 5803296, 5803890. (20-12-23): కాసిబుగ్గ కేటీ రోడ్ జీఎల్; P6X9GOL5652955. నెల్లూర్; P468GOL5602003, 5652411, 5660051, 5703915, 5712124, 5747097, 5761453, 5761554. శ్రీకాకుళం రామ లక్ష్మణ జీఎల్; P525GOL5594117, 5752574, 5773761. శ్రీకాళహస్తి మైన్ రోడ్ I; PX96GOL5712995, 5775527. శృంగవరపు కోట కప్పు వీధి జీఎల్; P25WGOL5723765, 5785652, 5785533, 5785321. శృంగవరపు కోట కప్పు వీధి జీఎల్; PT47GOL5581357, 5650690, 5802811. తాడిపత్రి కృష్ణ పురం జీఎల్; P6F5GOL5784397. తణుకు; P6I4GOL5590478. తెనాలి; P5L0GOL5683613, 5764326. తిరుపతి; P442GOL5579454, 5792601, 5790638. తిరుపతి బైరాగి పట్టెడ జీఎల్; PMB8SGL5600906, 5714171. తిరుపతి ఆర్‌సీ రోడ్ జీఎల్; PNB2SGL5610973. తుని సినిమా రోడ్ జీఎల్; P6I3GOL5628559, 5773409. విజయవాడ అజీత్ సింహ నగర్ జీఎల్; PLB9GOL5610503, 5629181, 5630038, 5650827, 5650932, 5791395, 5803240. విజయవాడ భవానీపురం జీఎల్; PMB1SGL5573792, 5637369, 5682285, 5742757. విజయవాడ గవర్నర్‌పేట్ జీఎల్; PMB7SGL5723954. విజయవాడ ఇబ్రాహింపట్నం జీఎల్; PMB6SGL5594496, 5642617, 5753020. విజయవాడ రామవరపాడు జీఎల్; PMB5SGL5784047.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

## ప్రజల్లోకి వెళ్దాం -లోకేష్ పాదయాత్రను జయప్రదం చేద్దాం...

### రాష్ట్ర మహిళా నేత వంగలపూడి అనిత



నక్కపల్లి, నవంబర్ 29, ప్రభాతవార్త

బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ అనే కార్యక్రమంలో భాగంగా పాయకరావుపేట నియోజకవర్గంలో ప్రజల వద్దకు పెద్ద ఎత్తున వెళ్లేందుకు అందరూ సిద్ధం అవుదామని టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, పొలిట్ బ్యూరో సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే, నియోజక వర్గ ఇన్చార్జ్ వంగలపూడి అనిత అన్నారు. బుధవారం ఆమె నివాసంలో నియోజకవర్గ ముఖ్య నాయకుల తో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనితమ్మ మాట్లాడుతూ బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ అనే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని, అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి కుటుంబానికి చేకూరే లబ్ధిని వివరించాలని ప్రతి కుటుంబాన్ని కార్యకర్తలు అందరూ కలిసి సందర్శించాలని ఆమె కోరారు. పాయకరావుపేట నియోజకవర్గంలో యువగళం పాదయాత్ర డిసెంబర్ మొదటి వారంలో లోకేష్ బాబు మన ప్రాంతానికి రామన్నరని ఆ కార్యక్రమాన్ని ప్రతి ఒక్క కార్యకర్త జయప్రదం చేయాలని కోరారు. పాదయాత్రలో ప్రతి గ్రామం నుండి పెద్దఎత్తున కార్యకర్తలు కదలిరావాలని పిలుపునిచ్చారు. అందుకే ఇప్పటి నుంచే ప్రతి ఒక్కరు గ్రామాల వారీగా సిద్ధం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాశినాయుడు పార్టీ రాష్ట్ర నాయకులు వి వినోద్ రాజు పార్టీ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, పెదిరెడ్డి చిట్టిబాబు, కురందాసు నూకరాజు, గింజల లక్ష్మణరావు, కొప్పిశెట్టి బుజ్జి తుంపాల నాగేశ్వరరావు, గుర్రం రామకృష్ణ, కందుల వెంకటేశ్వరరావు, అయినంపూడి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న మహానుభావుడు డా.హేమ నాయక్

### కూడా రాజారావు కుటుంబానికి పదివేల ఆర్థిక సహాయం -బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి చేతుల మీదుగా సహాయం అందించిన నాయక్

పాడేరు,నవంబర్29, ప్రభాతవార్త



గతంలో అనారోగ్య సమస్యతో మృతి చెందిన కుమ్మరి పుట్టు వాసి కూడా రాజారావు, సతీమణి కూడా దేవామణి కి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి మానవత్వం డాక్టర్ హేమ నాయక్ చాటుకున్నారు. ఇందుకు సంబం ధించిన వివరాల్లోకి వెళితే గత తొమ్మిది నెల వ్యవధిలో తీవ్ర అనారోగ్యానికి గుర్తై మంచం పట్టి మృతిచెందిన కూడా రాజారావు పాడేరు మండలానికి చెందిన కుమ్మరి పుట్టు వాసి అయితే బిజెపి పార్టీ బూత్ లెవెల్ జిల్లా స్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా పాడేరు విచ్చేసిన ఆంధ్ర రాష్ట్ర బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి చేతుల మీదుగా ఈ మధ్యకాలంలోనే బిజెపి పార్టీకి విధేయులు అయిన డాక్టర్ హేమా నాయక్ కూడా రాజారావు కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి మానవత్వం చాటుకున్నారు. డాక్టర్గా ఎంతోమంది ప్రాణాలు కాపాడడమే కాకుండా రాజకీయాల్లో అడుగుపెట్టి మృతి చెందిన కుటుంబాలకు మనోధైర్యం ఇస్తూ తమ కుటుంబానికి బిజెపి పార్టీతోపాటు మేమంతా అండదండలుగా ఉంటామని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో పాంగి రాజారావు పాల్గొన్నారు.

## ప్లాటెడ్ ఫ్యాకెరీ కాంప్లెక్సుకు ముఖ్యమంత్రి శంకుస్థాపన

### వర్చువల్ విధానంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున

విశాఖసిటీ,నవంబర్ 29, ప్రభాతవార్త



క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో భాగంగా రూ.7.57 కోట్ల వ్యయంతో పెదగంట్యాడ ఇండస్ట్రీయల్ ఎస్టేట్ పరిధిలో నిర్మించనున్న ఎఫ్ఎఫ్సికు రాష్ట్రముఖ్యమంత్రి వైస్ జగన్ మోహన్రెడ్డి శంకుస్థాపన చేశారు. రాష్ట్రంలో పలు పరిశ్రమల ప్రారంభోత్సవం శంకుస్థాపన సందర్భం గా తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి బుధ వారం ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరిగింది.రూ 7.57 కోట్లు వ్యయంతో 1.220ఎకరాల స్థలంలో నిర్మించనున్న ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్సు కు ఇప్పటికే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అనుమతులు మంజూరు అయ్యారు, క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో భాగంగా నిర్మించే సంబంధిత ప్రాజెక్టుకు కేంద్రం 70 శాతం రాష్ట్ర ప్రభుత్వం 30శాతం వ్యయం సమకూర్చనున్నాయి.

## అంగన్వాడీ మౌళిక సౌకర్యాలకు కమిటీలు కీలకం : కో-ఆర్డినేటర్ సంధ్యారాణి



రాజవొమ్మంగి, నవంబరు 29, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి ఐసిడియస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద సిడిపిఓ యల్.దేవమణి అధ్యక్షతన అంగన్వాడీ కేంద్రాల మౌళిక సౌకర్యాల కల్పనకు ఏర్పాటయిన తల్లుల కమిటీకి శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా రంపచోడవరం సిడిపిఓ, డివిజన్ కోఆర్డినేటర్ సంధ్యారాణి మాట్లాడుతూ రాజవొమ్మంగి ఐసిడియస్ ప్రాజెక్టు కార్యాలయం పరిధిలో 61 సొంత భవనాలు, నాలుగు ఉచిత అద్దె భవనాలు ఉన్నాయన్నారు. నాడు నేడు పథకంలో ఈభవనాలల్లో మరుగుదొడ్లు, త్రాగునీరు, విద్యుత్, పెయింటింగ్కు రూ.67,83,015లు నిధులు మంజూరు అయ్యాయన్నారు. ఈనిధులు వినియోగానికి అంగన్వడీ కార్యకర్త, సూపర్వైజర్, సమీప పాఠశాల ప్రధానోపాద్యాయులు, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్, 5సం.లోపు వయస్సుగల తల్లులుతో కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. 65 భవనాల్లో మరుగుదొడ్లుకు రూ.19,80,000లు, త్రాగునీరు సౌకర్యానికి రూ.32,66,250లు, విద్యుత్కు రూ.7,31,765లు, పెయింటింగ్కు రూ.8,05,000లు కలిపి 67, 83, 015లు నిధులు ఖర్చు చేయాల్సి ఉందన్నారు. సమావేశాలు, బ్యాంకుల్లో నగదు డ్రా చేసే సందర్భాల్లో కమిటీలు కీలకంగా వ్యవహరించాలని సంధ్యారాణి వివరించారు. సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు చేసే విధులను ఏఇ యాళ్ళ వీరభద్రరావు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు, కోఆర్డినేటర్ సంధ్యారాణి, సిడిపిఓ యల్.దేవమణి, ఏఇ యాళ్ళ వీరభద్రరావు, యంఇఓ.2 తూము సూరయ్యరెడ్డి, సూపర్వైజర్లు అరుణలత, నాగజయలక్ష్మి, అమ్మాజీ, అమ్మిరాజు, యుడిసి సత్యకుమారి, చక్రవేణి, సచివాలయాల ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, తల్లులు, అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

## వ్యాసెక్టమీ అపోహలు వద్దంటూ ర్యాలీ

రాజవొమ్మంగి, నవంబరు 29, ప్రభాతవార్త




అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి, జెడ్డంగి గ్రామాల్లో బుధవారం వ్యాసెక్టమీ ఆపరేషన్పై అపోహలు వద్ధంటూ ర్యాలీలు జరిగాయి. రాజవొమ్మంగిలో అల్లూరి జంక్షన్, గా.దీబొమ్మసెంటర్, శివాలయం వీధి, బిసి కాలనీల్లో ర్యాలీ పిహెచ్సి వైద్యులు డా.ఉషశ్రీ, డా.నాగార్జున ఆద్వర్యంలో జరిగింది. కుట్టు, కోత లేని కుటుంబ నియంత్రణ ఆపరేషన్లో మగవాళ్ళుకు (వ్యాసెక్టమీ) భాద్యత ఉందన్నారు. ట్యూబెక్టమీ కన్న వ్యాసెక్టమీ మిన్న అంటూ నినాదాలు చేసారు. దోమలు నియంత్రణ ప్రతీ భాద్యతగా వ్యవహరిస్తే చాలా వ్యాధులు నివారణ జరుగుతుందని సబ్యూనిట్ ఆఫీసరు చీడిపల్లి ప్రసాద్ తెలిపారు. ఈకార్యక్రమంలో డా.ఉషశ్రీ, డా.సుష్మ, చీడిపల్లి ప్రసాద్, హెల్త్అసిస్టెంట్లు నానిబాబు, లక్ష్మయ్య, సిహెచ్ఓ, వైద్యసిబ్బంది, ఆశవర్కర్లు పాల్గొన్నారు. జెడ్డంగిలో డా.నాగార్జున, హెల్త్ఎడ్యుకేటర్ సుధాకర్, బి.వి.రమణ, యంజనాగేశ్వరరరెడ్డి, కె.శ్యామూల్, టి.రమణ, టి.రమణ, నూకాలమ్మ, ఆశవర్కర్లు పాల్గొన్నారు.ఎబికాలనీ గ్రామంలో దోమల నివారణ కొరకు ఆయిల్ బాల్స్ బావిలో వేయడం జరిగింది. ఈకార్యక్రమంలో సోమరాజురెడ్డి, కంచెం శ్యామూల్, యం.నాగేశ్వరరెడ్డి, ఆశవర్కరు జమున పాల్గొన్నారు.

## శీతాకాలం వివాహాల కోసం ప్రత్యేక సేకరణ

ఆరిలోవ, నవంబర్ 29, ప్రభాతవార్త

వివాహం అనేది మరపురాని ఘట్టమని యువతి యువకులు ఉవ్విళ్లూరుతుంటారని ఈ అద్భుతమైన క్షణాలను అపురూపంగా మలుచుకునేందుకు పీజీఐ ప్లాటినం లవ్ బ్యాండ్లు సిద్దంగా ఉన్నాయని మీడియా ప్రతినిధి తెలిపారు. ఈ శీతాకాలం వివాహాల కోసం ప్రత్యేక సేకరణ కలదని, పిజిఐ ఇండియా ద్వారా ప్లాటినం డేస్ ఆఫ్ లవ్ భారతదేశంలోని ప్రముఖ జ్యువెలరీ రిటైల్ స్టోర్ లలో అందుబాటులో ఉన్నాయని అద్భుతంగా రూపొందించిన ప్లాటినం బ్యాండ్ల క్యూ రేటెడ్ ఎంపిక అందిస్తుందని తెలిపారు.

## బాధిత కుటుంబానికి వైఎస్సార్ బీమా అందజేత



ఆరిలోవ, నవంబర్ 29, ప్రభాతవార్త

స్థానిక 10వ వార్డు ఇందిరా నగర్లో నివాసముంటున్న మన్యాల అప్పల రాజు(39) రెండు రోజులు క్రితం అడవివరం వద్ద రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. మృతిచెందిన అప్పల రాజు కుటుంబానికి వైఎస్సార్ బీమా క్రింద తక్షణ సహాయం నిమిత్తం 10వేల రూపాయలు మాజీ కార్పొరేటర్, వార్డు ఇంచార్జ జగుపిల్ల అప్పలరాజు చేతులు మీదుగా అందజేశారు. తదుపరి నగదును నామిని అయిన మృతుడు భార్య మన్యాల రామలక్ష్మి అకౌంటుకు చేరుతాయని తెలిపారు. జగుపిల్లతో పాటు వెల్ఫేర్ సెక్రటరీ అనిమిరెడ్డి రమణ, 22వ సచివాలయ కన్వీనర్లు కో సంపత్, కనకాల కృష్ణ, ఎస్ రత్తయ్య, మైఖేల్ శ్రీను పాల్గొన్నారు.

## పాడేరు మెడికల్ కాలేజీ నిర్మాణాన్ని పరిశీలించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి



పాడేరు,నవంబర్29,ప్రభాతవార్త

భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి నిర్మాణంలో ఉన్న పాడేరు మెడికల్ కాలేజీ ని పరిశీలించారు.బుధవారం పాడేరు పర్యటనలో భాగంగా పాడేరు మెడికల్ కాలేజీ నిర్మాణ పనులను పరిశీంచడానికి వెళ్లారు,దీంతో రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరికి నిర్మాణపనులపై అక్కడ ఉన్న ఇంజనీరింగ్ అధికారులు వివరించారు. మాజీ ఎంపి కొత్తపల్లి గీత,బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## క్రాఫ్ట్స్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో వసంతం - 2023

ఆరిలోవ, నవంబర్ 29, ప్రభాతవార్త



క్రాఫ్ట్స్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో వసంతం - 2023 పేరిట సాగర తీర ప్రాంతం హోటల్ గ్రీన్ పార్కులో 2023 డిసెంబర్ 1,2 తేదీలలో ఉదయం 10.30 నుంచి రాత్రి 8 గంటల వరకు రెండు రోజులు పాటు హస్తకళలు, చేనేతలు యొక్క అద్భుతమైన సహాజత్వాన్ని ప్రతిబించించు కళాత్మకమైన ప్రదర్శనను నిర్వహిస్తున్నామని విలేఖర్ల సమావేశంలో నిర్వాహకులు తెలిపారు. కళలు, సంస్కృతి పట్ల ఆసక్తికలిగిన వారికి ఈ ప్రదర్శన ఆనందానుభూతిని కలిగిస్తుందని, ఆద్భుతమైప హస్తకళలు, కుట్లు, అల్లికలు సంరక్షణ సేకరణలో పేరొందిన క్రాఫ్ట్స్ కౌన్సిల్ ఆప్ ఆంధ్రప్రదేశ్ వారు ఈ వసంతం ప్రదర్శనను అందిస్తున్నారన్నారు. ఈ ప్రదర్శనలో సందర్శకుల విభిన్న అభిరుచులకు అనుగుణమైన అల్లికలు, నేత శైలులు తో రూపొందిన ఉత్పత్తులు ఉంటాయని, అదే విధంగా టెర్రకోట మట్టితో తయారు చేసిన మట్టి పాత్రలు, కళాత్మకమైన గృహాలంకరణ సామగ్రి ప్రత్యేక ఆకర్షణగా సందర్శకులను ఆశ్చర్యపరుస్తాయని నిర్వాహకులు తెలిపారు. ఆధునికతను ప్రతిబింబించు దిశగా వసంతం - 2023 స్త్రీ, పురుషులు ఇరువురుకి అవసరమైన సమకాలీన ఆధునిక వస్త్ర ప్రపంచాన్ని ముందుకు తెస్తుందని తెలిపారు. అమ్మాజీ, రేణుకా రాణి, వాణి, నళిని, సూర్య, శిరిష, జయ, గీత పాల్గొన్నారు.



**బ్యాంక్ ఆఫ్ బరోడ ప్రతి సంవత్సరం 16 నుంచి 30 నవంబర్ వరకు రైతు పక్షత్సవాలు జరుపుకుంటుందని ఇందులో భాగంగా ఈ సంవత్సరం శ్రీకాకుళం జిల్లాలో రైతు పక్షోత్సవాలు జరుపుకోవడం జరిగిందని ఈ కార్యక్రమంలో రైతులను తెలిపారు.**

## జిల్లాలో జగనన్న గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి

### డిసెంబర్ ఒకటో తేదీ నుండి జనవరి 31వ తేదీ వరకు మెగా కంప్లిషన్ డ్రైవ్ -హౌసింగ్ స్పెషల్ సెక్రటరీ బి.ఎం.దివాస్

విశాఖసిటీ,నవంబర్ 29, ప్రభాతవార్త

నవరత్నాలు పేదలందరికీ ఇళ్ళు పథకంలో భాగంగా జిల్లాలో జగనన్న ఇళ్ల నిర్మాణ ప్రగతిని వేగవంతం చేయాలని హౌసింగ్ స్పెషల్ సెక్రెటరీ బి.ఎం.దివాస్ అధికారులను ఆదేశించారు. జగనన్న ఇళ్ల నిర్మాణ ప్రగతి తీరుపై హౌసింగ్ జివిఎంసి, వి.ఎం.ఆర్డిఎ, ఆర్ డబ్ల్యూ ఎస్, ఈపీడీసీఎల్. నిర్మాణ ఏజెన్సీలు, ఇతర సంబంధిత శాఖల అధికారులతో బుధవారం వి.ఎంఆర్.డి ఎ సమావేశపు మందిరంలో ఆయన సమీక్షించారు. హౌసింగ్ స్పెషల్ సెక్రెటరీ బి.ఎం.దివాస్ మాట్లాడుతూ జగనన్న ఇళ్ల పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నదని జిల్లాలో జగనన్న ఇళ్ల నిర్మాణాల పనులను వేగవంతం చేసేందుకు డిసెంబర్ 1వ తేదీ నుండి జనవరి 30వ తేదీ వరకు 60 రోజుల పాటు ప్రత్యేకంగా మెగా కంప్లీషన్ డ్రైవ్ను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ డ్రైవ్లో ఇప్పటికే ప్రారంభించిన ఇళ్ల నిర్మాణ పనులను పూర్తి చేసేందుకు కృషి చేసేందుకు కృషి చేయాలని ఆయన ఇంజనీరింగ్ అధికారులకు పిలుపునిచ్చారు.

## ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా గ్రీవెన్స్ నిర్వహించిన కె కె రాజు



విశాఖపట్నం, నవంబర్ 29, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు బుధవారం విశాఖ ఉత్తర నియోజక వర్గం పార్టీ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం నుంచి పలువురు కార్యాలయంకు విచ్చేసి తమ సమస్యలను కెకె రాజుకి స్వయంగా వచ్చి విన్నవించారు. వారి వద్ద నుంచి సంబంధిత వినతి పత్రాలు, దరఖాస్తులు తీసుకుని అధికారులతో మాట్లాడి కొన్ని వెంటనే పరిష్కరించారు. మరికొన్ని సంబందిత అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## మత్తుపదార్థాలకు యువత దూరంగా ఉండాలన్నారు: మేయర్ గొలగాని హరివెంకటకుమారి



జగదాంబ, నవంబర్ 29, ప్రభాతవార్త

మత్తుపదార్థాలకు యువత దూరంగాఉండాలని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి పిలుపునిచ్చారు.హిమ హ్యూమాని టేరియన్ స్వచ్ఛంద సేవా సంస్థ సింహాద్రి టిఎంటి సంస్థ సం యుక్త ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నిరోధకంపై చేపట్టిన దక్షిణ భారతదేశ కారు అవగాహన యాత్రను నగర మేయర్ హరివెంకట కుమారి ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. ఒరిస్సాస్టీవ్డోర్స్ కంపెనీ వైస్ప్రెసిడెంట్ జెకె.నాయక్, బివికెకళాశాల కరస్పాండెంట్ వై.శ్రీధర్, ప్రిన్సిపల్ డివిఎల్ఎన్ జోగిరాజు పాల్గొన్నారు. హిమ, సింహాద్రి సంస్థలు సంయుక్తంగా మాదకద్రవ్యాల నిరోధంపై అవగాహన శిబిరాలు నిర్వహించడం అభినం దనీయమన్నారు. గౌరవ అతిథి మాజీ జడ్జి పైలా సన్నిబాబు మాట్లాడుతూ డ్రగ్స్ కోసం యువత నేరాలు చేస్తున్నారని, స్కూళ్లు, కళాశాలల్లో మాదక ద్రవ్యాలు ప్రాకడం దురదృష్టకరమన్నారు.హిమ చైర్మన్బిఎన్ మూర్తి, అధ్యక్షులు శరగడం సురేష్, బిసి సంఘం నాయకులు నరవరాంబాబు మాట్లాడుతూ 25 రోజులపాటు ఈ యాత్ర ఉంటుందని, విద్యార్థులచే మాదకద్రవ్యాలు వాడమని ప్రతిజ్ఞ చేయించారు.

## అమ్మవారిని దర్శించుకున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి

పాడేరు,నవంబర్ 29,ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత,మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారిని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి బుధవారం దర్శించుకున్నారు. పురందేశ్వరికి ఆలయ మర్యాధలతో పూర్ణకుంభంతో ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రమణ్యం శర్మ,ఆలయ కమిటీ స్వాగతం పలికారు. అమ్మవారి గర్భగుడిలోకి తీసుకువెళ్లి పురందేశ్వరి పేరటి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాన్నిఅందజేసారు. అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చిన రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరికి అమ్మవారి చిత్రపటాన్ని అంద జేసి శాలువా కప్పి సత్కరించారు. ఆలయ కమిటీ సభ్యులు కొట్టగుల్లి రామారావు, ఉప్పల వెంకటరత్నం, బిజెపి నాయకులు కురుసా ఉమామహేశ్వరరావు,సల్లారామకృష్ణ శాంతకుమారి పాల్గొన్నారు.

## కుట్టు తరగతుల ధృవపత్రాలు అందజేత



గోపాలపట్నం, నవంబరు 29, ప్రభాతవార్త

జన శిక్షణ సంస్థాన్ ఆధ్వర్యంలో గత 90 రోజులుగా కుట్టు శిక్షణా తరగతులలో తర్ఫీదు పొందిన మహిళలకు పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు బుధవారం ధృవపత్రాలను అందజేసారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా మహిళలు అడుగులు వేయడాన్ని ప్రశంసించారు. శ్రీకుమార్ ఆధ్వర్యంలో ఉచితంగా శిక్షణ అందించిన జన శిక్షణ సంస్థాన నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో జెఎస్ఎస్ డైరెక్టర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## డీప్ బ్లాక్ రంగుల్లో ఎడిషన్లను విడుదల చేసిన స్కోడా ఆటో

ఆరిలోవ, నవంబర్ 29, ప్రభాతవార్త

ప్రీమియం సెగ్మెంట్ మోడల్స్లో స్కోడా ఆటో ఇండియా కుషాక్, స్లావియాలో సెగ్మెంట్ - ఫస్ట్ ఫీచర్లను రెండు కార్ల యొక్క కొత్త వెర్షన్ ను ప్రకటించిందని మీడియా ప్రతినిధి తెలిపారు. ఈ రెండు కార్లు పరిమిత మొత్తంలో ఉత్పత్తి చేస్తారని అంతేకాకుండా 1.5 టీఎస్ఐ ఇంజిన్తో ప్రత్యేకంగా అందుబాటులో ఉంటాయన్నారు. ఈ సందర్భంగా స్కోడా ఆటో ఇండియా బ్రాండ్ డైరెక్టర్ పీటర్ సాల్క్ మాట్లాడుతూ కుషాక్, స్లానియా యొక్క ఎలిగన్స్ ఎడిషన్ పరిమిత ఆఫర్గా విడుదల చేయబడుతుందని క్లాసిక్ బ్లాక్ కలర్కు డిమాండ్ ఉందని కస్టమర్ - సెంట్రిక్ విధానానికి అనుగుణంగా అభివృద్ధి చెందుతున్న కస్టమర్ ట్రెండ్లపై ఆధారపడి ఉంటాయన్నారు. ఈ ప్రత్యేక ఎడిషన్ వినియోగదారులకు ప్రత్యేకతను నిర్ధారించడానికి, స్కోడా ఆటో ఇండియా పరిమిత సంఖ్యలో కుషాక్, స్లానియా ఎలిగాన్స్ ఎడిషన్లను తయారు చేస్తుందని, అవి సరికొత్త డీప్ బ్లాక్ పెయింట్లో ఉంటాయన్నారు.

## జగన్పాలనలోనే సంక్షేమం..అందుకే ప్రజలు క్షేమం!

### 'నిమ్మగడ్డ' గడపగడపలో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి -గోకిరిలో 'పూలే' వర్ధంతి

కొయ్యూరు, నవంబర్29, ప్రభాతవార్త



జగన్పాలనలోనే అధికసంఖ్యలో సంక్షేమపథకాలు అమలవుతున్నాయని, అందుకే వైసిపిప్రభుత్వ హయాంలో ప్రజలు ఆర్థికంగా, సామాజికంగా క్షేమంగా ఉన్నారని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లిభాగ్యలక్ష్మి అభివర్ణించారు. మంగళవారం మండలంలోని శరభన్నపాలెం గ్రామసచివాలయం పరిధిలోని నిమ్మగడ్డ గ్రామంలో నిర్వహించిన గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఆమె 33గడపలను సందర్శించి ప్రజాసమస్యలను అడిగితెలుసుకున్నారు. స్థానికసర్పంచ్ కిముడుసత్యనారాయణ, ఎంపిటిసి సోమగాంధీ, ఎంపిపి బడుగురమేష్, వైస్ఎంపిపి అప్పనవెంకట రమణ, ఎఎంసిచైర్మన్ జైతి రాజులమ్మ, మండలపార్టీ అధ్యక్షులు జల్లిబాబులు, జెసిఎస్ కన్వీనర్ బండిసుధాకర్, బిసిడైరెక్టర్ గాడినాగమణి, గ్రీవెన్సెల్ అధ్యక్షులు గొడ్డేటిమహేష్, జిల్లాప్రచారవిభాగ కమిటి అధ్యక్షులు ధోనిబాబ్జీ, జిల్లాఎగ్జిక్యూటివ్మెంబర్ రీమెలగంగాధర్, ఎఎంసిడైరెక్టర్ అచ్యుత్, ట్రైకార్డైరెక్టర్ సరస్వతి, ఎంపిటిసి మల్లేశ్వరి, మండలమహిళ అధ్యక్షురాలు సద్దాసావిత్రి, సోషల్ మీడియాకన్వీనర్ గాడిఅచ్చిరాజు, సీనియర్నేత గాడిసత్యనారాయణ, తదితరనేతలు, మండలస్థాయి అధికారులు, సచివాలయసిబ్బంది,గ్రామవాలంటీర్లు పాల్గొన్నారు.

### పూలే ఆశయాల దిశగానే జగన్ పాలన...

సమాజంలో అణగారిన వర్గాల అభివృద్ధికోసం అంటరానితనం, బాల్యవివాహాలు వ్యతిరేకంగా పోరాడిన మహనీయులు మహాత్మా జ్యోతిరావుపూలే అని పాడేరు ఎమ్మెల్యే కొటకటగుల్లి భాగ్యలక్ష్మి కొనియాడారు. మంగళవారం మండలంలోని కొండగోకిరిలో మహాత్మా జ్యోతిరావుపూలే వర్ధంతి వేడుకలను నిర్వహించారు. సర్పంచ్ రేగటి ముసిలినాయుడు, కినపర్తి సర్పంచ్ రీమెల శ్రీనువాస్, ఎంపిటిసి సద్దా మల్లేశ్వరి, ఎంపిపి బడుగురమేష్, ఎఎంసిచైర్మన్ రాజులమ్మ, జెసిఎస్ కన్వీనర్ బండిసుధాకర్, మండలపార్టీ అధ్యక్షులు జల్లిబాబులు, బిసిడైరెక్టర్గా డినాగమణి, వైస్ఎంపిపి అప్పనవెంకటరమణ, పాల్గొన్నారు.

## రోడ్డుపై పడి వ్యక్తి మృతి

కశింకోట, నవంబరు 29, ప్రభాతవార్త

జబ్బుతో భాదపడుతున్న వ్యక్తి కాలనడకన అనకాపల్లి ప్రభుతాంవసుపత్రికి నడచి వెళ్తుండగా కోడ్డుపై పడి మరణించినట్టు కశింకోట పోలీసులు తెలిపారువివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని చింతలపాలెం గ్రామానికి చెందిన చెవ్వేటి చిననూకరాజు(47) సంచాయితీ స్వీపరుగా పని చేస్తున్నాడు.ఇతను గత కొన్నాళ్ళుగా అనారోగ్యంతో భాదపడుతున్నాడు.ఎప్పుడూ తెల్లవారుజామున బయలుదేరి వైద్య తనిఖీ నిమిత్తం కాలనడకన ఆసుపత్రికి నడచి వెళ్తుండేవాడు అదే మాదిరిగా బుధవారం తెల్లవారుజామున అనకాపల్లికి చింతలపాలెం నుంచి బయలుదేరగా బయ్యవరం తెల్లవారు 5గంటలకు ప్లైఓవర్ బ్రిడ్జి దగ్గరకు వచ్చే సరికి జాతీయరహదారిపై రాయిని తన్నుకొని పడిపోయినందు వలన వెంటనే హైవే పెట్రోలింగ్ సిబ్బంది అనకాపల్లి ఎన్టీఆర్ ఏరియా ఆసుపత్రికి వైద్యం నిమిత్తం తరలించి ఆసపత్రిలో చేర్పించి వైద్య పరిక్షలు చేయగా అతడు మృతి చెందినట్లుగా తెలిపారు.మృతుడు చిన నూకరాజు కుమారుడు చెవ్వేటి కుమార్ ఇచ్చిన పిర్యాదు మేరకు కశింకోట ఎస్సై ఎ.ఆదినారాయణరెడ్డి కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.


VAARTHA CLASSIFIEDS

**CHANGE OF NAME**

★ I, PIGILAM SYAMA PRASAD S/o Pigilam Sundaraiah Yadav, R/o 47-7-29/1, Dwarakangar, Vizag changing my name from Pigilam Syama Prasad to Pigilam Shyam Prasad S/o Pigilam Sundaraiah Yadav henceforth being called as PIGILAM SHYAM PRASAD for all purposes.

(Ro.No.37883)

★ I, GOPISINGH SHIV RAJ S/o Umarao Gopi Singh R/o 4-7-102, Miriyala Colony, Gandhi Nagar, Anakapalle, changing my name from Gopisingh Shiv Raj to Gopi Shivraj S/o Umarao Gopi Singh henceforth being called as GOPI SHIVRAJ for all purposes.

(Ro.No.37921)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకుసూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

**బ్యాంక్ ఆఫ్ బరోడా**

రీజినల్ ఆఫీస్ స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, రీజినల్ ఆఫీస్: 10-1-44/10&11, 4వ అంతస్తు, పీజే ప్లాజా, విఐపి రోడ్డు, హోటల్ టైకూన్ ఎదురుగా, విశాఖపట్నం-03, e-mail: sarvis@bankofbaroda.com

అధీకృత అధికారి పేరు : శ్రీ సారంగధర్ పాత్రా (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం.7995565212

**స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన**

అపెండిక్స్- IV – A (రూల్ 6 (2) & 8(6) చూడుము)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 6(2) & 8(6) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారు **ఋణగ్రహీతలు, తనఖాదారులు మరియు హామీదారులు** చెల్లించవలసిన దిగువ తెలిపిన బకాయి మొత్తము + వడ్డీ, ఇతర ఖర్చులు వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **బ్యాంక్ ఆఫ్ బరోడా** యొక్క అధీకృత అధికారి వారిచే స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖా/అధీనంలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి **"ఎక్కడ ఎలా వున్నది అక్కడ "** మరియు **" అక్కడ ఏమున్నదో అదే " పద్ధతి** పై విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా **ఋణగ్రహీతలు, తనఖాదారులు మరియు హామీదారులకు** ఇందుమూలముగా సూచించటమైనది. **ఋణగ్రహీతలు, తనఖాదారులు మరియు హామీదారులు, బకాయిలు, ఆస్తుల వివరాలు, ఇ-వేలం తేది, సమయం, రిజర్వు ధర, ధరావత్తు మరియు బిడ్డు పెంచు మొత్తం** వివరములు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారుల పేర్లు మరియు చిరునామా: **1. మెస్సర్స్ పద్మనాభన్ కన్స్ట్రక్షన్ కంపెనీ ప్రై.లి., ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ డైరెక్టర్స్ : లేట్ గంటా పద్మనాభం, అతని చట్టరీత్యా వారసులు : శ్రీ గంటా వెంకట శివ, శ్రీమతి గంటా పూజ & శ్రీమతి డి. మల్లేశ్వరి, రిజిష్టర్డు ఆఫీస్** : స్వామి బిల్డింగ్, మెయిన్ రోడ్డు, బిస్తుపూర్, జంషెడ్పూర్ - 831001. **బిజినెస్ ఆఫీస్** : డోర్ నెం.50-52-4/1, ఎన్.ఇ. లే అవుట్, సీతమ్మధార, విశాఖపట్నం - 530013. **2. శ్రీ గంటా మహేశ్వర్ (మెస్సర్స్ పద్మనాథన్ కన్స్ట్రక్షన్ కంపెనీ ప్రై.లి., యొక్క డైరెక్టర్) రిజిష్టర్డు ఆఫీస్** : స్వామి బిల్డింగ్, మెయిన్ రోడ్డు, బిస్తుపూర్, జంషెడ్పూర్ - 831001. **బిజినెస్ ఆఫీస్** : డోర్ నెం.50-52-4/1, ఎన్.ఇ. లే అవుట్, సీతమ్మధార, విశాఖపట్నం - 530013. **3. శ్రీ గంటా లక్ష్మణ్ (మెస్సర్స్ పద్మనాథన్ కన్స్ట్రక్షన్ కంపెనీ ప్రై.లి., యొక్క డైరెక్టర్) రిజిష్టర్డు ఆఫీస్** : స్వామి బిల్డింగ్, మెయిన్ రోడ్డు, బిస్తుపూర్, జంషెడ్పూర్ - 831001. **బిజినెస్ ఆఫీస్** : డోర్ నెం.50-52-4/1, ఎన్.ఇ. లే అవుట్, సీతమ్మధార, విశాఖపట్నం - 530013. **4. శ్రీమతి గంటా మల్లేశ్వరి (మెస్సర్స్ పద్మనాథన్ కన్స్ట్రక్షన్ కంపెనీ ప్రై.లి., యొక్క డైరెక్టర్), భర్త** : లేటు జి. పద్మనాభం, డోర్ నెం.50-52-4/1, ఎన్.ఇ. లే అవుట్, సీతమ్మధార, విశాఖపట్నం - 530013. **బిజినెస్ ఆఫీస్** : డోర్ నెం.50-52-4/1, ఎన్.ఇ. లే అవుట్, సీతమ్మధార, విశాఖపట్నం - 530013. **5. శ్రీ గంటా మహేశ్వర్, రిజిష్టర్డు ఆఫీస్** : స్వామి బిల్డింగ్, మెయిన్ రోడ్డు, బిస్తుపూర్, జంషెడ్పూర్ - 831001. **బిజినెస్ ఆఫీస్** : డోర్ నెం.50-52-4/1, ఎన్.ఇ. లే అవుట్, సీతమ్మధార, విశాఖపట్నం - 530013. **6. శ్రీ గంటా లక్ష్మణ్, రిజిష్టర్డు ఆఫీస్** : స్వామి బిల్డింగ్, మెయిన్ రోడ్డు, బిస్తుపూర్, జంషెడ్పూర్ - 831001. **బిజినెస్ ఆఫీస్** : డోర్ నెం.50-52-4/1, ఎన్.ఇ. లే అవుట్, సీతమ్మధార, విశాఖపట్నం - 530013. **7. శ్రీ గంటా వెంకట శివ,** తండ్రి : లేటు జి. పద్మనాభం, డోర్ నెం.50-52-4/1, ఎన్.ఇ. లే అవుట్, సీతమ్మధార, విశాఖపట్నం - 530013. **రిజిష్టర్డు ఆఫీస్** : స్వామి బిల్డింగ్, మెయిన్ రోడ్డు, బిస్తుపూర్, జంషెడ్పూర్ - 831001. **8. శ్రీమతి గంటా పూజ,** తండ్రి : లేటు జి. పద్మనాభం, డోర్ నెం.50-52-4/1, ఎన్.ఇ. లే అవుట్, సీతమ్మధార, విశాఖపట్నం - 530013. **రిజిష్టర్డు ఆఫీస్** : స్వామి బిల్డింగ్, మెయిన్ రోడ్డు, బిస్తుపూర్, జంషెడ్పూర్ - 831001.

**బ్యాంక్కు రావలసిన మొత్తం బకాయి: రూ.1,71,75,221/-** (అక్షరాల ఒక కోటి డెబ్బై ఒక్క లక్షల డెబ్బై ఐదు వేల రెండు వందల ఇరవై ఒక్క రూపాయలు మాత్రమే) **+ తేది.22-12-2021** నుండి వర్తించని వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి. తదుపరి ఆస్తుల విక్రయం ద్వారా గ్రహించవలసి ఉంటుంది.

**ఆస్తుల వివరములు (స్వాధీనత స్వభావం : నిర్మాణాత్మక)**

**ఆస్తి నెం.1:** విశాఖపట్నం జిల్లా, అనకాపల్లి సబ్-డిస్ట్రిక్ట్, కొత్తూరు గ్రామ పంచాయితీ, తుమ్మపాల హమ్లెట్, కొత్తూరు గ్రామం, సర్వే నెం.673/4,5,6, ప్లాట్ నెం.9లోని 273.1/3 చ॥గ॥ల విస్తీర్ణంలో ఆర్సిసి భవనంతో గల స్థలం యావత్తు ఆస్తి శ్రీ గంటా పద్మనాభం (మరణించిన హామీదారు) మరియు శ్రీమతి గంటా మల్లేశ్వరి గార్లకు చెందినది. **ఆస్తి హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం.8, **దక్షిణం :** 20 అ॥ల వెడల్పు దారి/రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం.10, **ఉత్తరం:** ప్లాట్ నెం.4.

**రిజర్వు ధర : రూ.66,22,000/- (అక్షరాల అరవై ఆరు లక్షల ఇరవై రెండు వేల రూపాయలు మాత్రమే)**

**ధరావత్తు : రూ.6,62,200/- (అక్షరాల ఆరు లక్షల అరవై రెండు వేల రెండు వందల రూపాయలు మాత్రమే)**

**బిడ్ పెంపుదల మొత్తం : రూ.50,000/- (అక్షరాల యాభై వేల రూపాయలు మాత్రమే)**

**ఆస్తి నెం.2:** విశాఖపట్నం జిల్లా, అనకాపల్లి సబ్-డిస్ట్రిక్ట్, కొత్తూరు గ్రామ పంచాయితీ, తుమ్మపాల హమ్లెట్, కొత్తూరు గ్రామం, సర్వే నెం.673/4,5,6, ప్లాట్ నెం.10లోని 273.33 చ॥గ॥లు లేదా 228.555 చ॥మీ॥ల విస్తీర్ణంలో అసెస్మెంట్ నెం.792, డోర్ నెం.6-233/1తో ఉన్న ఆర్సిసి భవనం గల స్థలం యావత్తు ఆస్తి శ్రీ గంటా పద్మనాభం (మరణించిన హామీదారు) గారికి చెందినది. **ఆస్తి హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం.9, **దక్షిణం :** 20 అ॥ల వెడల్పు రోడ్డు, **పడమర:** కంభంపాటి కనకదుర్గాదేవి గారి ప్లాట్ నెం.11, **ఉత్తరం:** ప్లాట్ నెం.3.

**రిజర్వు ధర : రూ.71,73,000/- (అక్షరాల డెబ్బై ఒక్క లక్షల డెబ్బై మూడు వేల రూపాయలు మాత్రమే)**

**ధరావత్తు : రూ.7,17,300/- (అక్షరాల ఏడు లక్షల పదిహేడు వేల మూడు వందల రూపాయలు మాత్రమే)**

**బిడ్ పెంపుదల మొత్తం : రూ.50,000/- (అక్షరాల యాభై వేల రూపాయలు మాత్రమే)**

**ఇ-వేలం తేది మరియు సమయం : 16-12-2023 మ॥ 02.00 గం॥ల నుండి సా॥ 06.00 గం॥ల వరకు వేలం ముగిసేవరకు ప్రతీ 10 నిమిషాలకు ఒక్కసారి అన్లిమిటెడ్ ఆటో ఎక్స్టెన్షన్ ఉండును.**

బ్యాంకుకు తెలిసిఉన్నంత వరకు ఎలాంటి ఋణభారములు (ఎన్కంబరెన్స్) : లేదు

పై ఆస్తులను తేది.11-12-2023 ఉ॥11.00 నుండి సా॥ 04.00 గం॥ల వరకు తనిఖీ చేసుకోగలరు.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క బ్యాంక్ వెబ్ సైట్ :https://www.bankofbaroda.in/e-auction.htm and https://ibapi.in. లింక్ను రీఫర్ చేయండి. ఆసక్తి గల బిడ్డర్లు అధీకృత అధికారి యొక్క మొబైల్: 7995565212 ను సంప్రదించగలరు.

తేది : 29-11-2023, ప్రదేశం : విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
గురువారం, 30 నవంబర్, 2023





## ఎయు నిధుల మళ్లింపు, అవినీతిపై విచారణ

**విశాఖపట్నం, నవంబర్ 29, ప్రభాతవార్త ప్రతినిధి**




ఆంధ్ర విశ్వవిద్యాలయంలో నిధుల మళ్లింపు, అవినీతిపై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. నిధుల మళ్లింపు, అవినీతిపై విచారణ జరిపించాలని హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. నోటిఫికేషన్ లేకుండా పూర్వపు వీసీ ఆచార్య ప్రసాద్ రెడ్డి పోస్టుల భర్తీ చేపట్టారని, యూనివర్శిటీ పరిధిలో ఉన్న కాలేజీల్లో అక్రమ నియామకాలు చేపట్టారని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ అలుమ్ని అసోసియేషన్ పిటిషన్ వేసింది. దీనిపై విచారణ హైకోర్టు జరిపింది. అయితే గవర్నర్ తీసుకునే నిర్ణయం మేరకు తదుపరి విచారణ చేపడతామన్న పేర్కొంది. కేసు విచారణ ఎనిమిది వారాల పాటు హైకోర్టు వాయిదా వేసింది.

## ఏపికి పొంచి ఉన్న తుఫాన్



8లో

## రుషికొండ విధ్వంసంపై విచారణకు కేంద్ర కమిటీ రాక



8లో

# జివిఎంసి రహదారి గిఫ్ట్ డీడ్‌పై అనిశ్చితి

- అయోమయంలో అధికారులు - ఇక్కట్ల పాలవుతున్న బిల్డర్లు
- నిర్మాణ రంగంపై తీవ్ర ప్రభావం

**మూలిగే నక్క మీద తాటిపండు పడ్డ చందాన తయారయ్యింది నిర్మాణదారుల పరిస్థితి... నూతన విధి విధానాలు నిర్మాణదారులను అవస్థలపాల్జేస్తున్నాయి... అంతంత మాత్రపు అమ్మకాలకు తోడు రోజు రోజుకు మారుతున్న నిబంధనలు నిర్మాణరంగాన్ని మరింతగా నీరుగార్చేస్తున్నాయి...కొన్ని కొన్ని సంధర్భాలలో స్థల యాజమానులకు, బిల్డర్లకు మధ్య వివాదాలకు మూలకారణమవుతున్నాయి... ముఖ్యంగా రహదారి విస్తరణ ఆంక్షలు మరింత జఠిలంగా మారుతున్నాయి... నిబంధనలను అమలు చేద్దామంటే అవకాశం లేక, అడిగితే చెప్పే నాధుడు కానరాక నిర్మాణదారులు అయోమయ స్థితిలో అవస్థల పాలవుతున్నారు.**




8లో

# బిజెపిని సంస్థాగతంగా బలోపేతం చేస్తాం

- పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి





8లో

## అవంతి కళాశాలలో భారీ అంబల పూజ

- భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో..



8లో

## అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

- అగ్నిమాపక శాఖ అధికారులు

8లో

## గంజాయి నియంత్రణకు రంగంలోకి పోలీస్ కమిషనర్

- టూటౌన్ పరిధిలో సిబ్బందితో దాడులు
- 200 కేజీల గంజాయి స్వాధీనం

8లో

# రెండోసారి కాయల పదవీ బాధ్యతలు





**విశాఖపట్నం, నవంబర్ 29, ప్రభాతవార్త**

గుంటూరు జిల్లా మంగళగిరి టౌన్ వద్ద ఏపీ మారిటైమ్ బోర్డు కార్పొరేట్ ఆఫీస్ 2వ అంతస్థులో ఉదయం 10.41 నిమిషాలకు రెండోసారి మారిటైమ్ బోర్డు చైర్మన్‌గా కాయల వెంకటరెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించారు. మారి టైమ్ బోర్డు మచిలీపట్నం ఫోర్ట్ ఎండి, రామాయపట్నం ఫోర్ట్ ఎండి మూలపేట ఫోర్ట్ ఎండిలు, చీఫ్ మేనేజర్‌లు బ్రాంచ్ మేనేజర్‌లు ఈడిలు, మారిటైమ్ బోర్డు ఉద్యోగస్తులు వెంకటరెడ్డికి శాలువా పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఆలయాల నిర్మాణానికి ఆడారి శంకుస్థాపన





8లో

## బీసీలపై వైసీపిది ఉత్తుత్తి ప్రేమ

- మాజీ శాసనమండలి సభ్యుడు బుద్ద నాగజగదీష్‌రావు




8లో

## ఎంత అభివృద్ధి చేశామన్నదే ముఖ్యం

- ఎలమంచిలి ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు



8లో

## ఏపి అభివృద్ధి జగనన్నతోనే సాధ్యం


-13వ వార్డులో 'ఏపికి జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమంలో..
- విశాఖ ఎంపి, తూర్పు సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ



8లో

## గ్యాస్ సిలిండర్ లీక్ ప్రమాద ఘటనలో ..
# నాలుగుకి చేరిన మృతుల సంఖ్య

**విశాఖసిటీ,నవంబర్ 29, ప్రభాతవార్త**



గ్యాస్ సిలెండర్ లీక్ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన వారు కేజిహెచ్‌లో చికిత్స పొందుతూ మృతి చెందారు. దీంతో మృతుల సంఖ్య నాలుగుకి చేరింది. వివరాల్లోకి వెళితే మధురవాడ వాంబే కాలనీలో యామల బాలరాజు (60), అతని భార్య, ఇద్దరు కుమారులతో నివాసముం టున్నారు. కాగా వారం రోజుల కిందట గ్యాస్ లీకయ్యి ప్రమాదం జరిగింది. ఆ సమయంలో బాలరాజుతో పాటు కుటుంబ సభ్యులు అందరూ ఇంటిలోనే ఉన్నారు. ఈ ప్రమాదంలో అందరూ గాయపడటంతో చికిత్స నిమిత్తం కేజిహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ యామల గిరి (21), యామల కార్తీక్ (20) రెండు రోజుల క్రితం మృతి చెందగా, బుధవారం భార్య యామల చిన్ని , బాలరాజు మృతి చెందారు.

# జివిఎంసి రహదారి గిఫ్ట్ డీడ్‌పై అనిశ్చితి

గోపాలపట్నం, నవంబరు 29, ప్రభాతవార్త:

సవాలక్ష నిబంధనలతో సతమతమయిపోతున్న నిర్మాణరంగం ఇటీవల సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలలో ప్రవేశపెట్టిన నూతన విధానంతో మరింతగా దిగజారిపోతుంది. ముఖ్యంగా 30 అడుగుల రహదారి విస్తరణకు అనుగుణంగా కొనసాగిస్తున్న నిబంధన విషయంలో సంబంధిత జివిఎంసి అధికా రి రిజిస్ట్రార్ కార్యాలయానికి హాజరు తప్పనిసరి చేయడం గుదిబండగా మారింది.

**అసలు నిబంధన ఇది...**

భవిష్యత్తును దృష్టిలో వుంచుకుని ఏదైనా భవనానికి అనుమతులు మంజూరు చేయాలంటే 30 అడుగుల రహదారి వుండేలా నిబంధనను తప్పనిసరి చేసారు. దీన్ని బట్టి ప్రస్తుతం వున్న రహదారి వెడల్పు చిన్నగా వుంటే దానిని 30 అడుగుల మేర విస్తరించేందుకు అనువుగా కావల్సిన స్థలాన్ని స్థల యాజమానులు వదలాల్సి వుంటుంది. ఉదాహరణకు 20 అడుగుల రహదారి వుంటే దాని ఇరుపక్కల వున్న స్థలయాజమానులు 5 అడుగుల లోతున తమ స్థలంలో భాగాన్ని జివిఎంసికి తమ సొంత ఖర్చులతో రిజిస్ట్రార్ కార్యాలయం ద్వారా గిఫ్ట్ డీడ్ చేయాల్సి వుంటుంది. ఇప్పటి వరకు స్థల యాజమానులు ఒక్కరే రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్ళి గిఫ్ట్ డీడ్ చేసి సదరు ప్రతిని జివిఎంసికి సమర్పిస్తే సరిపోయేది.

**అసలు చిక్కు ఇలా మొదలయ్యింది..**

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రిజిస్ట్రార్ కార్యాలయాలలో మరింత పారదర్శకత తీసుకువచ్చే క్రమంలో 2.0 విధానాన్ని ప్రారంభించింది. ఈ విధానంలో గిఫ్ట్ డీడ్ చేసే సమయంలో జివిఎంసి నుంచి కూడా ప్రతినిధి తప్పకుండా హాజరుకావాల్సిన అవసరం వుంది. స్థల యాజమానులతో పాటు జివిఎంసి ప్రతినిధి కూడా గంటల కొద్దీ రిజిస్ట్రార్ కార్యాలయాలలో వేచి వుండాల్సి వుంటుంది. అయితే ఈ విషయంపై ఇప్పటికీ జివిఎంసి విభాగంలో స్పష్టమైన అవగాహన లేకపోవడం గమనార్హం. అసలు ప్రతినిధి హాజరు తప్పనిసరన్న విషయం కూడా తమకు తెలియదని జివిఎంసి ఉన్నతాధికారులే చెబుతున్నారు.

**నిర్మాణరంగంపై తీవ్ర ప్రభావం**

రహదారి గిఫ్ట్ డీడ్ విషయంలో జివిఎంసి ప్రతినిధి హాజరు వ్యవహారం నిర్మాణ రంగంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ప్రతినిధి హాజరుపై స్పష్టత కరువవడంతో అనేక ప్లాన్‌లు అనుమతికి ధరఖాస్తు చేపుకున్న దశలోనే రోజుల కొద్దీ నిలిచిపోతున్నాయి. రిజిస్ట్రార్ కార్యాలయాలలో గిఫ్ట్ డీడ్ చేయించ లేక, జివిఎంసి విభాగంలో ప్రతినిధి జాడ కానరాక నిర్మాణదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. అసలే అంతంత మాత్రంగా వున్న నిర్మాణరంగం ఈ వ్యవహారంతో మరింతగా కుధేలవుండడం గమనార్హం.

**వివాదాలకు కారణం..**

ప్రస్తుత పరిస్థితి కొన్ని కొన్ని సందర్భాలలో స్థలయాజమానులకు, బిల్డర్లకు మధ్య వివాదాలు నెలకొనేందుకు కారణమవుతుంది. తమ స్థలాన్ని అభివృద్ధికి ఇచ్చిన స్థల యాజమానులు అనుమతులు తీసుకువచ్చేందుకు బిల్డరు కాలయాపన చేస్తున్నాడన్న అనుమానాలకు గురి అవుతూ తగాదాలకు దిగుతున్నారు. అసలు విషయం వారికి వివరించలేక బిల్డర్లు అవస్థలు పడుతున్నారు. నిబంధనలను పాటించేందుకు సంసిద్ధంగా వున్న పరిస్థితులు అనుకూలించక అవస్థలు పడుతున్న నిర్మాణదారుల దుస్థితిపై జివిఎంసి ఉన్నతాధికారులు దృష్టి సారించి తగిన నిర్ణయాన్ని చేపట్టాల్సి వుంది.

**కమిషనరు వివరణ**

దీనిపై జివిఎంసి 8వ జోన్ కమీషనర్ మల్లునాయుడును వివరణ కోరగా గిఫ్ట్ డీడ్ విషయంలో ప్రతినిధిని ఏర్పాటు చేయడంపై స్పష్టత లేని విషయం వాస్తవమేనన్నారు. సంబంధిత అధికారులతో చర్చించి త్వరలోనే ప్రతినిధిని కేటాయిస్తామని తెలిపారు.

# అవంతి కళాశాలలో భారీ అంబల పూజ



విశాఖపట్నం, నవంబర్ 29, ప్రభాతవార్త

స్థానిక అవంతి కళాశాలలో అంబలం పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈపూజా కార్యక్రమంలో అవంతి శ్రీనివాస్ సతీసమేతంగా కుటుంబ సభ్యులతో పాటు స్వాములు భవానీలు, ఇతర దీక్షా పరులు 1500 మందిభక్తులు హాజరయ్యారు. ఈ పూజా కార్యక్రమం వేదపండితులు మేల్ శాంతి పూజా విధానం భక్తు లను ఆకట్టుకున్నాయి అదేవిధంగా స్వామి వారి పాటలు శరణుఘోషతో పూజా ప్రాంగణం మార్మోగింది అదేవిధంగా భీమిలి నియోజకవర్గంలో ఉన్న గురుస్వాములను అవంతి శ్రీనివాస్ ప్రత్యేకంగా సత్కరించారు అనంతరం భిక్ష స్వీకరించి స్వాములకు ముత్తంశెట్టి శ్రీనివాస్ ప్రత్యేకంగా సత్కరించారు అనంతరం భిక్ష స్వీకరించి స్వాములకు ఫలహారం కూడా ఏర్పాటు చెయ్యగా భక్తులు సంతోషంతో మంచి పూజా కార్యక్రమం, అన్నదానం ఏర్పాటు చేసిన ముత్తంశెట్టి శ్రీనివాస్‌రావుని భక్తులు ఆశీర్వదించారు. నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు అధికారులు హాజరయ్యారు.

# ఆలయాల నిర్మాణానికి ఆడారి శంకుస్థాపన

విశాఖపట్నం, నవంబర్ 29, ప్రభాతవార్త

మద్దిపాలెం ఉడా లే అవుట్‌లో మద్దిపాలెం ఉడా లేఅవుట్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ శివాలయం అమ్మవారి ఆలయం శ్రీ వల్లి దేవసేన సహిత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయాలకు వైయస్సార్‌సీపీ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు హోమాలు చేసి డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి ఈ శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక భావనను అలవర్చుకోవాలని అన్నారు. మద్దిపాలెం ఉడా లేఅవుట్ ప్రాంతం ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలయంగా మారిందన్నారు. మద్దిపాలెం ఉడా లేఔట్‌లు ఎన్‌ఏడి కొత్త రోడ్డు పరిసర ప్రాంతాల్లో ఒక మోడల్ కాలనీగా తీర్చిదిద్దడంలో డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ కృషి ఉందని ఆయన కొనియాడారు. ఈ ప్రాంత అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అని అసోసియేషన్ సభ్యులకు తెలియజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి సరేష్ క్యాషియర్ కనకారావు , బాలాజీ పాఠశాల డైరెక్టర్ ఎం. రవికుమార్, వినాయకగుడి చైర్మన్ మురళి, పట్నాయక్ కార్యదర్శి సూర్యనారాయణ, జాయింట్ కార్యదర్శి శంకర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అల్లా కృష్ణ, 90వ వార్డు అధ్యక్షులు నమ్మి శ్రీను, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# బీసీలపై వైసీపిది ఉత్తుత్తి ప్రేమ

విశాఖపట్నం, నవంబర్ 29, ప్రభాతవార్త:

వైసీపీ ప్రభుత్వం నాలుగున్నర సంవత్సరాలు కాలం గడిపిన తర్వాత బీసీలపై ఉత్తుత్తి ప్రేమతో బీసీ కుల గణన బీసీల కులాల వారీగా గణనను రాష్ట్ర వ్యాప్తంగా వాలంటీర్ల గ్రామ సచివాలయం సిబ్బందితో నిర్వహించే విధానం చేస్తున్న ఏర్పాట్లు తూతూమంత్రంగా ఉన్నాయే తప్ప శాస్త్రీయంగా లేవని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగజగదీశ్వరరావు జగన్‌రెడ్డి ప్రభుత్వం పై ఘాటు విమర్శలు చేశారు. వైసీపీ ప్రభుత్వం కుల గణనపై బీసీ సంఘాలతో సమావేశాలు కాకుండా జిల్లా కలెక్టర్లతో మాత్రమే సమావేశాలు నిర్వహించడంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కుల గణనపై బీసీ సంఘాలతో సమావేశాలు కాకుండా జిల్లా కలెక్టర్ల మాత్రమే సమావేశాలు నిర్వహించడంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని నాగజగదీష్ అన్నారు రాష్ట్ర ప్రభుత్వం సేకరించే వివరాలను పార్లమెంట్ ఎన్నికల సమీపిస్తున్న సమయంలో కేంద్ర ప్రభుత్వం గుర్తిస్తుందా లేదన్న అంశంపై కూడా స్పష్టత లేదని విద్యా ఉద్యోగాలలో పరిపాలన ఆర్థిక అంశాలలో తమకు దక్కవలసిన వాటా దక్కడం లేదని భావంతో బీసీ కులాల జనాభాను లెక్కించాలని డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భీమరశెట్టి శ్రీనివాసరావు జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గిరజాల లక్ష్మణరావు జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి మల్లెలోల కృష్ణ జిల్లా కార్యదర్శి మల్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపి అభివృద్ధి జగనన్నతోనే సాధ్యం

ఆరిలోవ, నవంబర్ 29, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి జగనన్నతోనే సాధ్యమని విశాఖ పార్లమెంట్ సభ్యులు, తూర్పు సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ అన్నారు. ఈ మేరకు బుధవారం స్థానిక 13వ వార్డు పరిధిలోగల జెఎన్ఎన్ యుఆర్ఎం కాలనీలో 'ఏపికి జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పార్టీ జెండాను ఆవిష్కరించి పలు పధకాలతో కూడిన లబ్దిదారుల బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో లబ్దిదారులను ఉద్దేశించి ఎంవీవీ మాట్లాడుతూ దేశ చరిత్రలో ఏ నేత చేయని విధంగా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలుపరిచిన ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని, 2024 మళ్ళీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి కావాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారన్నారు. ఈ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి జగనన్నతోనే సాధ్యమవుతుందని కొనియాడారు. దేశ చరిత్రలో ఏ నేత చేయని విధంగా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు పరిచిన ఏకైక నాయకుడు జగన్మోహన్‌రెడ్డి మాత్రమేనని తెలిపారు. వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత, సచివాలయం కన్వీనర్లు, పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి కలిసిన మాజీ మంత్రి మానికుమారి



పాడేరు, నవంబర్ 29, ప్రభాతవార్త

పాడేరులో పర్యటించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు, స్వర్గీయ ఎన్టీఆర్ కుమార్తె దగ్గుబాటి పురంధేశ్వరిని మాజీ మంత్రి మత్సరాస మనికుమరి, కుమార్తె రూపలతో వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అరకు మాజీ ఎంపి గీత, మఠం సర్పంచ్ శాంతకుమారి, భాస్కర్ పాల్గొన్నారు.

# మంచినీటి బోరు ఏర్పాటు...



నక్కపల్లి, నవంబర్ 29, ప్రభాతవార్త

మండలంలోని రాజయ్యపేట గ్రామంలో మండల పరిషత్ నిధుల నుంచి మంజూరైన మంచినీటి బోరును ఆ గ్రామ ఎంపీటీసీ పిక్కి సత్తియ్య ఆధ్వర్యంలో జెడ్పీటీసీ సభ్యురాలు గోసల కాసులమ్మ చేతుల మీదుగా మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిక్కి దేవుడు, ఎరిపెల్లి నాగేష్, బొంది బాబురావు, దైలపల్లి శ్రీను, వాసపల్లి రాము, పిక్కి తాతీలు, కారే వెంకటేష్, పిక్కి రమణ, వాసపల్లి అప్పలరాజు, పిక్కి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# రాజయ్యపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



నక్కపల్లి, నవంబర్ 29, ప్రభాతవార్త

భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకున్న సందర్భంగా నక్కపల్లి మండలం రాజయ్యపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులతో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా విద్యార్థులతో ఝాన్సీ లక్ష్మీబాయి, జ్యోతిరావు పూలే, గాంధీజీ, భగత్ సింగ్, అంబేద్కర్, భరతమాత, నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు, మదర్ థెరిసా వేషధారణలు వేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అందర్నీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సన్యాసిరావు, అప్పారావు, ఇందిరా, సూర్యకుమారి, విజయభారతి, పిఈటి సునీలు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అప్రెంటిస్ ట్రైనీ పోస్ట్‌కి మినీ జాబ్ మేళా

నక్కపల్లి, నవంబర్ 29, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగ కల్పనలో భాగంగా గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల, రేబాక, అనకాపల్లి నందు డిసెంబర్ 1వ తారీఖున పరవాడలో గల రిఫ్రా టెక్నిక్ కంపెనీలో అప్రెంటిస్ ట్రైనీ పోస్ట్‌కి మినీ జాబ్ మేళా నిర్వహిస్తునట్టు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి టి.చాముండేశ్వరరావు తెలిపారు. ఈ ఇంటర్వ్యూలకు డిప్లొమా (మెకానికల్, ఎలక్ట్రికల్) ఐ.టి.ఐ (ఫిట్టర్,వెల్డర్, మెకానికల్, ఎలక్ట్రికల్) చదువుకొని 18 నుండి 25సం.ల వయస్సు గల యువకులు పాల్గొనవచ్చు. మరిన్ని వివరాలకు, 7036363272, నంబర్లను సంప్రదించగలరు.

# అంతర్జాతీయ నగరంగా అభివృద్ధి కానున్న విశాఖ : మేయర్ హరి వెంకట కుమారి



గాజువాక, నవంబర్ 29, ప్రభాతవార్త

విశాఖను అంతర్జాతీయ నగరంగా తీర్చి దిద్దుతామని గ్రేటర్ విశాఖ నగర మేయర్ గొలగానీ హరి వెంకట కుమారి అన్నారు. జీవిఎంసి 72 వ వార్డు పరిధి వంద అడుగుల రోడ్డులో రూ.2 కోట్ల నిధులతో బుధవారం గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ విశాఖను అంతర్జాతీయ నగరంగా అభివృద్ధి చేసేందుకు జీవిఎంసి కోట్లాది రూపాయలను ఖర్చు చేస్తుందని అన్నారు. రోడ్లు, ఆధునికీకరణ పనులకు పెద్దపీట వేస్తున్నామని అన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి విశాఖ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. గాజువాక ఎంఎల్ఏ తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ గాజువాక సమగ్ర అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గాజువాకలో మౌళిక సౌకర్యాలు కల్పనకు కోట్లాది రూపాయలు నిధులను మంజూరు చేయడం జరిగిందని అన్నారు. వార్డు కార్పొరేటర్ ఏ.జె స్టాలిన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గాజువాక జోనల్ కమిషనర్ పి.సింహాచలం, వైసిపి వార్డు ఇంఛార్జి సిరట్ల వాసు, టిడిపి నాయకులు సాలాపు రామారావు, స్థానిక నాయకులు సత్యనారాయణ, జి.ఆనంద్, అప్పారి విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# పరిపాలన రాజధానిగా విశాఖ : ఎమ్మెల్యే నాగిరెడ్డి



గాజువాక, నవంబర్ 28,ప్రభాతవార్త

పరిపాలనా రాజధానిగా విశాఖ ఆవిర్భవించనుందని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. ఈ నేపథ్యంలో ఉత్తరాంధ్ర రూపురేఖలు మారనున్నాయని చెప్పారు. పాత గాజువాక 60 అడుగుల రోడ్డులో శ్రీ కల్కి ప్రమోటర్స్ సంస్థ నూతన కార్యాలయం ప్రారంభోత్స వానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సంస్థ చైర్మన్, 65వ వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహపాత్రుడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాగిరెడ్డి మాట్లాడుతూ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఉమ్మడి విశాఖ జిల్లాలో స్థిరాస్తి వ్యాపారం దినదినాభి వృద్ధి చెందుతుందని అన్నారు. వ్యాపార, వాణిజ్యపరంగా కాకుండా పరిశ్రమలు స్థాపించేందుకు చాలా మంది ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. సామాన్య, మధ్య తరగతుల వారికి అందుబాటు ధరల్లో ప్లాట్లు కేటాయిస్తూ ఈ సంస్థ తీసుకున్న చొరవ అభినందనీయమని అన్నారు. నియోజకవర్గ ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి, 70వ వార్డు కార్పొరేటర్ ఉరుకూటిచందు, శ్రీకల్కి ప్రమోటర్స్ యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కలిసిన గాజువాక బీజేపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు



గాజువాక నవంబర్ 28,ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ బీజేపి రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర పర్యాటక శాఖ మంత్రి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గంగారామ్ కిషన్ రెడ్డిని గాజువాక బీజేపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు బృందం బుధ వారం కలిసింది. కరీంనగర్ నియోజకవర్గంలో బండి సంజయ్‌కి మద్ద తుగా ఎన్నికల ప్రచారం చేసిన విషయాలు గాజువాకలో పార్టీ బలోపే తంకి తీసుకుంటున్న వివరాలు ఆయనకు వివరించామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బొండా యల్లాజీరావు, నాతయ్యపాలెం మండల అధ్యక్షులు కానూరు అప్పలరాజు, ఉక్కునగరం మండల అధ్యక్షులు పాతర్లపల్లి నాగేశ్వరరావు, శశికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి కోవా లక్ష్మణ్‌ను మర్యాదపూర్వకంగా కలసిన

# గాజువాక బీజేపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు



గాజువాక,నవంబర్ 28, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ బీజేపి రాష్ట్ర కార్యాలయంలో రాజ్యసభ సభ్యులు కోవా లక్ష్మణ్‌ని గాజువాక బీజేపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు బుధవారం మర్యాదపూర్వకంగా కలసి పలు విషయాలు చర్చించారు. తూర్పు కాపులకు ఓబీసీ సాధనలో సహాయం చేసినందుకు శాలువాతో ఘనంగా సత్కరించి ధన్యవాదాలు తెలిపామని నరసింగరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బొండా యల్లాజీరావు, నాతయ్యపాలెం మండల అధ్యక్షులు కానూరు అప్పలరాజు, ఉక్కునగరం మండల అధ్యక్షులు పాతర్లపల్లి నాగేశ్వరరావు, శశికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణం విలువైనది- జాగ్రత్తలు తీసుకుందాం : ఎస్సై విభూషణరావు

## రోడ్డు ప్రమాదాలపై అవగాహన



నక్కపల్లి, నవంబర్ 29, ప్రభాతవార్త

ప్రాణం చాలా విలువైనదని దాన్ని గుర్తించి వాహనాలను నడిపే విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై ఏ.విభూషణరావు పిలుపునిచ్చారు. మండలంలోని ఉద్దండ పురం గ్రామంలో మంగళవారం రాత్రి గ్రామస్తులకు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రాణం చాలా విలువైనదని ఆ విలువను గుర్తిస్తే మనం సురక్షితంగా ఉంటాం మన కుటుంబం కూడా సురక్షితంగా ఉంటాదని అన్నారు. వేగవంతమైన ప్రయాణం పలు ఇబ్బందులకు దారిచేస్తాదని ట్రాఫిక్ నిబంధనలు పాటించి వేగవంతమైన ప్రయాణాన్ని మానుకుంటే మనం ఎక్కడికి వెళ్ళాము ఎక్కడికి చేరుకోవాలో అక్కడికి సురక్షితంగా చేరుకుం టామని అన్నారు. ప్రతి ఒక్కరు వాహనాలు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ ధరించాలని, ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ వాడాలని రోడ్లు దాటేటప్పుడు ఇరువైపుల వాహనాలను గమనించాలని, రాంగ్ డ్రైవింగ్ చేయడం మంచిది కాదని, మనం వాహనం నడిపేటప్పుడు ఇరువైపులా వచ్చే వాహనాలు కూడా గమనించాలని సూచించారు. ప్రజల పోలీసులు సహకరిస్తే ఒక మంచి సమాజంలో మంచివారుగా జీవించగలుగుతామని, అసాంఘిక కార్యకలాపాలకు చోటు కల్పించొద్దని, దాని జోలికి వెళ్లి యువత పాడవద్దని ఎస్సై సూచించారు. సర్పంచ్ పొడగట్ల వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ బచ్చుల రాజు, పిఎసిఎస్ అధ్యక్షులు పొడగట్ల పాపారావు, మాజీ సర్పంచ్ పొడగట్ల రమణ తదితరులు ఉన్నారు.

# అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా వ్యవహరించాలి...

## పలు ప్రదర్శనలతో అవగాహన...

నక్కపల్లి, నవంబర్ 29, ప్రభాతవార్త

అగ్ని ప్రమాదాల నుంచి ఏ విధంగా రక్షించబడాలి అనే విషయంపై అగ్నిమాపక సిబ్బంది పలు ప్రయోగాల ద్వారా అవగాహన కల్పించారు. బుధవారం మండలంలోని కాగిత వేంపాడు టోల్ ప్లాజా వద్ద అగ్ని ప్రమాదాలపై సిబ్బందికి పలు సన్నివేశాలు ప్రదర్శించి అవగాహన కల్పించారు. ఎస్ డబ్ల్యూసి నూనె శ్రీనివాస్ సేఫ్టీ మేనేజర్ అశోక్ కుమార్, సేఫ్టీ అధికారి అజయ్ కుమార్, టోల్ ప్లాజా మేనేజర్ కృష్ణ, ఐఎంటి మేనేజర్ కే.సత్యనారాయణ, ప్రేమ్‌కుమార్ తదితరుల సారధ్యంలో టోల్ ప్లాజా వద్ద ఈ కార్యక్రమాలను నిర్వహించారు. అగ్నిమాపక సిబ్బంది బంగారు రాజు, సింహాచలంలు కలసి అగ్ని ప్రమాదాల్లో ఏబిసిడి రకాల మంటలు వ్యాపించినప్పుడు ఏ విధంగా నివారించగలమనేది అలాంటప్పుడు యంత్రాలను ఏ విధంగా ఉపయోగించాలి అనే విషయాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఎల్పిజి గ్యాస్ అకస్మాత్తుగా లీకై మంటలు వ్యాపిస్తే ఆ మంటలను ఏ విధంగా ఆర్పి వేయగలమనేది డెమో ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో ఐఎంటి, ఎస్సీ బీసీ సిబ్బంది హాజరయ్యారు.

# రుషికొండ విధ్వంసంపై విచారణ కోసం కమిటీని నియమించిన కేంద్రం..

విశాఖపట్నం, నవంబర్ 29, ప్రభాతవార్త

రుషికొండలో జరిగిన విధ్వంసం, అక్రమాలను అంచనా వేసేందుకు కేంద్ర ప్రభుత్వం కమిటీని నియమించింది. నిపుణుడు గౌరప్పన్ ఆధ్వర్యంలో మొత్తం 5 గురు సభ్యులతో కమిటీని నియమించింది. సభ్యులుగా కోస్టల్ మేనేజ్‌మెంట్ ప్రతినిధిని నియమించింది. ఈ అధికారుల బృందం రుషికొండను సందర్శించి నష్టం అంచనా వేయాలని కేంద్రం ఆదేశించింది. రెండు వారాల్లో ఆంధ్రప్రదేశ్‌కి వెళ్లి అంచనా వేయాలని కమిటీకి నెలకోజుల కాల పరిమితి విధించింది. హైకోర్టులో బుధవారం రుషికొండపై విచారణ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ న్యాయవాది దాఖలు చేసిన అఫిడవిట్‌లో ఈ ఉత్తర్వులను పేర్కొంది.

# ఏపీకి పొంచివున్న సూపర్ సైక్లోన్ ముప్పు

విశాఖపట్నం, నవంబర్ 29, ప్రభాతవార్త

బంగాళాఖాతంలో మరో ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. అండమాన్ నికోబార్ ద్వీప సముదాయం- థాయ్‌లాండ్ దక్షిణ ప్రాంతం గగనతలంపై ఏర్పడిన ఈ ఉపరితల ఆవర్తనం వచ్చే 29వ తేదీ నాటికి అల్పపీడనంగా మారుతుందని భారత వాతావరణ కేంద్రం తెలిపింది. క్రమంగా ఇది- తుఫాన్‌గా మారడానికి అనుకూల పరిస్థితులు నెలకొని ఉన్నాయి పేర్కొంది. డిసెంబర్ 1వ తేదీ నాటికి తుఫాన్‌గా ఆవిర్భవిస్తుందని ఐఎండీ అంచనా వేసింది. క్రమంగా అండమాన్ నికోబార్ ద్వీపానికి పశ్చిమ- వాయవ్య దిశగా కదులుతుందని, డిసెంబర్ 4 లేదా 5 తేదీల్లో ఏపీ తీరానికి సమీపిస్తుందని వివరించింది. దీని ప్రభావం ఈ నెల 1వ తేదీ నుంచి ఏపీ సహా తెలంగాణలోని పలు జిల్లాల్లో విస్తృతంగా వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ తుఫాన్‌కు మిఛౌంగ్ అని పేరు పెట్టారు. మయన్మార్ ఈ పేరును సూచించింది. ఈ ఏడాదిలో బంగాళాఖాతంలో ఏర్పడబోయే నాలుగో తుఫాన్ ఇదే అవుతుంది. హిందూ మహా సముద్రంలో ఇప్పటివరకు ఆరు తుఫాన్లు ఏర్పడ్డాయని ఈ తుఫాన్ ప్రభావంతో ఇప్పటికే అండమాన్ నికోబార్‌లో అతి భారీ వర్షాలు కురుస్తోన్నాయి. వర్ష తీవ్రతను దృష్టిలో ఉంచుకుని భారత వాతావరణ కేంద్రం ఆరెంజ్ అలర్ట్‌ను జారీ చేసింది కూడా. మరో 48 గంటల పాటు వర్షాలు పడొచ్చని తెలిపింది. చేపలవేటకు వెళ్లకూడదని మత్స్యకారులను హెచ్చరించింది. ఇదివరకు బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో ఇప్పటికే రెండు తెలుగు రాష్ట్రాల్లో చెదురుమదురుగా వర్షాలు పడ్డాయి. ఏపీలోని పల్నాడు, ప్రకాశం, కర్నూలు, నంద్యాల, నెల్లూరు, కడప, అన్నమయ్య రాయచోటి, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షపాతం నమోదైంది. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో చెదురుమదురుగా వర్షం కురిసింది. అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షపాతం నమోదైంది. హైదరాబాద్ సహా తెలంగాణ ఉత్తర ప్రాంతంలోని ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, ఆసిఫాబాద్, జగిత్యాల, కామారెడ్డి, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో భారీ వర్షాలు పడ్డాయి.

# సింహగిరి పై వరుణయాగం



సింహాచలం, నవంబరు 29ప్రభాతవార్త

రాష్ట్రములో సమృద్ధిగా వర్షాలు కురవాలని సింహగిరి పై వరుణయాగం అత్యంత వైభవంగా చేపట్టారు. ఈ మేరకు బుధవారం సింహచలేశుని ఆలయ క్షేత్ర పాలకుడు శ్రీత్రిపురాంతకస్వామివారి దేవాలయంలో స్వామివారికి అష్టోత్తర శతకలశాభిషేకం నిర్వహించారు. ఈఓ ఎస్.శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ ఈ యాగముతో విస్తారముగా వర్షాలు కురవాలని ఆకాంక్ష మాసంలో వరుణయాగం చేపట్టడం ఎంతో శుభ పరిణామమన్నారు. త్రిపురాంతకస్వామి ఆలయంలో జరిగే అన్ని ఉత్సవాలలో భక్తులను మరింతగా భాగస్వామ్యము చేయాలన్నారు. ఆయా పూజ కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు, బయ్యవరపు. రాధ,ఏఈఓలు పి.నరసింగరావు , నారసింహరాజు పాల్గొన్నారు. ఆలయ అర్చకులు రమణమూర్తి ద్వయం, వేదపండితుల సురేష్, సుబ్రహ్మణ్యం ,వేదపాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్ని సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉన్నాం అన్నది ముఖ్యం కాదు ఎంత అభివృద్ధి చేశామన్నదే ముఖ్యం

## ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు

యలమంచిలి, నవంబర్ 29, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో తులసి నగర్ సమీపంలో సామాజిక ఆరోగ్య కేంద్రం 50 పడకల ఆసుపత్రిని మూడు కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించారు దీనిని బుధవారం ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు మాట్లాడుతూ ఎంతకాలం ఎమ్మెల్యేగా పదవిలో ఉన్నది ముఖ్యం కాదని ఆ ప్రాంతం ఎంత అభివృద్ధి చేశామన్నదే ముఖ్యమని అన్నారు. యలమంచిలికి మునిసిపాలిటీలో నూతనంగా మూడు పిహెచ్‌సిలు నిర్మాణాలు జరుగుతున్నాయని వీటిలో 50 పడకల ఆసుపత్రి ఈ ప్రాంతంలో నిర్మాణం పూర్తి చేసుకున్నదని త్వరలోనే స్టేషన్ రోడ్డు ఆధునీకరణ పనులు చేపడుతున్నట్లు రోడ్డుకి అటు ఇటు మధ్యలో విద్యుత్ దీపాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తాను ఎమ్మెల్యేగా చేపట్టిన తర్వాత 100 కోట్లు వ్యయంతో మంచినీటి సదుపాయం త్వరలోనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు కూడా చేపడుతున్నట్లు తెలిపారు. యలమంచిలి పట్టణంలో మూడు ప్రాంతాలలో మార్నింగ్ ట్రాక్లు వ్యాయామానికి సంబంధించిన పరికరాలు కూడా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన తర్వాత ప్రధానంగా విద్య వైద్యం వ్యవసాయం మీదనే దృష్టి సారించారని అందులో మొట్ట మొదటిగా వైద్యం మీద రాష్ట్ర మతం మీద ఎక్కడ ఆసుపత్రిలో వైద్యులు లేదనే మాట రాకుండా ప్రతిచోట వైద్యులు నియమించారనీ తెలిపారు. యలమంచిలికి ఈ ప్రాంతంలో 50 పడకల ఆసుపత్రి రావడం ఎంత అదృష్టమని దీనిని వంద పడకల ఆసుపత్రిగా పెంచే విధంగా ప్రయత్నం చేస్తానని తెలిపారు. జిల్లా వైద్యాధికారులకు పూర్తిస్థాయిలో ఇక్కడ నుండి వైద్యం ప్రజలకు అందించే వీలుగా చర్యలు చేపట్టాలని తెలిపారు. మున్సిపల్ చైర్ పర్సన్ రమాకుమారి డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార్ వర్మ, ఎంపీపీ బోదుపు గోవింద్, మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్త బెజవాడ నాగేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్రయ్య దొర జిల్లా వైద్యాధికారులు ఎమ్మార్వో రాణి అమ్మాజీ మున్సిపల్ కమిషనర్ కొండలరావు, వైసిపి నాయకులు కర్రి శివ మున్సిపల్ కౌన్సిలర్లు మున్సిపల్ డిఈ వీరయ్య ప్రజా ఆరోగ్య శాఖ అధికారి శ్రీనివాసరావు, టౌన్ ప్లానింగ్ అధికారులు శ్రీలక్ష్మి యలమంచిలి ప్రభుత్వ వైద్య అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# గంజాయి నియంత్రణకై రంగంలోకి దిగిన సీపీ రవిశంకర్

## పక్కా సమాచారంతో టూటౌన్ పరిధిలో దాడులు -200 కేజీల గంజాయి స్వాధీనం -పార్సిల్ చేసి కొరియర్ ద్వారా రవాణా -నిందితుల పరారీ.. -గంజాయి నిల్వలు ఉంచిన ఇళ్లు సీజ్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో గంజాయిని పూర్తి స్థాయిలో నియంత్రించడానికి స్వయంగా విశాఖ పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్ రంగంలోకి దిగారు. విశాఖ కేంద్రంగా గంజాయిని పార్సిల్ చేసి కొరియర్ ద్వారా రవాణా జరుపుతున్నట్టు పక్కా సమాచారం అందడంతో దాడులు నిర్వహించారు. టూటున్ పరిధి అచ్చియ్యమ్మ పేటలోని ఓ ఇంట్లో నిర్వహించిన దాడుల్లో గంజాయి నిల్వలను గుర్తించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ రవిశంకర్ మీడియాతో మాట్లాడుతూ ఇంటిని అద్దెకు తీసుకుని గంజాయిని పార్సిల్ చేసి వివిధ రకాల కొరియర్ సర్వీసుల ద్వారా రవాణా జరుపుతున్నట్టు గుర్తించామన్నారు. పోలీసుల రాకను పసిగట్టిన నేరస్తులు పరారైయ్యారని, త్వరలోనే వాళ్ళను పట్టుకొంటామని అన్నారు. ఈ కేసులో ప్రమేయమున్న కొరియర్ సర్వీసులు నడిపే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. నిబంధనలను అనుసరించి కొరియర్ సర్వీసులు నడుపుకోవాలనిలేని పక్షంలో జైలుకి వెళ్లాల్సి వస్తుందని హెచ్చరించారు. అలాగే ఎటువంటి గుర్తింపు కార్డులు లేని వారికి ఇల్లులు అద్దెకు ఇవ్వకూడదని అలా ఇస్తే చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు ఉపయోగిస్తారని అన్నారు. గంజాయి నిల్వలు చేసిన ఇంటిని సీజ్ చేస్తున్నట్టు తెలిపారు. విశాఖలో గంజాయిని కూకిట వేళ్ళతో పెకిలించడానికి కృషి చేస్తామన్నారు. గంజాయిని నియంత్రించడానికి ప్రత్యేక బృందాలు పనిచేస్తున్నట్టు తెలిపారు. ఈ దాడుల్లో 200 కేజీల గంజాయి, పార్సిల్ బ్యాగులు, వేయింగ్ మిషన్‌ను స్వాధీనం చేసుకొన్నారు. సీపీతో పాటుగా డీసీపీలు శ్రీనివాసరావు, ఆనందరెడ్డి ఇతర అధికారులు ఉన్నారు.



మండలంలోని బంగారమ్మపేట సచివాలయం పరిధిలో జరిగిన ఏపీకి జగనన్న ఎందుకు కావాలని కార్యక్రమంలో అభివృద్ధి పనులు బోర్డును మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి ఆధ్వర్యంలో ఆవిష్కరించిన జడ్పిటిసి గోసలకాసులమ్మ కార్యక్రమంలో ఎండిఓ శ్రీనివాసరావు, ఈఓపీఆర్డి సత్యనారాయణ, పార్టీ నాయకులు ఎలమంచిలి తాతబాబు, లోడగల చంద్రరావు, సారకాసులు గోవిందు, గొర్ల బాబురావు, సర్పంచ్ అప్పలనర్స, కురుందాసు నానాజీ, కొండబాబు తదితరులు ఉన్న దృశ్యం. (నక్కపల్లి, ప్రభాతవార్త)

## ప్రతీ ఒక్కరూ మత్తు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి



శృంగవరపుకోట, నవంబర్ 29, ప్రభాతవార్త

ప్రతీ ఒక్కరూ మత్తు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ట్రైనీ కలెక్టర్ సహదీత్ వెంకట్ త్రినాగ్ తెలిపారు. మండలంలోని కొత్తూరు గ్రామంలో ఎస్.కోట ఎస్ఈబీ ఆధ్వర్యంలో పరివర్తన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ వెంకట్ త్రినాగ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజాన్ని ఏర్పరుచుకుందామని ఆయన తెలిపారు. నాటుసారా, గంజాయి, మాదకద్రవ్యాలు సేవించడం వల్ల భవిష్యత్తును కోల్పోతామని ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాలసి వస్తుందని తెలిపారు. అంతేకాకుండా సమాజంలో గుర్తింపు ఉండదని ఆత్మహత్యలకు కూడా పాల్పడుతారని ఆయన తెలిపారు. ఎస్ఈబీ అడిషనల్ ఎస్పీ ఎస్.వెంకటరావు మాట్లాడుతూ ముఖ్యంగా మత్తు, మాదకద్రవ్యాలకు యువత బానిసపడుతుందని దీని వల్ల మంచి భవిష్యత్తును కోల్పోతున్నారని ఆయన తెలిపారు. ముందు యువతలో మార్పు రావాలని ఆయన తెలిపారు. ఎస్ఈబీ అడిషనల్ ఎస్పీ ఎస్.వెంకటరావు మాట్లాడుతూ ముఖ్యంగా మత్తు, మాదక ద్రవ్యాలకు యువత బానిసపడుతుందని దీని వల్ల మంచి భవిష్యత్తును కోల్పోతున్నారని ఆయన తెలిపారు. ముందు యువతలో మార్పు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఎస్.కోట ఎస్ఈబీ సి.ఐ ఎస్.దర్యారావు మాట్లాడుతూ ఎస్.కోట ఎస్ఈబీ పరిధిలో ఉన్న ఎస్.కోట జామి మండలాల్లో పలు మార్పు పరివర్తన కార్యక్రమాలు నిర్వహించామని చాలా గ్రామాల్లో ప్రజల్లో మార్పు తీసుకొచ్చామని తెలిపారు. ప్రస్తుతం నాటుసారా తయారీ, అమ్మకాలను పూర్తిస్థాయిలో అరికట్టామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా బొడ్డవరలో ఏర్పాటు చేసిన పోలీస్ చెక్‌పోస్టును ట్రైనీ కలెక్టర్ వెంకట్ త్రినాగ్, ఎస్ఈబీ అడిషనల్ ఎస్పీ ఎస్.వెంకటరావులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఎస్‌పీ సి.ఐ ఎస.రాజేశ్వరి, ఎస్ఐఎ ఎస్.రమ్యశ్రీ, సిబ్బంది గ్రామ సర్పంచ్ పైలు, ప్రజలు పాల్గొన్నారు.

## నూతన విధానంలో చోడి పంట సాగు



పాచిపెంట, నవంబర్ 29, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లాలో వరి పంట కొయ్యటానికి వారం రోజుల ముందు నేలలో ఉన్న తేమను వినియోగించుకుని పంట పండించడానికి అవకాశం ఉన్నందున అలాగే వరి కొయ్యలలో చోడి సాగును పి.కొనవలస రైతుభరోసా కేంద్రం పరిధిలో ఉన్న చెరుకుపల్లి గ్రామంలో నూతన విధానాలని శ్రీకారం చుట్టారని మండల వ్యవసాయ అధికారి తిరుపతిరావు అన్నారు. ఈ సందర్భంగా రైతులకు ఉచితంగా విత్తనాలను వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన జిల్లాలో వరి కొయ్యలలో చోడి పంట సాగు ఇదే ప్రథమమని ఈ సంవత్సరం వర్షాభావ పరిస్థితుల వల్ల భూమిలో తేమ శాతం చాలా తక్కువగా ఉందని ఈ అతి తక్కువ నీటి వనరుతో జిల్లాలో ప్రథమంగా వరి కొయ్యలలో చోడి పంట సాగుకు ముందుకు వచ్చినందుకు రైతులకు అభినందులు తెలిపారు. భూమిని ఖాళీగా ఉంచకూడదని 365 రోజుల పాటు ఏదో ఒక పంటతో కప్పి ఉంచుకోవాలని అలా అయితే పోషకాలు బయటకు పోకుండా ఉంటారన్నారు. అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం 2023ను పరిష్కరించుకుని ప్రభుత్వమే చిరుధాన్యాలను కొనుగోలు చేస్తుందని కాబట్టి రైతులు చిరుధాన్యాల సాగుకు మరింత ముందుకు రావాలని తెలిపారు. ఈ సంవత్సరం రబీసీజన్లో చిరుధాన్యాల సాగును పెంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని ప్రభుత్వం మంచి మద్దతు ధరను కల్పించిందని రైతులు దీనిని గుర్తించాలని కోరారు. అనంతరం గ్రామ వ్యవసాయ సహాయకులు నాగమణిని కలిసి రైతులకు విత్తనాలను పంపిణీ చేశారు.

## ప్రజా సమస్యలు సకాలంలో పరిష్కరించాలి



గుర్ల, నవంబర్ 29, ప్రభాతవార్త

సచివాలయంలో ప్రజా సమస్యలను సకాలంలో పరిష్కరించాలని మండల ఉపాధ్యక్షుడు తోట తిరుపతిరావు సూచించారు. మండలంలోని గుజ్జింగివలస గ్రామంలో గల గ్రామ సచివాలయం రైతుభరోసా కేంద్రాలను బుధవారం ఆయన సందర్శించారు. సిబ్బంది హాజరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయం ద్వారా ప్రజలకు అన్ని రకాల సేవలను ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందన్నారు. సిబ్బంది సక్రమంగా పని చేస్తేనే ప్రభుత్వం లక్ష్యం నెరవేరుతుందన్నారు. విధి నిర్వహణలో అలసత్వం వహించరాదన్నారు. సంక్షేమ పతకాలు ఎంపికలో అర్హులైవరూ మిగిలిపోకుండా చూడాలన్నారు. రైతుభరోసా కేంద్రంలో మినుములు, రాగులు సబ్సిడీపై రైతులకు అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు సిబ్బంది తెలిపారు. విత్తనాలు, ఎరువులు కోసం రైతులు ఇబ్బంది పడకుండా చూడాలనా న్నరు. విధి నిర్వహణలో అలసత్వం వహించిన వారిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారం అవుతుందని ప్రజల్లో నమ్మకం ఏర్పడాలని అప్పుడే ప్రభుత్వంపై నమ్మకం ఏర్పడుతుందని అన్నారు.

## వచ్చే నెల 5 లోగా ఓటరు నమోదు కార్యక్రమం పూర్తి చేయాలి



రామభద్రాపురం, నవంబర్ 29, ప్రభాతవార్త

వచ్చే నెల 5లోగా ఓటరు నమోదు కార్యక్రమం పూర్తి చేయాలని తహశీల్దార్ సులోచన రాణి అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో విఆర్‌లకు అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డిసెంబర్ 5లోగా ఓటరు నమోదు చేయాలని భూ సర్వే వేగంగా పూర్తి చేసి రైతులకు న్యాయం చేయాలని చెప్పారు. డి పట్టా భూములు అనుభవిస్తున్న 20 భూమి సాగు చేసిన వారికి మండల 30 మందికి పట్టాలు సిద్ధం చేసి ఉన్నాయని పట్టాలు ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు చేతుల మదుగా అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్ఒలు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీలో చేరిన వైకాపా నాయకుడు



గరివిడి, నవంబర్ 29, ప్రభాతవార్త

చీపురుపల్లి మండలం మెట్టపల్లి గ్రామానికి చెందిన వైకాపా నాయకుడు, నవభారత్ పౌండేషన్ చైర్మన్, సోషల్ వర్కర్ ఉజ్జూరు హరి బీజేపీ తీర్థం పుచ్చు కున్నారు. విజయనగరంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి సమక్షంలో బీజేపీలో చేరారు హరిని పురందేశ్వరి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చీపురుపల్లి నియోజకవర్గ కో కన్వీనర్ మన్నపురి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఉజ్జూరు హరి బీజేపీలో చేరారు. జిల్లా బీజేపీ అధ్యక్షుడు నడికుదుటి ఈశ్వరరావు, ఇతర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## ఎల్.కోట గ్యాస్ లీకు పేలుడు ఘటనలో గాయపడిన మహిళ మృతి



లక్కవరపుకోట, నవంబర్ 29, ప్రభాతవార్త

మండలంలోని ఎల్.కోట మేజర్ పంచాయతీ గవరవీధిలో ఈ ఈ నెల 19వ తేదీ ఆదివారం ఉదయం గ్యాస్ లీక్ కారణంగా జరిగిన పేలుడులో గాయాలు పాలై కెజిహెచ్ లో చికిత్స పొందుతున్న తామరాపల్లి వెంకటలక్ష్మి (50) అనే మహిళా బుధవారం ఉండటం కెజిహెచ్‌లో మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. ఈమె మృతి వార్త తెలుసుకున్న సిఐటియు మండల నాయకులు తరిని వెంకట రమణ విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు తమ సంతాపం తెలియజేశారు. మిగిలిన వారు ఇంకా హాస్పటల్‌లో చికిత్స పొందుతున్నారు.


## రంగాపురంలో వైభవంగా కృష్ణమ్మ పేరంటాలు పండుగ



లక్కవరపుకోట, నవంబర్ 29, ప్రభాతవార్త

మండలంలోని రంగాపురం గ్రామంలో బుధవారం గ్రామ మాజీ సర్పంచ్ దాకవరపు ముత్యాలనాయుడు, గ్రామ పెద్దలు, నాయకులు ఆధ్వర్యంలో గ్రామ దేవత కృష్ణమ్మ పేరంటాలు పండుగ వేడుక మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి, ర్డా టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ళ బాలాజీ అప్పలరాంప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోళ్ళ లలితకుమారి దంపతులకు రంగాపురం గ్రామ పెద్దలు, తెలుగుదేశంపార్టీ నాయకులు సమక్షంలో మంగళవాయిద్యాలు నడుమ మహిళా కోలాటం, డీజీ సౌండ్స్ బారీ బాణ ంచాలు కాలుస్తూ అపూర్వ ఘన స్వాగతం పలికారు. పేరంటాలకు సాంప్రదాయ ప్రకారంగా పసుపు, కుంకుమలు, అపూర్వ ఘన స్వాగతం పలికారు. పేరంటాలకు సాంప్రదాయ ప్రకారంగా పసు, కుంకుమలు, చీర, జాకెట్ సమర్పించి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అమె చల్చని ఆశీర్వాదం తీసుకున్నారు. రాష్ట్రంలో ప్రతికూల పరిస్థితుల నుంచడి వ్యవసాయ అధారిత రైతాంగాన్ని కాడాలని వేసుకున్నట్లు తెలిపారు. కృష్ణమ్మ పేరంటాలు పండుగ వేడుక మహోత్సవంలో ఏర్పాటు చేసిన మహిళలు కోలాటం, గ్రామ కళాకారులు నృత్యాలు, కార్తీక మాసంలో బసవయ్యకు చదానా తినిపించడం, మొదలైనవి ప్రదాన ఆకర్షణగా నిలిచాయి. భక్తులు అందరికీ నిర్వాహకులు మద్యాహ ఏనం భారీ అన్న సమరాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్.కోట మండలపార్టీ మాజీ అధ్యక్షుడు టీడీపీ సీనియర్ నాయకులు శ్రీనాథు రాజేష్, కస్టర్ ఇన్‌చార్జి, మాజీ జడ్పీటీసీ కరెడ్ల ఈశ్వరరావు, ఎల్.కోట మండల పార్టీ అధ్యక్షుడు చొక్కాకుల మల్లునాయుడు, ఎల్.కోట మండల పార్టీ ప్రదాన కార్యదర్శి కొట్యాడ ఈశ్వరరావు, శాకాపేట గ్రామ పార్టీ అధ్యక్షుడు పి.ఎస్ కొట్టాన కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పవర్ లిఫ్టింగ్ పోటీల్లో జరాకీ బంగారు పతకం



విజయనగరం అర్బన్, నవంబర్ 29, ప్రభాతవార్త

బెంగుళూర్‌లో ఈ నెల 22 నుంచి 26వ తేదీ వరకు జరిగిన 28వ జాతీయ బెంచ్‌ప్రెస్ చాంపియన్‌షిప్‌లో విజయనగరానికి చెందిన ఎస్. జరా 69 కేజీల మహిళా విభాగంలో 90 కేజీల బరువు ఎత్తు బంగారు పతకం సాధించారు. ఆమెను ఒలిపింక్ అసోసియేషన్ అధ్యక్షుడు గురాన అయ్యలు అభినందించారు. భవిష్యత్‌లో మరిన్ని పతకాలు సాధించాలని సూచించారు.

## రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన జగన్



దత్తిరాజేరు, నవంబర్ 29, ప్రభాతవార్త

దత్తిరాజేరు రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్‌ను ఇంటికి పంపించే రోజులు అతి త్వరలోనే ఉన్నాయని పిఎసి సభ్యురాలు, మాజీ మంత్రి పడాల అరుణ అన్నారు. మండలంలోని కోమటిపల్లి గ్రామంలో ఉమ్మడి జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు మామిడి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ జెండాను బుధవారం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆమె సభలో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో నాలుగున్నర సంవత్సరంలో ఎక్కడ చూసిని భూ కుంభకోణం, ఇసుక మద్యం అవినీతి జరిగింది తప్ప అభివృద్ధి జరగలేదని వాళ్ల స్వార్థం కోసం పని చేశారే తప్ప ప్రజల కోసం ఏ రోజు పని చేయలేదని ఆమె అన్నారు. జగన్మోహన్‌రెడ్డి మాకే ఓటేయాలని అభివృద్ధి చేస్తామని ఓటు అడుతున్నారని గ్రామంల్లో ఉండే ప్రజలు ఆలోచన చేయాలని ధరలు పెంచినందుకు కరెంటు చార్జీలు పెంచినందుకు ఓటు వేయాలా ఆడపిల్లలు ఎక్కడ ఉన్నారు, నిరుద్యోగులు ఎక్కడ ఉన్నారు, మీ కంటికి కనిపించలేదా ఐదు సంవత్సరాలు ఒక టీచర్ పోస్టు, ఎస్.ఐ పోస్టు, కానిస్టేబుల్ పోస్టు, గ్రూప్ వన్ పోస్టు గాని నీవు ఏ పోస్టు తీసేవని ఓటు వేయమని అడుతున్నావు అది ప్రజలు నిలదీసే సమయం అసన్నమైందన్నారు. ఓటును డబ్బుకు అమ్ముడుపోవద్దని నిజాయితీ వ్యక్తులకి ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో గెద్ద రవి, జనసేన మండల అధ్యక్షుడు చప్ప అప్పారావు, మునకాల

## ప్రభుత్వ వైద్యుల నిర్లక్ష్యంతో మహిళ మృతి



సాలూరు, నవంబర్ 29, ప్రభాతవార్త

సాలూరు పట్టణ దాసరివీధికి చెందిన లీలాపు నాగమ్మ (49) అనే మహిళ అనారోగ్యంతో ప్రభుత్వాసుపత్రిలో చేరి మృతి చెందిన ఘటన బుధవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే... నాగమ్మకు ఆయాసం రావడంతో వారి బంధువులు గత రాత్రి తెల్లవారుజాము ప్రభుత్వాసుపత్రికి వైద్యం కోసం చేర్పించారు. ఆ సమయంలో నైట్‌షిఫ్ట్ డాక్టర్ సాయి అందుబాటులో లేకపోవడంతో సిబ్బంది మోహన్ ఎంఎన్ఒ, వెంకటరావు ఒటి అసిస్టెంట్, రోగికి వైద్యం అందించారని తెలిసింది. అయినప్పటికీ నాగమ్మకు సీరియస్‌గా ఉండటంతో ఉదయం షిఫ్ట్ డాక్టర్ శాంతి ప్రియ 10 గంటల సమయంలో వచ్చి వైద్య చికిత్స అందిస్తుంగా ఆ మహిళ మృతి చెందిందని నిర్ధారించారు. దీంతో మృతిని బంధువులు ఆగ్రహం చెంది సరైన సమయానికి డాక్టర్లు వైద్యం అందించి ఉంటే నాగమ్మ బతికి ఉండేదని ఇది ముమ్మాటికి ప్రభుత్వ డాక్టర్ల నిర్లక్ష్యమని ఆరోపించారు.

**వైద్య సిబ్బందిపై మృతిని బంధువులు దాడి**

నాగమ్మ చనిపోయిందని తెలిసి ఆమె బంధవు వైద్య సిబ్బంది మోహన్ వంశీ, వెంకటరావుపై దాడి చేశారని, నాపై కూడా దాడి చేయడానికి చూశారని అలా జరిగి ఉంటే నాకు తీవ్రమైన గాయాలు తగిలేవని డాక్టర్ శా ంతిప్రియ స్థానిక విలేకర్లకు వివరణ ఇచ్చారు.

## హౌసింగ్ ఇంజనీరింగ్ అధికారులతో ఆర్డీఓ సమీక్ష



గరుగుబిల్లి, నవంబర్ 29, ప్రభాతవార్త

కురుపాం నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు, హౌసింగ్ ప్రత్యేక అధికారి పాలకొండ ఆర్డీఓ ఎం.లావణ్య బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో హౌసింగ్ ఇంజనీరింగ్ అధికారులతో పేదలకు ఇల్లు నిర్మాణ కార్యక్రమం వాటి స్థితిగతుల వివరాలను అడిగి తెలుసుకుని అధికారులతో పేదలకు ఇల్లు నిర్మాణ కార్యక్రమం వాటి సి ్థతిగతుల వివరాలను తెలుసకున్నారు. ఎన్‌పిఎం, సీఎంఎవై ఎన్ని ఇల్లు మంజూరయ్యాయి అవి ఏస్థాయిలో నిర్మాణం జరుగుతున్నాయి. వాటి బిల్లులు ఎంతవరకు చెలి ంపులు జరిగాయని అడిగి తెలుసుకున్నారు. హౌసింగ్ అధికారులు రెవెన్యూ పొజిషన్ సర్టిఫికేట్లు ఇవ్వనందన బిల్లులు జాప్యం జరుగుతుందని తెలియజేశారు. అలాగే పిఎంఎవై ఇల్లు బిల్లులు గత రెండు నెలలు నుంచి చెల్లింపులు లేవన్నారు. ఆర్డీఓ ఎం.లావణ్య మాట్లాడుతూ మండల పరిధిలో లే అవుట్లు ఎన్ని ఉన్నాయి వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. గరుగుబిల్లి లేఅవుట్లు సంబంధించి 38 లబ్దిదారులకు దేవాదాయశాఖ సంబందించిన స్థల సేకరణ చేసినందున అభ్యంతరంతో ఏ ఒక్క లబ్దిదారులు ఇల్లు నిర్మాణ కార్యక్రమం చేపట్టలేదని హౌసింగ్ అధికారులు తెలియజేశారు. వీటి గురించి మండల తహశీల్దార్ మాట్లాడి సమస్య పరిష్కరిస్తామన్నారు. ఉల్లిభద్రలో 23 మందికి పట్టాలు ఇచ్చారు. అయితే అందులో 12 మంది లబ్దిదారుల స్థలాలలో వేరే వ్యక్తులు రేకులషెడ్ వేసుకుని ఆక్రమించికున్నారు. ఎన్నిసార్లు హౌసింగ్ అదికారులు రెవెన్యూ అధికారులకు తెలియజేసినప్పటికీ పరిష్కారం లేదన్నారు. పెద్దూరు లేఅవుట్‌లో ఇల్లు నిర్మాణ కార్యక్రమాలు పరిశీలించారు. ఎంపిడిఒ జి.పైడితల్లి, హౌసింగ్ డీఈ పి.మోహనరావు, ఏఈ వంగపండు అఖిల్, గ్రామ, వార్డు సచివాలయ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## రైతులతో రైతుబిడ్డ అనిపించుకున్న సిరిసహస్ర



విజయనగరం అర్బన్, నవంబర్ 29, ప్రభాతవార్త

బొబ్బిలి నియోజకవర్గం బాడంగి మండలం వాడాడ గ్రామంలో సిరిసహస్ర వరి కోతలు కోసే నేపథ్యంలో అక్కడ ఉన్న కూలీలను కోతల విషయం కనుగొని తన కూడా వారితో వరి కోతలు కోశారు. విజయనగరం జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు కుమార్తె ఈ మధ్య కాలంలో చిన్నశ్రీను సోల్జర్స్ అనే స్వచ్ఛంద సేవా సంస్థను స్థాపించి ఆపదలో ఉన్న వారికి తనవంతు సహయ సహకారాలు అందజేయడం తెలిసిందే అందులో భాగంగా ఆమె స్వయంగా ట్రాక్టర్‌ను నడుపుతూ వరి పంటను కోసి రైతు కూలీలతో మమేకమై వారి కష్ట సుఖాలను తెలుసుకుని కలిసి భోజనం చేస్తూ ఆనందాన్ని పంచుకున్నారు. తోటవాసు, జాకీర్ హుస్సేన్, రామకృష్ణ, గొట్టాపు శివ, గంటా సతీష్, జగదీష్, అభిరాం పాల్గొన్నారు.

## పేదవారికి ఉచిత వైద్య సేవలు అభినందనీయం : డిప్యూటీ స్పీకర్



విజయనగరం అర్బన్, నవంబర్ 29, ప్రభాతవార్త

సామాజిక సేవ ప్రతీ ఒక్కరిలోను కలగాలని డిప్యూటీస్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. బుధవారం వెంకటపద్మ పౌండేషన్ ద్వారా ప్రముఖ చిన్నపిల్లల వైద్యనిపుణులు డాక్టర్ వెంకటేశ్వరరావు దంపతులు పేదప్రజలకు సేవలు అందించడం అభినందనీయమన్నారు. వెంకటపద్మ ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యులుగా వెంటేశ్వరరావు దంపతులు వృత్తికే పరిమితం కాకుండా ఎన్నోఏళ్ళుగా రోటరీక్లబ్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. అందుకు వీరివురిని అభినందిస్తున్నామని తెలిపారు. వెంకటపద్మ పౌండేషన్ ఆధ్వర్యంలో పేద చిన్నారుల వైద్యం కోసం 20 బెడ్స్‌ను ఉచితంగా ఏర్పాటు చేయడే కాకుండా వైద్యాన్ని కూడా అందించాలనే లక్ష్యం ఎంతైనా శుభపరిణామమన్నారు. ఇలాగే మరిన్ని మంచి కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు రోటరీ క్లబ్ సభ్యులు కూడా పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ పైడితల్లిమ్మ వారి హుండీ లెక్కింపు

విజయనగరం నవంబర్ 29, ప్రభాతవార్త



శ్రీశ్రీశ్రీ ఉత్తరాంధ్ర ప్రజల అరాధ్యదైవం విజయనగరం ప్రజల కొంగుబంగారమైన శ్రీపైడితల్లమ్మవారి హుండీ లెక్కింపు కార్యక్రమం స్థానిక చరుదుగుడిలో నిర్వహించారు. బుధవారం దేవస్థానం ఆధ్వర్యంలో ఈ లెక్కింపు కార్యక్రమం ప్రక్రియ జరిగింది. అందులో భాగంగా 28 రోజులకు గాను చదురుగుడి హుండీల ద్వారా 29,31,972 నగదు, ఇరవై గ్రాములు బంగారం, 3.571 మిల్లిగ్రాముల వెండి భక్తుల నుంచి లభించింది. ఈ కార ్యక్రమం వివరాలను దేవస్థానం ఈవో కె.ఎల్.సుధారాణి తెలియజేశారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో రామతీర్థం ఈవో కిశోర్‌కుమార్, అర్చకులు, పైడితల్లి అమ్మవారి సిబ్బంది, పాలకమండలి సభ్యులు కూడా పాల్గొన్నారు.

## రాగి పంట ప్రాధాన్యత గూర్చి ఎడి పరిచయం

బొబ్బిలి, నవంబర్ 29, ప్రభాతవార్త



రాగి పంట విస్తారంగా పండించాలని ఎడి మజ్జి శ్యామసుందర్ రైతులకు తెలియజేసారు. బుదవారం మండలంలో అలజంగి గ్రామంలో రబీ సీజనులో రైతులు రాగి పంటపై అధిక శ్రద్ధతీసుకొని విస్తీర్ణం పెంచాలని ,దీనిపై తీసు కొవలసిన జాగ్రత్తలుపై రైతులకు ఎడి మజ్జి శ్యాసుందర్ తెలియజేసారు. ఈసీజన్‌లో ధాన్యం కొనుగోలుపై రైతులకు పూర్తిస్థాయి అవగాహన కలి ్పంచారు. క్వింటాల మద్దతు ధర 2183 రూపాయులుతో కొనుగోలు చేస్తారని అన్నారు రైతు గోనె సంచి ఉన్నచో బస్తాకు3.39 పైసలుపడుతుందని అన్నారు.హమాలీలు ఖర్చులుకింద17పైసలు ఇవ్వడం జరిగిందని అన్నారు.రవాణా ఖర్చులు టన్నుకు 250 రూపాయులు పౌరసరపాల సంస్థచెల్లిసు ్తదని అన్నారు. ధాన్యం రవాణా చేసే వాహనాలకు విధిగా జిపి ఎస్ ఉండాలని అన్నారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ సహయకులు పెంటలత, వేణుగోపాలనాయుడు ,రైతులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

## ఆంధ్రప్రదేశ్‌కి జగన్ ఎందుకు కావాలి



మెంటాడ, నవంబర్ 29, ప్రభాతవార్త

మండలంలోని కొండలింగాలవలస గ్రామం లో బుధవారం పాడి వరహాలమ్మ (సర్పంచ్) సిరిపురం నాగమణి అధ్యక్షతన జగన్ ఈ రాష్ట్రానికి ఎందుకు సీఎం ఎందుకు కావాలి అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అద్యక్షుడు రెడ్డి సన్యాసినాయుడు మాట్లాడుతూ నాలుగున్నరేళ్ల పరిపాలన జగన్మోహన్‌రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అర్హత ప్రామాణికంగా అందించడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు. 2014 సంవత్సరంలో టీడీపీకి ఓటు వేస్తే రైతు రుణమాఫీ చేస్తానని ప్రగల్భాలు పలికిన నాయకులు చెశారా, రాష్ట్రాన్ని 40 సంవత్సరాలు వెనక్కి వెళ్ళే దుస్థితి తీసుకొచ్చారని, జనసేన పార్టీ పార్టీ అసలు ఉందా అని ఎద్దేవా చేశారు. జనసేన, టీడీపీ ఈ రెండు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే మధ్యలో కూటమి నుంచి వెనుదిరిగిన వ్యక్తి పవన్‌కల్యాణ్ అని రాష్ట్ర ప్రజలు ఎవరు నమ్మరన్నారు. ఎవరు హయాంలో అభివృద్ధి జరిగిందో బహిరంగ చర్చకు సిద్దమా తెలుగుదేశం పార్టీ కల్లబొల్లి మాటలు ఎవరు నమ్మవద్దన్నారు. జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి ప్రమాణసీకారం చేసినప్పటి నుంచి బడుగు బలహీనవర్గాలు దళితులకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పథకాలు అందించారన్నారు. ముఖ్యమంత్రి ప్రత్యక్షంగా పరోక్షంగా లబ్దిదారు లకు పథకాలను నేరుగా చేరేటట్లు చేస్తూ వస్తున్నారని, నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేసుకోగలిగా మన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి సారిక ఈశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు రాయిపల్లి రామారావు, జడ్పీటీసీ లెంక రత్నాకర్, సచివాలయ కన్వీనర్ కనిమెరక త్రినాద్, ఎంపిడివో త్రివిక్రమారావు, సీనియర్ నాయకులు గేదెల సతీశ్వరరావు, గేదెల రామకృష్ణ, సచివాలయ సిబ్బంది గ్రామవాలంటీర్లు పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల పరిశీలన పారదర్శకంగా జరిపించాలి

విజయనగరం అర్బన్, నవంబర్ 29, ప్రభాతవార్త

విజయనగరం జిల్లాలో ఓటర్ల పరిశీలన పూర్తిస్థాయిలో పారదర్శకంగా జరిపించాలని తెలుగుదేశం పార్టీ నేతలు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మిని కోరారు. ఈమేరకు జిల్లాలోని ఆయా నియోజకవర్గాల కన్వీనర్లు బుధవారం జిల్లా కలెక్టర్ నాగలక్ష్మిని కలిసి వినతి పత్రం అందజేశారు. మృతి చెందిన వారి ఓట్లు తొలగింపు, డబుల్ ఎంట్రీలు వంటి వాటిని క్షుణ్ణంగా పరిశీలించి ఖచ్చితమైన ఓటరు లిస్టును తయారు చేయాలని కోరారు. అలాగే వలస వెళ్ళిన వారి ఓట్లను పూర్తిగా తొలగించాలని కోరుతూ ఈ విషయంలో అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ఖచ్చితమైన ఓటరు లిస్టును తయారు చేసే దిశగా కింది స్థాయి ఉద్యోగులు, అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కోళ్ళ లలితకుమారి, కర్రోతు బంగార్రాజు, కిమిడి నాగార్జున, కొండపల్లి అప్పలనాయుడు, విజయనగరం నియోకవర్గానికి సంబంధించి ఐవిపి రాజు తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్ యువగళం పాదయాత్ర విజయవంతం కావాలి

### టీడీపీ సీనియర్ నాయకుడు రవిశేఖర్ - రామతీర్థంలో 108 కొబ్బరి కాయలు కొట్టిన నాయకులు



నెల్లిమర్ల, నవంబర్ 29, ప్రభాతవార్త

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన రెండో విడత యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని కోరుతూ తెలుగుదేశంపారీ ్ట నాయకులు ప్రసిద్ద పుణ్యక్షేత్రం రామతీర్థం రామస్వామి వారి దేవస్థానం మెట్ల వద్ద బుధవారం 108 కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు చెల్లించారు. అలాగే చంద్రబాబుకు సంపూర్ణ ఆరోగ్యం ప్రసాదించాలని కోరుతూ ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. తూర్పుగోదావరి జిల్లా తుని కి చెందిన సూరిబాబు అనే వ్యక్తి మొక్కుకుని ఈ కొబ్బరి కాయలను సమకూర్చగా టిడిపి సీనియర్ నాయకుడు, పోల్ మేనేజ్‌మెంటు కోఆర్డినేటర్ సువ్వాడ రవిశేఖర్ ఆధ్వర్యంలో వాటిని మెట్ల వద్ద కొట్టి మొక్కను చెల్లించారు. ఈ సందర ్భంగా రవిశేఖర్ మాట్లాడుతూ చంద్రబాబునాయుడుకు, నారా లోకేష్‌కు ప్రజాదరణ, ప్రజల ఆశీస్సులు ఉన్నాయని అన్నారు. నారా లోకేష్‌కు అన్ని ప్రాంతాల్లోనూ యువగళం పాదయాత్రకు ప్రజలు తరలి వసు ్తన్నారని అన్నారు. రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమేనని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో రవిశేఖర్‌తో పాటు పార్టీ సీనియర్ నాయకుడు పతివాడ తమ్మినాయుడు, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, మండల కమిటి అధ్య క్షుడు కడగల ఆనంద్‌కుమార్, జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, నగర పంచాయితీ క్లస్టర్ ఇన్‌చార్జ్ అట్టాడ శ్రీధర్ (బుజ్జి), పార్టీ నాయకులు కోటపాటి తిరుపతిరావు, తాడ్డి సత్యనారాయణ, ఎస్సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, పార్టీ నాయకులు గొర్లె శ్రీనివాసరావు, దన్నాన శ్రీరామ్, గొర్లె జగన్నాథం, రెల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరిలో దైవ చింతన పెరగాలి

### టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు



నెల్లిమర్ల, నవంబర్ 29, ప్రభాతవార్త

ప్రతి ఒక్కరిలో దైవ చింతన పెరగాలని టిడిపి నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు అన్నారు. మండలంలోని వల్లూరు పంచాయితీ బొడ్డపేటలో నిర్మించిన షిర్డీ సాయి ఆలయంలో విగ్రహ ప్రతిష్టా మహోత్సవాలు ఆలయ ధర్మకర్త పున్నాన అప్పలనాయుడు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర ్భంగా ప్రతిష్టా మహోత్సవాలకు బంగార్రాజు, పార్టీ సీనియర్ నాయకుడు, పోల్‌మేనేజ్‌మెంటు నియోజక వర్గ కోఆర్డినేటర్ సువ్వాడ రవిశేఖర్, పార్టీ మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్ తదితరులు హాజరై షిర్డి సాయిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా బంగార్రాజు, రవిశేఖర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో దైవ చింతన పెరగాల్సిన అవసరం ఉందని అన్నారు. దైవ చింతన తో మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. ప్రతి గ్రామంలోనూ రామాలయంతో పాటు షిర్డి సాయి ఆలయాల నిర్మాణం చురుగ్గా సాగుతున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో రవిశేఖర్‌తో పాటు కడగల ఆనంద్‌కుమార్, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, ఎస్సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, పార్టీ నాయకులు పంచాది జగన్నాథం, లెంక సన్యాసిరావు, తలచిట్ల మహలక్ష్మినాయుడు, మజ్జి పెంటయ్య, పున్నాన రమణ


इंडियन बैंक ఇండియన్ బ్యాంక్

గాజువాక శాఖ
2-1-16, వి.వి. కృష్ణ ప్లాజా, ఎన్‌హెచ్-5, బిహెచ్‌పివి ఎదురుగా, రామ్‌నగర్, మింది రోడ్డు, విశాఖపట్నం. ఫోన్ : 0891-2700200

**స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన**

"APPENDIX- IV-A" ( రూలు 8(6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

ఈ విధంగా సాధారణంగా ప్రజలకు మరియు ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు నోటీసులు ఇవ్వడమైనది. క్రింద వివరించిన స్థిరాస్తి సెక్యూర్డు క్రెడిటార్, తనఖా పెట్టిన వీటిని **ఇండియన్ బ్యాంక్, గాజువాక శాఖ, విశాఖపట్నం** యొక్క అధీకృత అధికారి సాంకేతికంగా స్వాధీనతలోనికి తీసుకున్నారు. అమ్మకం **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే"** పద్ధతిపై **ది.30-12-2023**న అమ్మబడుతుంది. **ఇండియన్ బ్యాంక్, గాజువాక శాఖ, విశాఖపట్నం**కు బకాయి మొత్తం **రూ.44,92,292/- (అక్షరాల నలభై నాలుగు లక్షల తొంభై రెండు వేల రెండు వందల తొంభై రెండు రూపాయలు మాత్రము)** తదుపరి జమకూడు వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు మొ॥నవి. **ఋణగ్రహీత /తనఖాదారు(లు): 1. శ్రీ గొంపా వెంకటరావు (ప్రొప్రయిటర్), మెస్సర్స్ శ్రీ వెంకట సత్య సాయి ట్రేడర్స్**, డోర్ నెం.2-23ఎ, నిమ్మలపాలెం గ్రామం, కొత్తవలస మండలం, విజయనగరం జిల్లా - 535183. **2. శ్రీ గొంపా పోతు నాయుడు (హామీదారు)**, డి.నెం.2-5, వీరభద్రాపురం, నిమ్మలపాలెం గ్రామం, కొత్తవలస మండలం, విజయనగరం జిల్లా - 535183.

ఇ-వేలం ద్వారా అమ్మకానికి ప్రతిపాదించబడిన ఆస్తుల యొక్క నిర్దిష్ట వివరములు దిగువన పేర్కొనబడినవి

| ఆస్తి యొక్క పూర్తి వివరణ : | రిజర్వు ధర | ధరావత్తు | ఈ - వేలము తేది మరియు సమయం | ఆస్తిపై ఎన్‌కంబ్రెన్స్ |
|---|---|---|---|---|
| **రైస్‌మిల్‌తో గల ఆస్తి :** ఆంధ్రప్రదేశ్, విజయనగరం జిల్లా, కొత్తవలస మండలం, అప్పన్నపాలెం పంచాయితీ, దత్తి గ్రామ సర్వే నెం.3/4 లోని 871.2 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలం యావత్తు ఆస్తి **హద్దులు మరియు కొలతలు : తూర్పు :** విశాఖపట్నం నుండి అరకు పోవు రోడ్డు, **దక్షిణం :** జి. సూరిబాబు గారి భూమి, **పడమర :** జి. సూరిబాబు గారి భూమి, **ఉత్తరం :** ఎమ్. మల్లేశ్వరరావు గారి భూమి. <br> **ఆస్తి ఐడి నెం.: IDIB3226387230** | రూ. 51,50,000/- (అక్షరాల యాభై ఒక్క లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే) | రూ. 5,15,000/- (అక్షరాల ఐదు లక్షల పదిహేను వేల రూపాయలు మాత్రమే) | **30-12-2023** సమయం : ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు (బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్ల డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ అవసరం లేదు) బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/- (అక్షరాల పదివేల రూపాయలు) | లేదు |

ఇ-వేలంలో పాల్గొనడానికి ఇఎమ్‌డి మొత్తాన్ని చెల్లించడానికి చివరి తేది మరియు సమయం : ది.29.12.2023 & సాయంత్రం గం.5 :00 ని॥లకు

వేలం బిడ్ ఫారం మరియు నియమనిబంధన వివరములను మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ **MSTC LTD.** వారి వెబ్‌సైట్ (**www.mstcecommerce.com/auction/home/ibapi**) నందు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనుటకు చూడవలసినదిగా బిడ్డర్స్‌కు సలహానీయటమైనది. ఇ-వేలం పూర్తి విధానం సాంకేతిక సహాయం కొరకు **MSTC** హెల్ప్‌డెస్క్ నెం. 033-23400020/23400021/23400022 మరియు సర్వీసు ప్రొవైడర్‌లో లభించు ఇతర హెల్ప్‌లైన్ నెంబర్‌లను సంప్రదించండి. MSTC LTD. రిజిస్ట్రేషన్ స్టేటస్ కోసం దయచేసి **ibapiop@mstcecommerce.com** మరియు ధరావత్తు స్టేటస్ కోసం దయచేసి **ibapifin@mstcecommerce.com** సంప్రదించవచ్చును. ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఫొటోగ్రాఫ్ మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి **https://ibapi.in**ను సంప్రదించండి. మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణలకోసం హెల్ప్‌లైన్ నెంబర్ '18001025026' మరియు '011-41106131' నందు సంప్రదించండి. **https://ibapi.in** మరియు **www.mstcecommerce.com**లో వెబ్‌సైట్‌లోని ఆస్తికోసం చూస్తున్నప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి బిడ్డర్లు చూడగలరు.

ప్రదేశం : గాజువాక
తేది : 28-11-2023

సం/- అధీకృత అధికారి,
ఇండియన్ బ్యాంక్

# 'డబుల్ ఇస్మార్ట్'..మరో 100 రోజుల్లో..

డైనమిక్ డైరెక్టర్ పూరి జగన్నాథ్, ఉస్తాద్ రామ్ పోతినేని మోస్ట్ అవైటెడ్ సీక్వెల్ డబుల్ ఇస్మార్ట్ షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ప్రస్తుతం ముంబైలో జరుగుతున్న షూటింగ్‌లో ప్రధాన తారాగణం పాల్గొంటుంది.. బాలీవుడ్ స్టార్ హీరో సంజయ్‌దత్ పవర్‌ఫుల్ పాత్రను పోషిస్తున్న ఈచిత్రంలో కొందరు ప్రముఖ నటీనటులు కూడ ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు.. సినిమా విడుదల తేదీలో ఎలాంటి మార్పు ఉండదని మేకర్స్ మరోసారి స్పష్టం చేశారు. డబుల్ ఇస్మార్ట్ వచ్చే ఏడాది మార్చి 8న మహాశివరాత్రికి ప్రేక్షకుల ముందుకు రానుంది.. విడుదల తేదీని స్పష్టం చేయటానికి మేకర్స్ వందరోజుల కౌంట్‌డౌన్ పోస్టర్‌ను విడుదల చేశారు. పోస్టర్ రామ్ పోతినేని ట్రెండీ



హెయిర్‌డో, షేడ్స్ ధరించి సూపర్ స్టైలిష్ ఇంకా మ్యాసీవ్ అవతార్‌లో ప్రజెంట్ చేసింది.. షర్టు, జీన్స్‌తో జాకెట్ ధరించి, తుపాకీని పట్టుకుని టెర్రిఫిక్‌గా కన్పించారు రామ్.. అతని వెనుక చాలా వెపన్స్ ఉన్నాయి. సినిమాలో మనం చూడబోతున్న మాస్, యాక్షన్ వైబ్‌ను పోస్టర్ సూచిస్తోంది. ఇస్మార్ట్ శంకర్‌తో సహా పలు చిత్రాల్లో పూరీ జగన్నాథ్‌కు సెన్సేషనల్ మ్యూజిక్‌అందించిన మెలోడీ బ్రహ్మ మణిశర్మ డబుల్ ఇస్మార్ట్‌కు సంగీతం అందిస్తున్నారు. పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై పూరి జగన్నాద్, చార్మి కౌర్ నిర్మిస్తున్నారు.. సాంకేతికగా అత్యున్నత ప్రమాణాలతో హైబడ్జెట్‌తో డబుల్ ఇస్మార్ట్ రూపొందుతోంది.. ఈచిత్రానికి సంబంధించిన ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలనుత్వరలో మేకర్స్ వెల్లడించనున్నారు.. ఈచిత్రం తెలుగు,తమిళ, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది. .



# డిఫరెంట్ రోల్స్!

అందాల భామ రష్మిక మదన్న ఇటీవలకాలంలో తన ప్లానింగ్ డిఫరెంట్‌గా ఉండేలా ప్లాన్ చేస్తుందనే టాక్ విన్పిస్తోంది.. కమర్షియల్ మూవీస్ తోపాటు లేడీ ఓరియెంటెడ్ చిత్రాల్లో నటిస్తోంది.. అంతేకాకుండా కీలక పాత్రల్లోనటించే అవకాశం వస్తే ఏ మాత్రం మిస్‌కాకుండా చూసుకుంటోం దట.. చిన్న పాత్ర అయినా బలంగా ఉంటే చాలు నో అనకుండా చేస్తోంది.. కాగా సీతారామం మూవీలో అఫ్రీన్ రోల్‌లోఎంతగా మెప్పించిందో తెలిసిందే. అన్నిభాషలను బ్యాలెన్స్ చేస్తూ తన కెరీర్‌లో దూసుపోతుందనే వ్యాఖ్యలు విన్పిస్తున్నాయి.







అబుదాబి గ్రాండ్ ప్రిక్స్: ప్రియాంక చోప్రా..

క్రైమ్ సస్పెన్స్, థ్రిల్లర్ జానర్‌లో ఎన్నో చిత్రాలు వచ్చాయి.. మొదటిసారిగా క్లూస్‌టీం ప్రాముఖ్యతను చూపించేలా అథర్వ చిత్రాన్ని తెరకెక్కించారు. ఈమూవీని నూతలపాటి నరసింహ, అనసూయమ్మ సమర్పణలో పెగ్గోఎంటర్‌టైన్‌మెంట్స్‌బ్యానర్‌పై నిర్మించారు. ఈమూవీలో కార్తీక్ రాజు,సిమ్రాన్ చౌదరి, ఐరా హీరోహీరోయిన్లుగా నటించారు.. ఈచిత్రానికి మహేష్‌రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు.. సుభాష్ నూతలపాటి నిర్మించారు. విజయ., ఝాన్సీ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్లుగా వ్యవహరిస్తున్నారు. డిసెంబర్ 1న ఈచిత్రం థియేట్రికల్‌లోకి రాబోతోంది.. ఈ క్రమంలో హీరో కార్తీక్ రాజు మీడియాతో మాట్లాడారు.

# 'అథర్వ' చాలా కొత్తగా ఉంటుంది:

**అథర్వ ప్రయాణం ఎలామొదలైంది? మీ పాత్ర ఎలా ఉండబోతోంది?**

దర్శకుడు మహేష్‌రెడ్డి గారిని పది నిముషాలు కథ చెప్పమన్నాను.. కథ ఇంట్రెస్టింగ్‌గా ఉండటంతో ఆ చర్చలుమూడు గంటలపాటు జరిగాయి.. విన్న వెంటనే కథ బాగా నచ్చింది. అలా అథర్వను ప్రారంభించాం.. ఇందులో హీరో పాత్రకు ఆస్తమా ఉంటుంది. అందుకే పోలీసు అవ్వాలనేకోరిక ఉన్నా కాలేకపోతాడు.. చివరకు క్లూస్ టీంలో జాయిన్ అవుతాడు..



**నిర్మాణ విషయంలో నిర్మాతలు ఎలా సహకరించారు?**

నిర్మాతలు (శ్రీనివాస్, సుభాష్) ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మించారు. సిని మాకు సెట్లు కావాలంటే సెట్ల వేయిం చారు. మూవీ కోసం చాలా కష్టపడ్డారు. ఖర్చుకు ఎక్కడా వెనుకాడలేదు.

**చిత్రంలో ఉండే కొత్త పాయింట్ ఏంటి?**

క్రైమ్,సస్పెన్స్ థ్రిల్లర్ అన్నీ కూడ ఒకే ఫార్మాట్‌లో ఉంటాయి.. కానీ ఈ మూవీ లోఎలాంటి క్లూస్ లేని ఓ కేసుని ఎలా పరిష్కరించారు అనేది ఆసక్తికరంగా ఉంటుంది... అదే ఈసినిమాలో కొత్త పాయింట్.

**ఇలాంటి సినిమాల్లో నటించటం ఎలాంటి అనుభూతిని ఇచ్చింది?**

ఇలంటి జానర్‌లో నటించే టైంలో ఎక్స్‌ప్రెషన్స్ చాలా ఇంపార్టెంట్.. మన నటన మీదే సినమా అంతా ఆధారపడి ఉంటుంది... నాకు ఈపాత్ర ఛాలెంజింగ్‌గా అన్పించింది.

**ఈ చిత్రంలో హీరో, హీరోయిన్ల పాత్ర ఎలా ఉంటుంది?**

క్రైమ్ జర్నలిస్టు (సిమ్రాన్ చౌదరి)గా ఒకరు. సినిమాలో సినిమా హీరోయిన్ (ఐరా)గా మరొకరు నటించారు. రెండు పాత్రలకు చాలా ఇంపార్టెన్స్ ఉంటుంది. సిమ్రాన్ చౌదరి పాత్రకు, నా క్యారెక్టర్‌కు చిన్న ఫ్లాష్‌బ్యాక్ సీన్ కూడ ఉంటుంది.

**ఈసినిమాను చూసిన తర్వాత క్లూస్‌టీం ఎలా స్పందించింది?**

క్లూస్ టీం కోసం స్పెషల్‌గా షోను వేయించాం.. మూవీని చూసిన వారంతా సంతోషించారు. జనరల్‌గా వాళ్ల క్రైమ్ థ్రిల్లర్‌లను చూడరంట.. కానీ మా అథర్వను చూసి మెచ్చుకున్నారు.. క్లూస్‌టీం ఆఫీసర్లు కార్తీక్ రాజు పాత్రలా ఉండాలని కాంప్లిమెంట్ ఇచ్చారు.

**'కౌసల్య కృష్ణమూర్తి' తర్వాత గ్యాప్ వచ్చింది?**

కౌసల్యా కృష్ణమూర్తి తర్వాత చాలా ఆఫర్లువచ్చాయి.. కానీ ఆ తర్వాత కరోనా వల్ల గ్యాప్ వచ్చింది. ఇపుడు అచితూచి కథలు ఎంచుకుంటున్నాను.. ఏ చిన్న తప్పు జరగకుండా చూసుకుంటున్నాను.. డిసెంబర్7 నుంచి కొత్త సినిమాను ప్రారంభిస్తున్నాను.. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీలో ఓసినిమా కంప్లీట్ చేశాను..

**ఎలాంటి జానర్‌లో సినిమా చేయాలని ఉంది?**

ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ జానర్‌లో ఈ మూవీని చేయాలని ఉంది.. ఈవివి సత్య నారాయణ గారి స్టైల్‌లో ఓ సినిమాను చేయాలని ఉంది.. కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రాలు చేయాలని ఉంది.

# ధోని నుంచి సర్‌ప్రైజ్ గిఫ్ట్

యూత్‌స్టార్ నితిన్ హీరోగా శ్రీలీల హీరోయిన్‌గా తెరకెక్కుతున్న చిత్రం ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్.. ఈచిత్రానికి వక్కంతం వంశీ దర్శకత్వం వహిస్తున్నారు. ట్రైలర్‌తో మంచి బజ్ ఏర్పరచుకున్న ఈచిత్రంయూనిట్ ఇపుడు ప్రమోషన్స్ వేగం పెంచేసింది.. ఈతరుణంలో నితిన్‌కు ఓ సర్‌ప్రైజ్ ఎదురైంది.. క్రికెట్ లెజండ్, భారత జట్టు మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోని నుంచి రావటం విశేషం.. తన ఆటో





గ్రాఫ్ ఉన్న ఓ టీషర్ట్ రావటం జరిగింది.. దీంతో నితిన్ ఈ హ్యాపీ మూమెంట్‌ను ఆ టీషర్ట్ పట్టుకునిఉన్న ఫొటోను షేర్ చేశారు. ఇపుడిది ఇండస్ట్రీలోవైరల్‌గా మారింది. కాగా ఎక్స్‌ట్రా ఆర్డినరీమ్యాన్ డిసెంబర్ 8న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# 'డంకీ'లో తాప్సీతో కుస్తీ సీన్...



షారూక్‌ఖాన్, రాజ్‌కుమార్ హిరాణి కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రం 'డంకీ'..రీసెంట్‌గా లుట్ పుట్ గయా. అనే సాంగ్‌ను డంకీ డ్రాప్2గా మేకర్స్ రిలీజ్ చేసిన సంగతి తెలిసిందే. హార్డీ పాత్రలో షారూక్. మను పాత్రలో తాప్సీ మధ్య ఉండే ప్రేమను తెలియజేసే ఈ పాటకు వరల్డ్‌వైడ్‌గా అమేజింగ్ రెస్పాన్స్ వచ్చింది. ఫ్యాన్స్, సినీ ప్రేక్షకులతోపాటు సంగీతాభిమానులు సైతం ఈ పాటకు ఫిదా అయ్యారు.. ఇపుడు మరోసారి జవాన్ సినిమాలో కుస్తీ గ్రౌండ్ మ్యాజిక్‌ను షారూక్ డంకీలోనూ తాప్సీతో రిపీట్ చేస్తున్నారు. ఈవిషయం తెలిసిన నెటిజన్స్, దీని గురించి సోషల్ మీడియా లో మాట్లాడుకుంటున్నారు.. షారూక్, దీపిక మధ్య జవాన్ మూవీలో చూపించిన కుస్తీ సీన్ ఎంత పాపుల్ అయ్యిందో మనకు తెలిసిందే.. ఇపుడు అదే మ్యాజిక్‌ను డంకీలోనూ రిపీట్ చేయబోతున్నారు కింగ్‌ఖాన్.. దీని గురించి ఫ్యాన్స్ చాలా ఎగ్జయిట్ అవుతూ షారూక్ సరికొత్త రొమాంటిక్ పంథాను కనుగొన్నారని

యువసామ్రాట్ అక్కినేని నాగచైతన్య 'దూత' వెబ్‌సిరీస్‌తో ప్రేక్షకులను అలరించటానికి సిద్ధమయ్యారు. 'దూత' నాగచైతన్య నటించిన తొలి వెబ్‌సిరీస్ కావటంతో దీనిపై ప్రేక్షకుల్లో చాలా ఆసక్తినెలకొంది.. సూపర్ నాచురల్‌థ్రిల్లర్‌గా రూపొందిన ఈ వెబ్‌సిరీస్‌కు క్రియేటివ్ డైరెక్టర్ విక్రమ్ కె.కుమార్‌దర్శకత్వం వహించారు. ప్రియా భవానీశంకర్, పార్వతి తిరువోతు, ప్రాచీ దేశాయ్ ఇతర కీలకపాత్రల్లో నటించారు. నార్త్‌స్టార్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రై.లి. బ్యానర్‌పై నిర్మాత శరత్‌మరార్ ఈ వెబ్‌సిరీస్‌ను ప్రతిష్ఠాత్మకంగా నిర్మించారు. డిసెంబర్ 1న ప్రైమ్ వీడియోలో తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఈ సిరీస్ ప్రసారంకానుంది.. ఈ నేపథ్యంలో విక్రమ్ కె.కుమార్ మీడియాతో మాట్లాడారు.

# జర్నలిస్టు లాంటి గట్స్ పాత్రలో నాగచైతన్య కన్పిస్తారు

**'దూత'తో ప్రేక్షకులకు ఎలాంటి అనుభూతిని పంచబోతున్నారు?**

13బి తర్వాత నేను సూపర్ నాచురల్ జోనర్‌లో సినిమాలుచేయలేదు.. నిజంగా ఆ జానర్‌నుమిస్ అయ్యాను.. వెబ్ నుంచి ఇలాంటి అవకాశం ఇచ్చిన నేపథ్యంలో లాంగర్ ఫార్మాట్‌లో ఇలాంటి జానర్‌ను చేయాలని అనుకున్నాను.. దూత ఆలోచన ఎప్పటి నుంచో ఉంది. నాగచైతన్య గారికి చెప్పాను.. ఆయనకి చాలా నచ్చింది.. .తర్వాత స్క్రీన్‌ప్లే చేశాను.. ఇదొక సూపర్ నాచురల్‌థ్రిల్లర్... చాలా మలుపులు ఉంటాయి.. లాంగర్ ఫార్మాట్‌లో ప్రతి ఎపిసోడనకి ఒక మలుపు ఉండాలి... కథతోపాటు ప్రేక్షకుడిని చివరి వరకూ తీసుకెళ్లాలి. ఇది పెద్ద సవాల్.రైటింగ్ ప్రాసెస్‌ను చాలా ఎంజాయ్ చేశాను. ఈ షోపై ప్రేక్షకుల స్పందన తెలుసుకోవటానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను.



**'దూత' నేపథ్యం ఏంటి?**

ధూత అంటే మెసేంజర్.. ఒక సంఘటనను ప్రజల వద్దకు చేరవేసే జర్నలిస్టు కూడ దూతనే.. ఇది ఒక జర్నలిస్టు నేపథ్యంలో జరుగుతుంది.

**దూత ఆలోచనని వెబ్ కోసమే అనుకున్నారా?**

దూత ఆలోచన ఎప్పటి నుంచో ఉంది. ఆ లోచనను స్క్రీన్‌ప్లేగా రాసుకున్నపుడు మాత్రం వెబ్ సిరీస్‌ను దృష్టిలో పెట్టుకునే రాశాను.కొన్ని ఆలోచనలు రెండుగంటలకే సరిపోతాయి.. ఇంకొన్ని ఆలోచనని చాలా విస్తృతంగా చూపించవచ్చు.. దూత ఆలోచనకు ఎనిమిది ఎపిసోడ్లను హోల్డ్‌చేసే బలం ఉంది.

**వెబ్‌సిరీస్ చేయటం ఎలా అన్పించింది?**

ఓటీటీకి ఓ గొప్ప సౌలభ్యం ఉంది.. ఇపుడు విడుదల అవుతున్న దూత దాదాపు 240 దేశాల్లో ప్రసారం కానుంది.. ప్రపంచంలో నలుమూలలా ప్రేక్షకులుచూస్తారు.. మనం కొరియన్, ఫారిన్ షోస్ చూస్తుంటాం. మన తెలుగు షో కూడ వాళ్ల చూడాలనే ఆసక్తి మనకి ఉంటుంది.. దూత సూపర్ నాచురల్ జానర్.. ఇలాంటి జానర్‌కు ప్రపంచ వ్యాప్తంగా ఫ్యాన్స్ ఉన్నారు.. మన షోను కూడ వాళ్ల ఎంజాయ్ చేయటం మంచి అనుభూతి.

**నాగచైతన్యకు కథ చెప్పినపుడు ఆయన రియాక్షన్ ఏంటి?**

నేను, చైతు మంచి ఫ్రెండ్స్.. మూడోసారి కలిసి పనిచేశాం.. మనం చేసిన సమయంలోనే చైతుకి ఓ హారర్ కథ చెప్పాను.. అయితే తనకి ఘోస్ట్ స్టోరీస్ అంటే భయం.. హారర్ కథలు వద్దురా నాకు భయం అన్నారు (నవ్వుతూ).. దూత కథ మాత్రం తనకి చాలా నచ్చింది.. ఇదిసూపర్ నాచురల్ థ్రిల్లర్ ఫిక్షనల్ స్టోరీ.

**నాగచైతన్యను డిఫరెంట్ లుక్‌లో చూపిస్తున్నారు కదా.. లుక్ విషయంలో ఎలాంటి కేర్ తీసుకున్నారు?**

దూతకి ముందు ఆయన థాంక్ యు సినిమా చేశారు.. అందులో గడ్డం ఉంటుంది.. అంతకు ముందు చేసిన సినిమా లవ్‌స్టోరీలోకూడ గడ్డంతో కన్పించారు. తను గడ్డంలో చాలా అందంగా కన్పిస్తారు.. నాకు కూడ చైతుని గడ్డం లుక్‌లోనేచూడటం ఇష్టం.. అయితే దూతకి వచ్చేసరికి కొంచెం కొత్తగా ప్రయత్నిద్దాం అన్నారు. క్లీన్ గడ్డంలో కన్పిస్తా ఎలా ఉంటుందో చూడు అన్నారు. .అలా ఒక ఫొటో పంపించారు. క్లీన్ షేవ్.. మీసంలో చాలా అద్భుతంగా కన్పించారు.. అదే లుక్‌ని ఫిక్స్ అయ్యాం..

**జర్నలిస్టు పాత్ర నేపథ్యంలో.. ఫిక్షనల్ స్టోరీ. ఇది చాలా వైవిధ్యంగా అన్పిస్తుంది కదా?**

జర్నలిసుట అంటే చాలా పవర్‌ఫుల్ రోల్.. ప్రజాస్వామ్యంలో జర్నలిజం ఒక మూలస్థంభం.. అందులోనూ ఇన్వెస్టిగేటివ్ జర్నలిజంలో చాలా రిస్క్ ఉంటుంది. ఆ వృత్తిలో ఉండాలంటే చలా గట్స్ కావాలి.. అందరూ ఆ పని చేయలేరు.. ఈకథలో అలాంటి పాత్రని చాలా అద్భుతంగా చిత్రీకరించటం జరిగింది. ఈ సూపర్ నాచురల్ థ్రిల్లర్‌లో చాలా లేయర్లు ఉన్నాయి.. అవి ప్రేక్షకులకు తాజా థ్రిల్లింగ్ ఎక్స్‌పీరియన్స్‌ను ఇస్తాయి.

**మీకు ఇష్టమైన వెబ్‌సిరీస్‌లు?**

ఫ్యామిలీ మ్యాన్, పాతల్ లోక్, స్కాం, జూబ్లీ ఇలా చాలా షోస్ ఇష్టం.

# అభిమానుల రుణం తీర్చుకోలేను: 'సుడిగాలి' సుధీర్

బుల్లితెరపై సుడిగాలి సుధీర్‌కు ఉన్న క్రేజ్ తెలిసిందే.. ఆయన ఇపుడు హీరోగా నటించిన చిత్రం కాలింగ్ సహస్ర.. షాడో మీడియా ప్రొడక్షన్స్, రాధా ఆర్ట్స్ పతాకాలపై అరుణ్ విక్కిరాలా దర్శకత్వంలో రూపొందుతోది.. విజేష్ తయాల్, చిరంజీవి పమిడి, వెంకటేశ్వర్లు కాటూరి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. సుధీర్‌సరసన డాలీషా హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రాన్ని డిసెంబర్ 1న విడుదల చేస్తున్నారు. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను బుధవారం నిర్వహించారు.. జేడీ చక్రవర్తి, దర్శకుడు దశరథ్, బొమ్మరిల్లు భాస్కర్ ముఖ్యఅతిథులుగా విచ్చేశారు.. సుడిగాలి సుధీర్



మాట్లాడుతూ, నాకు మంచి పాత్రను, సవాల్‌తో కూడుకున్న పాత్రను ఇచ్చిన అరుణ్‌గారికి ధన్యవాదాలు అన్నారు. నాలోని ఇంకోకోణాన్నిచూపించేపాత్ర వచ్చిందన్నారు. డాలీషాతో పనిచేయటం ఆనందంగా ఉందన్నారు. ఆమె నటిస్తూ ఉంటే ఎంతో కాంపిటేటివ్‌గా అన్పించిందన్నారు. బెక్కెం వేణుగోపాల్‌గారు మా చిత్రం ప్రమోట్‌లో సాయం చేశారనాననరు. మంచి థియేటర్లలో విడుదల చేసేలా హెల్ప్‌చేశార్నారు.. అందరికీ ఎప్పటికీ రుణపడిఉంటానని అన్నారు. ఎన్ని జన్మలు ఎత్తినా ఆ రుణం తీర్చుకోలేనని అన్నారు.'గాలోడు' సినిమా అభిమానుల వల్లే హిట్ అయ్యిందని తెలిపారు. ఇకపై కొత్త కంటెంట్, మంచి సినిమాలు తీస్తానన్నారు. 1వ తేదీన మా సినిమాను చూడండి అని కోరారు. కార్యక్రమంలో నిర్మాత బెక్కెం వేణుగోపాల్, విజేష్ తయాలన, వెంకటేశ్వర్లు కాటూరి, దర్శకుడు దశరద్, బొమ్మరిల్లు భాస్కర్, నందినీరెరడ్డి, అరుణ్ విక్కిరాల, జెడి చక్రవర్తి, డాలీషా, బలగం వేణు,విరాజ్ అశ్విన్ తదితరులు ప్రసంగించారు.

## తలవరం హైస్కూల్ విద్యార్థికి బంగారు పతకం

వీరఘట్టం, నవంబర్ 29 ప్రభాతవార్తటఎటఎట



గుంటూరు జిల్లా నరసరావుపేటలో ఈ నెల 26 నుంచి 28వ తేదీ వరకు జరిగిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్స్, ఖోఖో గేమ్‌లో మండలంలోని తలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని వంజరాపు సత్యవతి బంగారు పతకం సాధించింది. పాఠశాలకు ఎంతో పేరు ప్రతిష్టలు తీసుకు వచ్చిన సత్యవతిని ప్రధానోపాధ్యాయులు ఉప్పాడ అప్పారావు, వ్యాయామ ఉపాధ్యాయులు మజ్జి రామకృష్ణ, వై.ధనలక్ష్మి, ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామపెద్దలు, యువకులు ప్రత్యేకంగా అభినందించారు.

## లక్ష కుంకుమార్చన

సంతకవిటి, నవంబర్ 29 ప్రభాతవార్త



మండలంలో మద్దుర శంకర అగ్రహారంలో వెలసియున్న శ్రీరామసహిత సత్యన్నారాయణ స్వామి వారి దేవాలయం 1889 సంవత్సరంలో ఈ ఆలయం వెలిసింది. కార్తీకమాసంలో ఏకాదశి రోజు ఎక్కడ వేల సంఖ్యలో భక్తులు వస్తుంటారు. ఇక్కడ ఆలయం బాగా ప్రసిద్ధి చెందింది. చుట్టుప్రక్కల గ్రామస్తులు వచ్చే ఇక్కడ సత్యన్నారాయణ స్వామి వ్రతం కార్తీకమాసంలో చేసుకుంటారు. ఈ సంవత్సరం గురువారం నాడు మన దేవాలయంలో లక్ష కుంకుమార్చన చేయబడును. ఈ అర్చనను వేద పండితులచే నిర్వహించబడుతుంది. కావున ఎవరైనా పూజలు చేయవల్సిన భక్తులు లక్ష కుంకుమార్చనకు రావాలనుకుంటున్న భక్తులు గురువారం రావల్సిందిగా దేవాలయ ధర్మకర్తలు తెలిపారు.

## డిసెంబర్ 9న భారత్ గౌరవ్‌యాత్ర

**-ఐఆర్‌సిటిటిసి ఏరియా ఆఫీసర్ చంద్రమోహన్**

ఆముదాలవలస, నవంబర్ 29 ప్రభాతవార్త



భారత్ గౌరవ్‌యాత్ర ప్రత్యేక రైలు డిసెంబర్ 9న సికింద్రాబాద్‌లో ఉదయం 10.00 గంటలకు బయలుదేరి రాత్రి 11.30 పెందుర్తి, విజయనగరంలో బోర్డింగ్, డిబోర్డింగ్ ఉంటుందని ఏరియా మేనేజర్ చంద్రమోహన్ బిష తెలిపారు. బుధవారం రైల్వే రెస్టు హౌస్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ పుణ్యక్షేత్ర యాత్ర పూరీ, కాశీ, అయోధ్య వంటి పుణ్యక్షేత్రాలను దర్శించేందుకు ప్రత్యేక రైలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ సారి రైల్లో ప్రత్యేకతలు ఎకానమీ, స్టాండర్డ్‌తో పాటు కంఫర్ట్ బోగీలు కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ ప్రయాణం 9వ తేదీన పెందుర్తిలో బోర్డింగ్ విజయనగరంలో డిబోర్డింగ్ ఉంటుందని, ప్రయాణంలో ఎనిమిది రాత్రులు తొమ్మిది పగళ్లు ఉంటాయని వివరించారు. సాధారణ క్లాసుకు 15,200, థర్డ్ ఏసీ 24వేలు, సెకండ్ ఏసీ 31500, ప్రయాణీకుడు ఒక్కంటికి టిక్కెట్ ధర ఉంటుందన్నారు. 5 నుంచి 11 ఏళ్ల పిల్లలకు రాయితీ టిక్కెట్ సాధారణకు 14,200, థర్డ్ ఏసీ 22,900, సెకండ్ ఏసీ 30,100 రూపాయలు ఉంటుందన్నారు. ఈ వ్యత్యాసం టిక్కెట్ ధరల్లోనే తప్ప పుణ్యక్షేత్రాలు దర్శించునప్పుడు ఉండదని వివరించారు. ప్రయాణీకులకు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనంతో పాటు రైలు హోల్టింగ్ సమయంలో వసతి సౌకర్యం టిక్కెట్ ధరను బట్టి ఉంటుందన్నారు. విజయనగరం నుంచి పూరీ వరకు ఎక్కడ ఆగదని తెలిపారు. పూరీలో శ్రీజగన్నాథ్ ఆలయం దర్శనం ఉంటుందన్నారు. రైలు ప్రయాణీకులకు విష్ణుపాదం దేవాలయం, వారణాశిలో కాశీ విశ్వనాథ విశాలాక్షి, అన్నపూర్ణదేవి ఆలయాల దర్శనం గంగాహారతి ఉంటుందన్నారు. అలాగే అయోధ్యలో రామజన్మభూమి, హనుమాన్ గ్రహీ మరియు సరయునది గంగహారతి ఉంటుందన్నారు. ప్రయాగ్‌లో త్రివేణి సంగమం హనుమాన్ మందిర్ మరియు శంకర్ విమాన మండపం, ఐఆర్‌సిటిసి ప్రత్యేక వాహనాలలో వెళ్లి దర్శనం కల్పిస్తామని వివరించారు. ప్రయాణీకులకు ఐఆర్‌సిటిసి ఆధ్వర్యంలో అన్ని జాగ్రత్తలు తీసుకుంటామన్నారు. తిరుగు ప్రయాణం 17వ తేదీన వారి బోర్డింగ్ స్థానాలకు సురక్షితంగా చేరుస్తామన్నారు. ఈ ప్రత్యేక పుణ్యక్షేత్రాలు దర్శించే రైలుకు దర్శనం చేసుకునేవారు 8287932218, 9281495847, 9701085461 నంబర్లకు సంప్రదించి టిక్కెట్లు రిజర్వేషన్ చేసుకోవాలని కోరారు. ఆన్‌లైన్ ద్వారా ఐఆర్‌సిటిసి టూరిజం కామ్ సైట్‌లో టిక్కెట్ బుక్ చేసుకోవచ్చని తెలిపారు. ఆయనతో పాటు స్టేషన్ మేనేజర్ మొదలవలస రవి, కమర్షియల్ ఆఫీసర్ గణేష్ తాపా ఉన్నారు.

## వైకాపా పాలనలో అన్ని వర్గాలకు సంక్షేమం

సోంపేట, నవంబర్ 29 ప్రభాతవార్త



మండలం జింకిభద్ర గ్రామ పంచాయతీ సచివాలయం పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కి జగన్ ఎందుకు కావాలంటే అనే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సోంపేట మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు డాక్టర్ నిమ్మన దాసు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా నాలుగున్నర సంవత్సరాల కాలంలో అర్హులైన నిరుపేద ప్రజలకు జీవన ప్రమాణాలు పెంచుతూ, అలానే ఇప్పుడు మన ప్రభుత్వ పాఠశాలలు కార్పోరేట్ స్థాయిలో ఉన్నదని ఇంగ్లీష్ మీడియం విద్య ఆన్‌లైన్ క్లాస్‌లు, మెరుగైన తరగతి గదులు ఫర్నీచర్ సరిపడా ఉపాధ్యాయులు, విద్యార్థి, విద్యార్థునులకు పోషకాహారం మన జగనన్న అందిస్తున్నారని పేదవాడికి ఉచిత కార్పోరేట్ వైద్యం ఆరోగ్య శ్రీ ద్వారా అందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దానుతో పాటు సర్పంచ్ తామాడ పద్మావతి శేఖర్, జెడ్పీటీసీ ప్రతినిధి తడక జోగారావు, మండల అధ్యక్షులు శిలగాన భాస్కరరావు, వైస్ సర్పంచ్ సాహుకారి జాని, వార్డు మెంబర్లు పోకల బాబూరావు, పెద్దకోట అనంత్, ఇఓపిఆర్‌డి వెంకటరావు, కన్వీనర్లు, వాలంటీర్లు, గృహసారధులు, ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న వ్యవసాయ భూమి పట్టాలు పంపిణీ

పాతపట్నం, నవంబర్ 29 ప్రభాతవార్త



ఎల్.ఎన్.పేట మండలంలోని చొర్లంగి పంచాయతీ పాత జోగివలస నందు రెవెన్యూ శాఖాధికారులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జగనన్న వ్యవసాయ భూమి పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యురాలు రెడ్డి శాంతి ముఖ్య అతిథిగా పాల్గొని 91 మంది లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు.

## గ్రామపెద్దలను కలుద్దాం-యువతకు చెబుదాం

పాతపట్నం, నవంబర్ 29 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గ సీనియర్ నాయకుడు సిరిపురం తేజేశ్వరరావు మంగళవారం గ్రామపెద్దలను కలుద్దాం-యువతకు చెబుదాం కార్యక్రమంలో భాగంగా మండలం సీది (తీమర) గ్రామాల పెద్దలను కలిశారు. తీమర సర్పంచ్ ప్రతినిధి ఇప్పిలి ధనుంజయ, సరాలి సర్పంచ్ పడాల షణ్ముఖరావు, దండుగుల రామారావు, దండుగుల ధర్మారావు, దండగులు చంద్రమౌళి, ఇప్పిలి రామ్మోహన్‌రావు దండుగుల లక్ష్మీనారాయణ, సాధు అప్పలస్వామి, వెలమల సన్నబుజ్జి, తదితరులను మర్యాదపూర్వకంగా కలిశారు. రాబోయే ఎన్నికల్లో తాను ప్రజా అభ్యర్థిగా పోటీ చేస్తానని తనను ఆశీర్వదించాలని కోరారు. పాతపట్నం నియోజకవర్గం అభివృద్ధి కోసం తాను రూపొందించిన మేనిఫెస్టోలోని అంశాలను వారికి వివరించారు.

## టీడీపీలోనే స్వర్ణయుగం

కోటబొమ్మాళి, నవంబర్ 29 ప్రభాతవార్త



తెలుగుదేశం ప్రభుత్వం, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతోనే ఆంధ్రప్రదేశ్‌కు స్వర్ణయుగమని మండలంలోని హరిశ్చంద్రపురం మాజీ సర్పంచ్ మరియు టెక్కలి నియోజకవర్గం తెలుగు మహిళ అధ్యక్షురాలు పూజారి శైలజ సత్యన్నారాయణ అన్నారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా అదే పంచాయతీ పరిధి చిన్న హరిశ్చంద్రపురం గ్రామంలో బుధవారం ఇంటింటా తిరిగి టీడీపీ మేనిఫెస్టోలోని పథకాలు గూర్చి ప్రమాణపత్రాలు అందజేశారు. టీడీపీ విజయం అనంతరం పథకాలన్నీ అమలులోకి వస్తాయని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఈమెతో పాటు బూత్ కన్వీనర్ కోట అప్పన్న, సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ కోట నాగేశ్వరరావు, మార్పు భాస్కర్, కార్యకర్తలు ఉన్నారు. అలాగే కొత్తపేట గ్రామంలో మాజీ ఎంపీటీసీ మక్క లక్ష్మణరావు, ఆర్.బాబూరావు, ధర్మాన నాగరాజు, కొత్తపేట కింజరాపు యువసేన సభ్యులు పథకాలు గురించి వివరించి ప్రమాణ పత్రాలు అందజేశారు.



పాతపట్నం మండల కేంద్రంలోని పాతపట్నం 2 గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్‌కి జగనన్నే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని శాసనసభ్యురాలు రెడ్డి శాంతి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ప్రభాతవార్త-పాతపట్నం

## గ్రామ సచివాలయాలకు ఆడుదాం ఆంధ్ర కిట్లు పంపిణీ

టెక్కలి, నవంబర్ 29 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా టెక్కలి ఎంపీడీఓ కార్యాలయంలో టెక్కలి మండలంలో పలు గ్రామ సచివాలయాలకు క్రీడా కిట్లును టెక్కలి నియోజకవర్గం ఇన్‌చార్జ్ దువ్వాడ వాణి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆట్ల సరోజనమ్మ, ఎంపీడీఓ హెచ్.వి.రమణమూర్తి, వైస్ ఎంపీపీ మన్నెల కిషోర్, ఎంపీటీసీలు అనంతయ్య, సుగ్గు అప్పలరెడ్డి, టెక్కలి పంచాయతీ ఉపసర్పంచ్ గండి అప్పరెడ్డి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏపీకి జగన్మోహన్‌రెడ్డి ఎందుకు?

సంతబొమ్మాళి, నవంబర్ 29 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం కె.లింగూడులో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ జెండాను, సంక్షేమ పథకాల బోర్డును మాజీ కేంద్ర మంత్రి కిల్లి కృపారాణి, జెడ్పీటీసీ పాల వసంతరెడ్డిలు ఆవిష్కరించారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాలనలోనే ప్రతి గ్రామం ప్రతి కుటుంబం అభివృద్ధి చెందిందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో మరోసారి జగనన్న ముఖ్యమంత్రి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి మేరుగు అప్పారావు, వైస్ ఎంపీపీ ప్రతినిధి నక్క భీమారావు, పార్టీ అధ్యక్షులు జీరు బాబూరావు, పిఏసిఎస్ చైర్మన్ కెల్లి జగన్నాయకులు, సర్పంచ్ తై.నారాయణ, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

సంతబొమ్మాళి, నవంబర్ 29 ప్రభాతవార్త



మండల కేంద్రం సంతబొమ్మాళిలో యుటిఎఫ్ మండల శాఖ నూతన కమిటీని జిల్లా కార్యదర్శులు యర్నాగుల వాసుదేవరావు, గొండు నారాయణరావుల ఆధ్వర్యంలో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు అధ్యక్షులుగా కుసుమూరు పాపారావు, ఉపాధ్యక్షులుగా పిల్లల ఫాల్గుణరావు, చదువుల మాలతి, ప్రధాన కార్యదర్శిగా దేవాది గణపతిరావు ఎన్నికయ్యారు. అలాగే గౌరవ అధ్యక్షులుగా కానూరు ఆనందరావును కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

## మూడోసారి ఎమ్మెల్యేగా గెలిచి హ్యాట్రిక్ సాధిస్తా

ఇచ్ఛాపురం, నవంబర్ 29 ప్రభాతవార్త



నియోజకవర్గంలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మూడవ సారి ఎమ్మెల్యేగా గెలిచి హ్యాట్రిక్ సాధిస్తానని ఎమ్మెల్యే బెందాళం అశోక్ అన్నారు. బెల్లుపడ రోడ్డులో నూతనంగా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. విలేకర్లతో మాట్లాడుతూ టీడీపీ జనసేన ఉమ్మడి అభ్యర్థిత్వంలో అధికారం చేపడతామని అన్నారు. రాష్ట్రంలో పరిపాలన దారుణంగా ఉందని అన్నారు. ప్రజాసాధికార బస్సుయాత్ర ఉద్దేశ్యం ఏమిటో కూడా ప్రజలకు తెలియడం లేదని అన్నారు. రైతులు పంట నష్టపోతే కనీసం పట్టించుకోవడం లేదని అన్నారు. రాష్ట్ర కార్పోరేషన్ పదవులిచ్చి నిధులు ఇవ్వలేదని అన్నారు. నాలుగున్నరేళ్లలో ఒక కొత్త రోడ్డయినా వేశారా అని ప్రశ్నించారు. అనంతరం పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నందికి జాని కుమారుడు విశ్వజిత్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేశారు. కాళ్ల ధర్మారావు, సీపాన వెంకటరమణ, ఆశి లీలారాణి, సాలిన ఢిల్లీ, సాడి సహదేవరెడ్డి, మణిచంద్రప్రకాష్, సదానంద రౌళో, జన్నెల సంతోష్‌యాదవ్, దక్కత విశ్వనాథరెడ్డి, పత్రి తవిటయ్య, కాళ్ల దిలీప్‌యాదవ్, కాళ్ల అర్జున్, కొండ శంకర్‌రెడ్డి, రెయ్యి జాని, నందిగాం కోటి, సుబాష్ రౌళో, ప్రకాష్‌నాయక్, తమరాల రమణమూర్తి, కొర్రాయి ధర్మరాజు, జిలాని, పొందల కృష్ణారావు, బత్తిన కృష్ణయ్య,పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో కరువు మండలాలు గుర్తించండి

ఇచ్ఛాపురం, నవంబర్ 29 ప్రభాతవార్త



నియోజకవర్గంలో ఇచ్ఛాపురం, సోంపేట, కంచిలి, కవిటి మండలాలను కరువు మండలాలుగా గుర్తించాలని సీడాప్ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి కోరారు. ఈ మేరకు రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కాకాని గోవర్ధనరెడ్డికి వినతిపత్రం పంపించారు. వర్షపాతం తక్కువగా నమోదు కావడం, నీటి ఆధారం లేక వరి పంట ఎండిపోవడంతో రైతులు నష్టపోయారని వెంటనే అంచనా వేసి కరువు మండలాల జాబితాలో చేర్చాలని కోరారు. అనంతరం కేదారిపురం, ముచ్చింద్ర, బెనుగానిపేట పంట పొలాను పరిశీలించారు. ఇటీవల కేదారిపురంలో అగ్నిప్రమాదానికి గురై నష్టపోయిన నర్సింగ్ శెట్టి ఇంటిని పరిశీలించి బియ్యం బస్తా, దుప్పట్లు అందజేశారు.

## వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో పంచాయతీలు నిర్వీర్యం

ఇచ్ఛాపురం, నవంబర్ 29 ప్రభాతవార్త



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో గ్రామ పంచాయతీలు నిర్వీర్యమయ్యాయని జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు గొండు శంకర్ అన్నారు. బెల్లుపడ రోడ్డులో సర్పంచ్‌లతో సమావేశమయ్యారు. రాష్ట్ర పంచాయతీరాజ్ అధ్యక్షులు వై.బి.రాజేంద్రప్రసాద్ ఆదేశాల మేరకు సమావేశం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నాలుగేళ్లలో 12,918 పంచాయతీలకు 14, 15 ఆర్థిక సంఘం నిధులు పక్కదారి పట్టించారని అన్నారు. మౌళిక సదుపాయాలు లేక సర్పంచ్‌లు ఉత్సవ విగ్రహాలుగా మారారని అన్నారు. డిసెంబర్ 10న రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షునిగా ఆశి మాధవరెడ్డి, ఉపాధ్యక్షులుగా రంగాల ధర్మారావు, ప్రధాన కార్యదర్శిగా బోరుభద్ర లోహిదాసు, కార్యదర్శిగా మద్దిల నాగేశ్వరరావు, కోశాధికారిగా దూపాన సూర్యనారాయణ తదితరులును నియమించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నెపు రామకృష్ణనాయుడు పాల్గొన్నారు.

## హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

ఇచ్ఛాపురం, నవంబర్ 29 ప్రభాతవార్త



బెల్లుపడ కాలనీ బిసి బాలుర వసతి గృహం విద్యార్థులకు ప్రభుత్వం దుప్పట్లును అందజేసింది. 23వ వార్డు కౌన్సిలర్ గువ్వాడ ప్రదీప్‌కుమార్ 44 మంది విద్యార్థులకు దుప్పట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలను నెరవేర్చే దమ్మున్న సిఎం జగన్మోహన్‌రెడ్డి

**ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం**

బూర్జ, నవంబర్ 29 ప్రభాతవార్త



ఎన్నికల ముందు, పాదయాత్ర సమయంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని తూచా తప్పకుండా అమలు చేసిన దమ్మున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. బుధవారం బూర్జ మండలం అన్నంపేట గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అధికారులతో కలిసి పాల్గొన్నారు. ప్రతి గడపకు వెళ్లి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందకపోయిన వారు సచివాలయ సిబ్బందిని సంప్రదించాలని సూచించారదు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఇంత పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్న ఏకైన రాష్ట్రం మన రాష్ట్రమేనన్నారు. గ్రామాల్ల ప్రజలు కోరుకున్న అభివృద్ధి పనులను పూర్తి చేస్తూ సంక్షేమ ఫలాలను క్రమం తప్పకుండా అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి కర్నేన నాగేశ్వరరావు, జెడ్పీటీసీ బెజ్జిపురపు రామారావు, మండల పార్టీ అధ్యక్షుడు, టిడ్కో డైరెక్టర్ ఖండాపు గోవిందరావు, వైస్ ఎంపీపీ కరణం కృష్ణమనాయుడు, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు, మండల సచివాలయాల కోఆర్డినేటర్ గుమ్మడి రాంబాబు, మండల సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు ఉదయ్‌కుమార్, స్థానిక నాయకులు, పార్టీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

శ్రీకాకుళం 25 Glorious years వార్త



## పవిత్రత ఉంటే సమాజం సన్మార్గంలో నడుస్తుంది

**-ప్రధానమంత్రి రెజీకుమార్ నంబూద్రి**

ఆముదాలవలస, నవంబర్ 29 ప్రభాతవార్త



మనం పవిత్రంగా ఉండి సన్మార్గంలో నడిస్తే సమాజం మన వెనుక సన్మార్గంలో నడుస్తుందని కేరళ శబరిమల అయ్యప్ప స్వామి దేవాలయం ప్రధాన తంత్రి అయిన బ్రహ్మశ్రీ రెజీకుమార్ నంబూద్రి అన్నారు. శ్రీకాకుళం జిల్లా పర్యటనలో భాగంగా ఆమదాలవలస పట్టణంలో గల అయ్యప్ప స్వామి సన్నిధిలో స్వామి మాలధారణ చేసిన పలువురు భక్తులను కలిశారు. శుద్ధ కార్తీకమాసంలో హిందుత్వం, మాలధారణ ద్వారా మానసిక ప్రశాంతత, ఆధ్యాత్మిక శోభ వికసిస్తుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. నియమ నిష్టలతో స్వామి వారి సేవ చేసేవారు దైవ కృపకు పాత్రులవుతారని అన్నారు. అఖిల భారత సేవా సంఘం అన్నదాన ఆలయాల వరుసలో ఆముదాలవలస అయ్యప్ప దేవాలయం ఒకటని అన్నారు. అన్నదానం జరిగే చోట మణికంఠుడు నిలయమై ఉంటాడని వివరించారు. స్థానిక ఆలయం అద్భుతంగా ఉందని ఆలయం ముందు పంబ (చెరువు) ఉండడంతో ఆలయం విశిష్టత ఉంటుందని అన్నారు. భక్తులు ఆలయంకు చెరువుని పరిశుభ్రం చేసుకోవల్సిన బాధ్యత మనందరిలో ఉందని తెలిపారు. ప్రతి ఒక్క అయ్యప్ప స్వామి భక్తులు అయ్యప్ప నామస్మరణం చేస్తే వారి వద్దకు ఎటువంటి కష్టాలు దరి చేరవని సుఖశాంతులతో ఉంటారని సుభిక్షంగా పాడిపంటలు పుష్కలంగా పండుతాయని అన్నారు. హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామిని నమ్ముకున్న ప్రతి ఒక్క భక్తులకి స్వామి అన్నవేళలా ఆదుకుంటారని తెలిపారు. స్వామి మాలధారణ వేసుకున్న ప్రతి భక్తుడు నియమ నిష్టలతో ఉండాలని ఆయన సూచించారు.

## మేఘవరం సచివాలయంలో వైఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం

టెక్కలి, నవంబర్ 29 ప్రభాతవార్త



టెక్కలి మండలం మేఘవరం సచివాలయంలో బుధవారం వై నీడ్ ఏపీ జగన్ కార్యక్రమం స్థానిక సర్పంచ్ పందిరి ధనలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి, ఇన్‌చార్జ్ దువ్వాడ వాణి, జిల్లా మహిళ అధ్యక్షురాలు మంజు గణపతి, మాజీ ఎంపీపీ రాఘరావు, స్థానిక ఎంపీటీసీ మంగమ్మ చంద్రరావు, జెసిఎస్ కన్వీనర్ మోహన్, మండల కన్వీనర్ హరి దివ్వల కామన్న, రాజు, బాలకృష్ణ, చంద్రరావు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పలువురు నేతలు పాల్గొన్నారు.

## పాతపట్నంలో వై ఏపీ నీడ్స్ జగన్

పాతపట్నం, నవంబర్ 29 ప్రభాతవార్త



పాతపట్నం మేజర్ పంచాయతీ రెండవ సచివాలయ పరిధిలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాతపట్నం శాసనసభ్యురాలు రెడ్డి శాంతి పాల్గొని మాట్లాడుతూ ఈ రాష్ట్రానికి జగన్మోహన్‌రెడ్డి ఎందుకు అవసరమంటే అనే అంశంపై కార్యకర్తలకు సచివాలయ కన్వీనర్లుకు గృహ సారధులకు, వాలంటీర్లుకు వివరించారు. అనంతరం వైసీపీ పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్, జెఎస్‌సి కన్వీనర్ ఏనుగుతల సూర్యం, వీవర్స్ అసోసియేషన్ జిల్లా నాయకులు మంచు చంద్రయ్య, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు గురాడి అప్పన్న, నీలమణి దుర్గ ఆలయ కమిటీ చైర్మన్ నూలు ఈశ్వరరావు, కమిటీ సభ్యులు సవిరిగాన కృష్ణారావు, పద్ద నేతాజీ, పనుకు మోహనరావు, వైసీపీ నాయకులు టంకాల సుధాకర్, మజ్జి వరదరాజు, వాలంటీర్లు, గృహసారధులు, సచివాలయ కన్వీనర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పల్లెనిద్రతోనే సమస్యలు పరిష్కారం

కోటబొమ్మాళి, నవంబర్ 29 ప్రభాతవార్త



పల్లెనిద్రతోనే గ్రామాల్లో ఉన్న సమస్యలు పరిష్కారమవుతాయని ఎంపీపీ రోణంకి ఉమా మల్లేశ్వరరావు, జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావులు అన్నారు. బుధవారం మండలంలోని దంత గ్రామంలో సర్పంచ్ గొండు చాందిని మురళి ఆధ్వర్యంలో జరిగిన మా నమ్మకం నువ్వే జగన్, ఏపీకి జగన్ ఎందుకు కావాలంటే, పల్లెనిద్ర కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వంలో లబ్ధిదారులకు అందుతున్న సంక్షేమాలు గురించి, అభివృద్ధి గురించి గృహసారధులు, వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు తెలియజేయాలని వారు కోరారు. అంతకు ముందు వారు వివిధ పథకాలతో కూడిన బోర్డును ఆవిష్కరించారు. మండల పార్టీ అధ్యక్షులు నూక సత్యరాజు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ప్రజలంతా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని వైఎస్సార్ సీపీ పార్టీని ఆదరించాలని వారు కోరారు. ఏ కుటుంబానికి ఎంత లబ్ధి చేకూరింది అన్న విషయం వివరించి ఆ కుటుంబం యొక్క మద్ధతును నమోదు చేసుకోవాలన్నారు.వీరితో పాటు కళింగ కార్పోరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సంపతిరావు హేమసుందరరాజు, సీనియర్ నాయకులు పేడాడ వెంకటరావు, మాజీ ఉపముఖ్యమంత్రి వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు నరసన్నపేట సీనియర్ శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాసు వ్యక్తిగత సహాయకులు గొండు మురళి, కురుడు సర్పంచ్ కోతి చిన్నారావు, ఎస్.వినోద్, గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్తలు వెలమల కుమార్, బాడాన గోవిందరావు, సిహెచ్ తిరుపతి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, లబ్ధిదారులు ఉన్నారు.

## గైర్హాజరైన అధికారులపై చర్యలకు తీర్మానం

కోటబొమ్మాళి, నవంబర్ 29 ప్రభాతవార్త




మండల సర్వసభ్య సమావేశానికి గైర్హాజరైన అధికారులపై చర్యల కోసం సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించి జిల్లా కలెక్టర్‌కు తీర్మానం పంపించనున్నట్లు ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరావు అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మూడు నెలలకు ఒకసారి జరుగు ఈ సమావేశానికి అధికారులు గైర్హాజరు కావడం విచారకరమన్నారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో ఈ సంవత్సరం రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా పనులు నిర్వర్తించాలని కళింగ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు సిఎస్‌డిటి రాముకు తెలిపారు. ఎంజిఎన్ఆర్ఈజీఎస్ ద్వారా కేవలం చెరువు పనులే కాకుండా కొత్త పనులకు ప్రతిపాదనలు తయారు చేయాలని ఏపీఓ అరుణ్‌కుమార్‌కు ఎంపీడీఓ కె.ఫణీంద్రకుమార్ సూచించారు. నాడునేడు పనులు పాఠశాలల కమిటీల ద్వారా జరుగుతాయని ఎంఈఓ 2 ఎల్.వి.ప్రతాప్ సభ్యులకు తెలిపారు. అలాగే అక్కయ్యవలస, చీపుర్లపాడు 1, 2 దంత, హరిశ్చంద్రపురం అంగన్వాడీ భవనాల మరమ్మతులు చేసేందుకు ఆదేశాలు వచ్చాయని పీఓ సభ్యుల దృష్టికి తీసుకు వచ్చారు. యలమంచిలి గ్రామంలో జగనన్న ఇళ్ల పట్టాల గురించి ఎంపీటీసీ హనుమంతు గోవిందు ప్రస్తావన తీసుకు రాగా గృహనిర్మాణశాఖ ఏఈ శ్రీకాకుళంలో జరుగుతున్న ఉన్నతాధికారి సమావేశానికి వెళ్లినట్లు ఎంపీడీఓ సభ్యులకు తెలిపారు. ఈ సమావేశంలో మండల విప్ బొడ్డు అప్పన్న, కోటబొమ్మాళి సర్పంచ్ కాళ్ల సంజీవరావు, ఏపీఎం కె.రాము, శ్రీజగన్నాథపురం, చిన్నసాన సర్పంచ్ ప్రతినిధులు నూక సత్యరాజు, బోనెల ఎల్లయ్య,కొత్తపల్లి ఎంపీటీసీ వంకు లక్ష్మి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నవారిలో ఉన్నారు.



ఉత్తమ ప్రతిభా ప్రశంసాపత్రాన్ని జిల్లా ఎస్పి జి.ఆర్.రాధిక చేతుల మీదుగా అందుకున్న సారవకోట ఎస్సై జి.అప్పారావు. ప్రభాతవార్త-సారవకోట

30-11Pg10exHMNWJQEBPCKR:Layout 1 1/1/02 6:59 AM Page 1





# హెడ్‌కోచ్‌గా ద్రవిడ్ కొనసాగింపు!

**న్యూఢిల్లీ:** భారత క్రికెట్ జట్టు ప్రధాన కోచ్‌గా రాహుల్‌ద్రవిడ్‌ను కొనసాగిస్తున్నట్లు బిసిసిఐ ప్రకటించింది. ప్రధాన కోచ్‌గా కొనసాగేందుకు ద్రవిడ్‌కూడా సుముఖత వ్యక్తంచేసాడు. దీనితో బిసిసిఐ అధికారికంగా ప్రకటించింది. రాహుల్‌తోపాటు ఇప్పటికే ఉన్న సహాయక సిబ్బంది పదవీకాలాన్ని కూడా బిసిసిఐ పొడిగించింది. దీనిప్రకారం బ్యాటింగ్‌కెటచ్ విక్రమ్ రాథోడ్, బౌలింగ్‌కోచ్ పరాస్ మాంబ్రే, ఫీల్డింగ్ కోచ్ దిలీప్‌కు పొడిగింపు లభించింది. అయితే వీరు ఎప్పటివరకూ ఈపదవిలో ఉంటారనేది మాత్రం బిసిసిఐ వెల్లడించలేదు. వచ్చే ఏడాది టి20 ప్రపంచకప్, 2025లో ఛాంపియన్స్ ట్రోఫీలు జరగనున్నాయి. టీమిండియాతో గత రెండేళ్లప్రయాణం ఎన్నో జ్ఞాపకాలు అందించిందని, ఎన్నో ఎత్తుపల్లాలు చవిచూసామని మేనేజ్‌మెంట్‌తోపాటు జట్టునుంచి కూడా తనకు ఎంతో సహకారం లభించిందని ద్రవిడ్ అన్నాడు. డ్రెస్సింగ్‌రూమ్‌లో సృష్టించిన వాతావరణం పట్ల ఎంతో గర్వంగా ఉందని, జట్టులో మంచి ఆటగాళ్లు ఉన్నారని, మేం సరైన దారిలోనే ఉన్నామన్నారు. మా సన్నద్ధతపై స్పష్టత ఉందని నాపై నమ్మకం ఉంచి ఛాన్స్ ఇచ్చిన బిసిసిఐకి ధనయవాదాలు నా విజన్ పట్ల విశ్వాసంతో మద్దతుగా నిలిచిందని పేర్కొన్నాడు. వన్డేప్రపంచకప్ ముందు జట్టు చాలా సవాళ్లను ఎదుర్కొన్నదని అన్నింటిని తట్టుకుని నిలబడగలిగామన్నాడు. ఆసమయంలోకూడా బిసిసిఐ మద్దతు మరువేమని, జట్టుకోసం కొన్నిసార్లు కుటుంబానికి దూరంగాఉండాల్సి వచ్చేందని, నాకోసం నాకుటుంబసభ్యులు చాలా తానయగాలు చేసారన్నాడు. వారి మద్దతు ఎప్పుడూ మరువలేనన్నాడు. బిసిసిఐ అధ్యక్షుడు రోజర్‌బిన్నీ, కార్యదర్శి జైషాలు కూడా రాహుల్‌కు శుభాకాంక్షలు తెలిపారు. వన్డేప్రపంచకప్ తర్వాతకోచ్‌గా ద్రవిడ్ పదవీకాలం ముగిసిన సంగతి తెలిసిందే. దాంతో ఆతడిని అదేపదవిలో కొనసాగమని క్రికెట్ మాజీలు, బిసిసిఐ పెద్దలుకొంతకాలంగా ఆడుగుతూ వస్తున్నారు. కెప్టెన్ రోహిత్‌శర్మ, చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్‌లు కూడా అదే కోరుకున్నారు. తొలుత విముఖతచూపించిన ద్రవిడ్ ఆ తర్వాత అంగీకరించాడు.

# ప్రొటీస్‌తో సిరీస్‌కు వీరిద్దరూ ఉన్నట్లేనా?



**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియాతో ప్రస్తుతం టీమిండియా టి20 సిరీస్ ఆడుతోంది. సీనియర్లు రోహిత్‌శర్మ, విరాట్‌కోహ్లితోపాటు జస్‌ప్రీత్‌బుమ్రా, షమీ, సిరాజ్, జడేజా వంటి సీనియర్లు లేకుండానే సూర్యకుమార్ కెప్టెన్సీతో బరిలోకి దిగింది. వచ్చేనెల 10నుంచి సుమారు నెలరోజులపాటుసాగే దక్షిణాఫ్రికా పర్యటనకు సీనియర్లు మొత్తం వస్తారన్న అంచనాలున్నాయి. కానీ స్టార్ బ్యాటర్లు విరాట్‌కోహ్లి, రోహిత్‌శరనమలు మాత్రం పరిమిత ఓవర్ల సిరీస్‌లకు అందుబాటులోకి రాకపోవచ్చన్న సమాచారం ఉంది. ఇప్పటికే విరాట్‌కోహ్లి వన్డే టి20 సిరీస్‌నుంచి తనకు విశ్రాంతి ఇవ్వాఅలని బిసిసిఐకి ప్రతిపాదించాడు. టెస్టు సిరీస్‌కు అందుబాటులో ఉంటానని చెప్పాడు. గత ఏడాది టి20 ప్రపంచకప్ ముగిసిన తర్వాత ఇప్పటివరకూ విరాట్‌పొట్టి ఫార్మాట్‌లో ఆడలేదు. తాజాగా వన్డేప్రపంచకప్‌లో ఆతడే టాప్ స్కోరర్ అయినా దక్షిణాఫ్రికాతో వన్డేలకు దూరంగా ఉండాలనుకోవడం మాత్రం అభిమానుల్లో అనుమానాలను పెంచుతోంది. పరిమిత ఓవర్ల క్రికెట్‌నుంచి వైదొలిగేందురకే ఈ నిర్ణయం తీసుకున్నాడా అన్న చర్చనడుస్తోంది. మరోవైపు కెప్టెన్ రోహిత్‌శర్మనుంచి ఎలాంటి ధృవీకరణ రాలేదు. బుమ్రా, జడ్డు, షమీ, సిరాస్‌లు మాత్రం మూడు ఫార్మాట్లలో ఉంటారు. దక్షిణాఫ్రికాతో టీమిండియా మూడు వన్డేలు, రెండు టెస్టులను టీమిండియా ఆడుతుంది. డిసెంబరు 10న మొదలయ్యే టూర్ జనవరి 7తో ముగుస్తుంది. భారత జట్టుచీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ సారథ్యంలోని సెలక్షన్ కమిటీ ఈ సిరీస్‌లకు జట్ల ఎంపికపై కసరత్తులుప్రారంభించింది. ప్రస్తుతం కోహ్లి కుటుంబంతో లండన్ విహారయాత్రకు వెళితే రోహిత్‌కూడా యుకెలోనే ఉన్నట్లు క్రికెట్ వర్గాలు తెలిపాయి. ఆసీస్‌తో వన్డేప్రపంచకప్ ఫైనల్‌లో ఓటమితో భారత ఆటగాళ్లు తీవ్ర నిరాశకు గురైన సంగతి తెలిసిందే.

# మరోమూడేళ్లు ఐపిఎల్‌లో ధోనీ



**చెన్నై:** టీమిండియా మాజీ కెప్టెన్ చెన్నై సూపర్‌కింగ్స్ సారథి మహేంద్రసింగ్‌ధోనీపై దక్షిణాఫ్రికా దిగ్గజ బ్యాటర్ ఎబిడివిలియర్స్ ఆసక్తికర వ్యాఖ్యలుచేసాడు. ధోని ఒక సర్‌ప్రైజ్ ప్యాకేజ్ అని ఆతడి భవిష్యత్తు అంచనావేయడం ఎవరికీ సాధ్యంకాదన్నాడు. ఏదేమైనా ఐపిఎల్ 2024 వేలం నేపథ్యంలో సీఎస్కే ఫ్రాంచైజీ తీసుకున్న నిర్ణయం తనకు సంతోషం ఇచ్చిందని హర్షం వ్యక్తంచేసాడు. 2023లో సిఎస్కే విజేతగా నిలిచింది. అంతకుముందు సీజన్‌లో ఘోరంగా విఫలం అయింది. 41ఏళ్ల ధోనీ వయసు రీత్యా వచ్చే ఏడాది ఐపిఎల్‌కు వీడ్కోలు పలుకుతాడని అన్నారు. కానీ రిటెన్షన్ గడువు ముగిసే నేపథ్యంలో సిఎస్కే తమ రిటెన్షన్ లిస్టులో ధోనీపేరును చేర్చడం అభిమానుల్లో కొతనత ఉత్సాహం నింపింది. ఈక్రమంలోనే ఎబీడీ స్పందిస్తూ ధోనీ మరో రెండుమూడేళ్లపాటు ఐపిఎల్‌లో కొనసాగుతాడు. ఆసత్తా ఉందని అన్నాడు. రిటెన్షన్‌లో ఆతడిపేరు చూడగానే ఎంతో సంతోషం కలిగిందని, గత సీజన్ ఆతడికి చివరిది అవుతుందంటూ వార్తలు వచానచయి. అయితే 2024 సీజన్‌కూడా ఆడేందుకు సిద్ధం అవుతున్నాడని అన్నాడు. ఇంకో రెండుమూడేళ్లపాటు ఆతడు ఐపిఎల్‌లోకొనసాగే అవకాశం ఉంది. వచ్చే ఎడిషన్‌లో ఆతడు కనిపించనుండటం ఎంతో సంతోషంగా ఉందన్నాడు. గతసీజన్‌లో మోకాలికి గాయం అయినప్పటికీ ధోనీ ఒక్కమ్యాచ్‌కూడా మిస్‌కాకుండా జట్టును టైటిల్ విజేతగా నిలిపాడు.

## వచ్చే ఐపిఎల్ సీజన్‌పై పెరుగుతున్న

# అంచనాలు

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ వచ్చే సీజన్‌పై ఇప్పటినుంచే పలురకాల వార్తలు సంచలనం కలిగిస్తున్నాయి. సోషల్ మీడియాలో తేదీలు కూడా ప్రచారంలోకి వచ్చాయి. డిఫెండింగ్ ఛాంపియన్ సిఎస్కే, ఆర్సీబీలే తొలిమ్యాచ్‌తో ఐపిఎల్ 2024 ప్రారంభం అవుతుందని అంచనాలు జోరుగా ఉన్నాయి. గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ హార్ధిక్ పాండ్యా తిరిగి ముంబయి జట్టులోకి రావడం చర్చనీయాంశం అయింది.




అలాగే ముంబయి ఆల్‌రౌండర్ కామెరూన్‌గ్రీన్‌నురాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఆల్‌క్యాష్ విధానంలో 17.5 కోట్లకు సొంతంచేసుకుంది. ఇక ఆల్‌క్యాష్ విధానంలో ప్లేయర్లు మార్చుకునేందుకు డిసెంబరు 12వరకూ గడువు ఉంది. డిసెంబరు 19న దుబాయి వేదికగా మినీవేలం జరుగుతుంది. ఐపిఎల్‌పై వివిధ క్రీడావెబ్‌సైట్లు కూడాతేదీలుప్రకటిస్తున్నాయి.

మే 22న ప్రారంభం అవుతుందన్న వార్తలుపెరిగాయి. డుప్లెసిస్ కెప్టెన్సీలోని ఆర్సీబీ, ధోనీ కెప్టెన్సీలోని చెన్నై సూపర్‌కింగ్స్ తొలిమ్యాచ్ ఆడతాయని చెపుతున్నాయి.అయితే వచ్చే ఏడాది ఏప్రిల్, మేనెలల్లో సార్వత్రికలు జరగుతాయి. దీనితో మెగా లీగ్ షెడ్యూల్‌పై బిసిసిఐ ప్లాన్ స్పష్టం కావాల్సి ఉంది. ఎన్నికల సమయంలో మ్యాచ్‌లకు భద్రత సవాల్‌గా మారుతుందని, రెండింటికీ ఇబ్బందిలేకుండాషెడ్యూలుచేయాలి. ఎన్నికల సమయంలో జరిగే మ్యాచ్‌లు ఇతర దేశాల్లో నిర్వహించాలన్న యోచన ఉంది.

2009లో ఎన్నికల సమయంలో ఐపిఎల్‌లో దక్షిణాఫ్రికా వేదికగా జరిగింది. 2014లో కొన్ని మ్యాచ్‌లు యుఎఇలో నిర్వహించారు. వచ్చే ఏడాది ఐపిఎల్ సీజన్‌కు సార్వత్రిక ఎన్నికలతోపాటు మరో సవాల్‌కూడా ఉంది. 2024 టి20 ప్రపంచకప్ అమెరికా, వెస్టిండీస్ సంయుక్త వేదికల్లో ఉంటుంది. ఈ టోర్నీ జూన్4నుంచి ప్రారంభం అవుతుంది. అలాగే ఇంగ్లండ్ జట్టు భారత పరనయటనలో భాగంగా చివరిటెస్టు మాఇర్చ 11న ముగియనుంది. ఇక ప్రపంచకప్ ప్రారంభానికి కనీసం రెరండువారాలముందుగానే ఐపిఎల్‌ను ముగించాలనినిర్వాహకులు చెపుతున్నారు. దీనితో మార్చి 22న ఐపిఎల్ 17వ ఐఈజన్‌ప్రారంభజంచి మే 12 లేదా 19న ముగించాలన్న ప్రణాళికలతో బిసిసిఐ ఉందనితెలుస్తోంది.




# నాలుగో టి20కోసం ప్రసిద్‌పై వేటు

## నేడు రాయ్‌పూర్‌లో నాలుగో మ్యాచ్‌కు టీమిండియా

**ముంబయి:** ఆస్ట్రేలియాతో జరిగే ఐదు టి20ల సిరీస్‌లో హ్యాట్రిక్ విజయంతో సిరీస్‌నను గెలుచుకుందామనుకుఏన్న టీమిండియాకు షాక్ తగిలింది. గ్లేన్ మ్యాక్స్‌వెల్ విధ్వంసంలో సులువుగా గెలిచే మ్యాచ్ కూడా టీమిండియా చేజార్చుకుంది. దాంతో టీమిండియా హ్యాట్రిక్ విజయం అందుకోలేకపోయింది. రాయ్‌పూర్ వేదికగా శుక్రవారం జరిగే నాలుగో టి20లో ఆసీస్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. మూడో టి20లో ఎదురైన ఓటమికి ప్రతీకారం కోసం సిద్ధం అవుతోంది. మూడో టి20 తప్పులను సరిచేసుకుని విజయంతో పాటు మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 3–1 సిరీస్ కైవసంచేసుకోవాలనిచూస్తోంది. మరోపక్క అసాధారణ విజయం సాధించిన ఆసీస్ అదేజోరులో నాలుగో టి20లో గెలిచి చివరి మ్యాచ్‌ను డిసైడర్‌గా మార్చాలనిచూస్తోంది. పెళ్లికోసం ముఖేష్‌కుమార్ జట్టును వీడటంతో తుదిజట్టులో మార్పుచేసిన టీమిండియా నష్టపోయింది. ఆతనిస్థానంలో బరిలోకి వచ్చిన ఆవేశ్‌ఖాన్,ముఖేష్‌లేని లోటు తీర్చలేకపోయాడు. యార్కర్లతో కట్టుదిట్టంగా బౌలింగ్‌చేసే ముకేష్ లోటు స్పష్టంగా కనిపించంది. చివరి రెండు ఓవర్లలో 45 పరుగులను టీమిండియా కాపాడుకోలేకపోయింది. పెళ్లినిపూర్తిచేఉకున్న ముఖేష్‌కుమార్ నాలుగో టి20కి అందుబాటులోకి రానున్నాడు. ఆతడు తుదిజట్టులోకి వస్తే ఆవేశ్‌ఖాన్‌నను పక్కనపెట్టవచ్చు. ఆతనికి మరో అవకాశం ఇవ్వాలనుకుంటేమాత్రం మూడో టి20లో దారుణంగా విఫలం అయిన ప్రసిధ్ కృష్ణపై వేటుపడుతుంది. ఎక్కువ పరుగులిచ్చిన బౌలర్‌గాప్రసిద్ చెత్తరికార్డు నమోదుచేసాడు. ఈ ఒకనకటిమినహా జట్టులోపెద్దగా మార్పులు చోటుచేసుకనే అవకాశం లేదు. శివమ్‌దూబేను తీసుకోవాలనుకుంటే తిలక్‌వర్మ బెంచ్‌కు పరిమితం కావాల్సి ఉంటుంది. అక్షర్‌పటేల్‌స్థానంలో వాషింగ్టన్ సుందర్‌ను ఆడించే అవకాశాలున్నాయి.

టీమిండియా బ్యాటింగ్ విభాగం చాలా పటిష్టంగా ఉంది. రుతురాజ్ గైక్వాడ్, యశస్విజైస్వాల్, ఇషాన్‌కిషన్; సూర్యకుమార్‌యాదవ్, రింకూసింగ్ సూపర్‌ఫామ్‌లో ఉన్నారు. ముకేష్ చేరికతో బౌలింగ్ పటిష్టం అవుతుంది. స్పిన్నర్లు రవిబిష్ణోయ్, అక్షర్‌పటేల్‌లు సత్తాచూపితే టీమిండియాకు తిరుగుండదు. ఇక టీమ్‌లో రుతురాజ్‌గైక్వాడ్; యశస్విజైస్వాల్; ఇషాన్‌కిషన్ణ సూర్యకుమార్‌యాదవ్, తిలక్‌వర్మ/శివమ్‌దూబే, రింకూసింగ్, అక్షర్‌పటేల్; రవిబిషోణయ్, అర్షదీప్‌సింగ్;ముఖేస్‌కుమార్, ప్రసిద్‌కృష్ణ/ఆవేశ్‌ఖాన్‌లు ఉంటారు. ఇక టి20 సిరీస్‌కు కెప్టెన్‌గా సూర్యకుమార్‌యాదవ్, రుతురాజ్‌గైక్వాడ్, ఇషాన్‌కిషన్, యశస్విజైస్వాల్, తిలక్‌వర్మ, రింకూసింగ్, జితేశ్‌శర్మ, వాషింగ్టన్‌సుందర్, అక్షర్‌పటేల్; శివమ్‌దూబే, రవిబిషోణయి, అర్షదీప్‌సింగ్, ప్రసిద్‌కృష్ణ, ఆవేశ్‌ఖాన్, ముకేష్‌కుమార్‌లు ఉంటారు.

# వాణిజ్యం

# అదానీ కంపెనీని కొనేస్తున్న ఐటిసి!

**ముంబై, నవంబరు 29:** అదానీ గ్రూప్ తన కోర్ వ్యాపారాలపై దృష్టిసారించే క్రమంలో కొన్ని వ్యాపారాల నుంచి ఇటీవల తప్పుకుంటున్న విషయం విదితమే. ఇందులో భాగంగా ఎఫ్ఎంసిజి వ్యాపారాన్ని విక్రయించాలని చూస్తోంది. ప్రముఖ మీడియా సంస్థ తాజా నివేదిక ప్రకారం అదానీ గ్రూప్ అదానీ విల్మార్‌లో తన వాటాను ఐటిసికి విక్రయించవచ్చని వెల్లడైంది. ఎడిబుల్ ఆయిల్ తయారీ కంపెనీలో అదానీ గ్రూప్‌కు ఉన్న 44శాతం వాటాను అదానీ విక్రయించాలని చూస్తున్న విషయం విదితమే. ఈ క్రమంలో అనేక ఇన్వెస్టర్లతో వాటా విక్రయంపై చర్చలు కొనసాగుతున్నాయి. ఈ సమయంలో ఐటిసి కొనుగోలు ఆసక్తి చూపినట్లు సమాచారం. అయితే దీనిపై ఎలాంటి అధికారి ప్రకటన వెలువడలేదు. దేశంలో పురాతనమైన, ఎఫ్ఎంసిజి వ్యాపారంలో బలమైన ఆటగాడిగా కొనసాగుతున్న ఐటిసి ఇప్పటికే అనేక ఉత్పత్తులను విక్రయిస్తోంది. కంపెనీ సన్‌ఫీస్ట్ బిస్కట్, ఆశీర్వాద్ గోధుమ పిండి, యప్పీనూడుల్స్ కంపెనీ ఎఫ్ఎంసిజి ఆదాయంలో 83–84శాతం వాటా కలిగి ఉన్నాయి. 2023 ఆర్థిక సంవత్సరంలో ఈ ఉత్పత్తుల ద్వారా ఐటిసి రూ.19,123 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. అయితే ప్రస్తుతం ఐటిసి ఈ విభాగంలో తన పోర్ట్‌ఫోలియోను మరింత విస్తరించాలనుకుంటోంది. చాలా కాలంగా ఎడిబుల్ ఆయిల్ వ్యాపారంలోకి ప్రవేశించేందుకు ఐటిసి ఆసక్తి కనబరుస్తోంది. అందువల్ల ప్రస్తుతం అదానీ విల్మర్ వాటాలను కొంటుందా లేక తన సొంత బ్రాండ్ ఏర్పాటు చేసుకుంటుందా అనే విషయం తెలియాల్సి ఉంది. అదానీగ్రూప్ తనవాటాను విక్రయించడానికి జిక్యూజి భాగస్వాములు, ఖతార్ ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీతో చర్చలు జరుపుతోంది. అదానీ విల్మార్ వాటా విలువ రూ.20 నుంచి రూ.24 వేల కోట్లుగా ఉంటుందని అంచనా.




# స్థిరంగా పసిడి ధరలు

**ముంబై, నవంబరు 29:** బంగారు ఆభరణాలే కాకుండా గోల్డ్ బిస్కెట్ రూపంలో కూడా కొనుగోలు చేసేందుకు వినియోగదారులు ఇష్టపడతారు. అయితే బంగారం ధర రోజుకో విధంగా మారుతూ వస్తోంది. నిన్న మొన్నటి వరకూ ఆకాశాన్నంటిన పసిడి ధరలు ఈ మధ్యకాలంలో క్రమంగా క్షీణిస్తున్నాయి. అంతర్జాతీయంగా డాలర్ విలువ పెరుగుదలే దీనికి కారణం. దీంతో పాటూ ఇజ్రాయెల్, హమాస్ యుద్ధం కూడా పసిడిపై తీవ్ర ప్రభావం చూపుతోంది. పైగా అంతర్జాతీయ మార్కెట్ ద్రవ్యోల్బణంలో వచ్చిన మార్పులు, విదేశాల్లో కొనసాగుతున్న ఆర్థిక మాంద్యం, రిజర్వ్ బ్యాంకు వడ్డీరేట్లలో వచ్చిన హెచ్చుతగ్గులు



ఇవన్నీ వెరసి బంగారం ధరల తగ్గుదలకు కారణం అవుతోంది. హైదరాబాద్‌లో 10 గ్రాములు 24 క్యారెట్ల బంగారం ధర రూ.62,560గా ఉండగా, 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.57,350గా కొనసాగుతోంది. విజయవాడ, విశాఖపట్నంలలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.62,560గా ఉండగా, 22 క్యారెట్ల ధర రూ. 57,350గా ఉంది. ముంబైలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.62,560గా ఉండగా, 22 క్యారెట్ల ధర రూ.57,350గా ఉన్నాయి. బెంగళూరులో 24 క్యారెట్ల బంగారం ధర రూ.62,560గా ఉండగా, 22 క్యారెట్ల ధర రూ.57,350గా కొనసాగుతున్నాయి. చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.63,050గా ఉండగా, 22 క్యారెట్ల బంగారం ధర రూ.57,800లుగా ఉన్నాయి.అదే విధంగా కిలో వెండి ధర హైదరాబాద్‌లో రూ.81,500, విజయవాడలో రూ.81,500, చెన్నైలో రూ.81,500, ముంబైలో రూ.78,500, బెంగళూరులో రూ.78వేలుగా కొనసాగుతున్నాయి.

# డిసెంబరు 1 నుంచి కొత్త మార్పులు..

**ముంబై, నవంబరు 29:** సంవత్సరం చివరి నెల డిసెంబర్ ప్రారంభం కానుంది. నవంబరు నెల ముగియబోతోంది. డిసెంబర్ నెలలో చాలా ముఖ్యమైన మార్పులు జరగబోతున్నాయి. ఇది మీ జేబుపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. బ్యాంకింగ్ రంగం నుంచి టెలికం రంగానికి ఈ మార్పులు జరగనున్నాయి. అలాగే ఇంటి వంటగదిపై కూడా ప్రభావం చూపుతుంది. గ్యాస్ సిలిండర్ ధరలు నెల మొదటి రోజు మారుతుంది. గత కొన్నేళ్లుగా డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల ధరల్లో ఎలాంటి మార్పు లేదు. కానీ వాణిజ్య గ్యాస్ సిలిండర్ల ధరల్లో మార్పులు నిరంతరంగా కనిపిస్తున్నాయి. ఈ మార్పు నవంబరు నెలలో రెండుసార్లు కనిపించింది. మొదటి తేదీన వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరను పెంచారు. ఆ తర్వాత ధర రూ.2000కి పడిపోయింది. ఆ తర్వాత ధరలు తగ్గాయి. ఈ సారి గృహ, వాణిజ్య గ్యాస్ సిలిండర్ల ధరలలో కొంత మార్పు ఉండవచ్చు. మీరు కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగి అయి ఉండి, పెన్షన్ పొందినట్లయితే నవంబరు నెలాఖరులోపు మీ జీవిత ధృవీకరణ పత్రాన్ని కచ్చితంగా సమర్పించాలి. మీరు దీన్ని చేయక పోతే, తదుపరి పెన్షన్ రావడం ఆగిపోవచ్చు. ఒక




పెన్షనర్ సంవత్సరానికి ఒకసారి తన జీవితాఇకి సంబంధించిన రుజువు ఇవ్వాలి. సూపర్ సీనియర్ సిటిజన్లు అంటే 80 యేళ్ల పైబడిన వారికి అక్టోబరు 1 నుంచి నవంబరు 30 వరకు, 60 యేళ్ల పైబడిన 80యేళ్లలోపు వారికి నవంబరు 1 నుంచి నవంబరు 30వరకు ఈ సదుపాయం కల్పించారు. డిసెంబరు 1 నుంచి టెలికం రంగంలో కొత్త రూల్స్ అమల్లోకి రానున్నాయి. మొబైల్ సిమ్ కొనుగోలు నిబంధనలను ప్రభుత్వం కఠినతరం చేసింది. దీని అర్థం పూర్తి కెవైసి లేకుండా ఏ దుకాణ దారుడు ఏ సిమ్‌ని విక్రయించలేరు. మరోవైపు ఏ వ్యక్తి కూడా పెద్దమొత్తంలో సిమ్ కార్డులను కొనుగోలు చేయలేరు. నిబంధనలను మార్చడం ద్వారా టెలికం డిపార్ట్‌మెంట్ ఒక ఐడిపై పరిమితి సిమ్‌కార్డులను జారీచేసే నిబంధనలలను రూపొందించింది. నకిలీ సిమ్ కార్డుల వల్ల జరిగే మోసాలను అరికట్టేందుకు వీలుగా డిపార్ట్‌మెంట్ ఈ విధంగా చేసింది. ఎవరైనా ఈ నిబంధనను పాటించకుంటే రూ.10 లక్షల జరిమానాతో పాటు జైలు శిక్ష కూడా పడే అవకాశం ఉంది. ప్రస్తుతం క్రెడిట్ కార్డు వినియోగం బాగా పెరిగింది. అన్ని బ్యాంకులు క్రెడిట్ కార్డులపై వివిధ సౌకర్యాలు కల్పిస్తున్నాయి. మరోవైపు దేశంలోని అతిపెద్ద ప్రైవేట్ బ్యాంకు అయిన హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, దాని రెగాలియా క్రెడిట్ కార్డులో అందుబాటులో ఉన్న లాంజ్ యాక్సెస్ ప్రోగ్రామ్‌లో మార్పులు చేసింది. ఈ మార్పు డిసెంబరు 1 నుంచి అమల్లోకి రానుంది. ఇప్పుడు రెగాలియా క్రెడిట్ కార్డు హోల్డర్‌లు ఉచిత ఎయిర్‌పోర్ట్ లాంజ్ యాక్సెస్ సౌకర్యం కోసం ప్రతి మూడు నెలలకు రూ.లక్ష క్రెడిట్‌ని ఉపయోగించడం తప్పనిసరి.

# దేశవ్యాప్తంగా 70 లక్షల మొబైల్ నంబర్ల సస్పెండ్

**న్యూఢిల్లీ, నవంబరు 29:** దేశవ్యాప్తంగా డిజిటల్ మోసాలను అరికట్టేందుకు అనుమానాస్పదంగా ఉన్న 70 లక్షల మొబైల్ నంబర్లను సస్పెండ్ చేసినట్లు ఆర్థిక సేవల కార్యదర్శి వివేక్ జోషి తెలిపారు. ఆర్థిక సైబర్ భద్రత, పెరుగుతున్న డిజిటల్ చెల్లింపుల మోసాలకు సంబంధించిన సమస్యలపై జరిగిన సమావేశంలో మాట్లాడిన ఆయన, ఈ విషయంలో వ్యవస్థను, ప్రక్రియలను మరింత బలోపేతం చేయాలని బ్యాంకులను కోరామని చెప్పారు.

అలాగే కస్టమర్లను మోసం చేయకుండా కాపాడేందుకు సమాజంలో సైబర్ మోసాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని జోషి అన్నారు. ఆధార్ ఎనేబుల్డ్ పేమెంట్ సిస్టమ్ (ఎఇపిఎస్) మోసాలకు సంబంధించి, సమస్యను పరిశీలించి, డేటా రక్షణను నిర్ధారించాలని రాష్ట్రాలను కోరినట్లు ఆయన చెప్పారు. ఈ సమా



వేశానికి ఆర్థిక వ్యవహారాల శాఖ, రెవెన్యూశాఖ, టెలికం శాఖ, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ, టెలికం రెగ్యులేటరీఅథారిటీఆఫ్ ఇండియా, నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సీనియర్ అధికారులు హాజరయ్యారు.

# వారెన్ బఫెట్ భాగస్వామి చార్లీ ముంగెర్ మృతి



**వాషింగ్టన్, నవంబరు 29:** ప్రపంచ కుబేరుల్లో ఒకరిగా ఉన్న వారెన్ బఫెట్ అత్యంత సన్నిహితుడు, భాగస్వామి అయిన చార్లీ ముంగెర్ మృతి చెందారు. ముంగెర్ తన 99వ యేటా మరణించారు. గడచిన 60యేళ్లుగా వారెన్ బఫెట్‌కి సహాయకుడిగా ఉన్న చార్లీ ముంగర్, బెర్క్‌షైర్ హాత్వే ఇంక్‌ను ఒక విఫలమైన వస్త్ర తయారీ సంస్థ నుంచి సామ్రాజ్యంగా మార్చిన వ్యక్తిగా ప్రసిద్ధి చెందాడు. కాలిఫోర్నియా ఆసుపత్రిలో చికిత్స పొందు తున్న ఆయన మంగళవారం మరణించినట్లు కంపెనీ ప్రకటించింది. ఆయ న లాస్ ఏంజిల్స్‌లో చాలాకాలం నివసించాడు. చార్లీ ప్రేరణ, జ్ఞానం, భాగస్వామ్యం లేకుండా బెర్క్‌షైర్ హాత్వే ప్రస్తుత స్థితికి నిర్మించబడేది కాదు అని బఫెట్ ప్రకటన లో తెలిపారు. చార్లెస్‌థామస్ ముంగెర్ జనవరి 1, 1924న ఒమాహాలో జన్మించారు. బఫెట్ కుటుంబతో మాంగెర్ పరిచయం వారెన్ తాత ఎర్నెస్ట్ బఫెట్ నిర్వహిస్తున్న ఒమాహా కిరాణా దుకాణం బఫెట్ తర్వాత 1945 లో తన మొదటి భార్య నాన్సీ హిగ్గిన్స్‌ను వివాహం చేసుకున్నాడు. గ్రాడ్యుయేట్ డిగ్రీ లేకపోవడంతో మాంగర్ 1946లో ఆర్మీ నుంచి డిశ్చార్జ్ కావడానికి ముందు హార్వర్డ్ లా స్కూల్‌కు దరఖాస్తు చేసుకున్నాడు.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.